ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
బుధవారం 30 ఆగస్టు 2017 • 16

బాక్సులు భద్రం



ఈవీఎం బాక్సుల భద్రపరిచిన గది

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

కాకినాడ ఎన్నికలపై నంద్యాల ప్రభావం

టీడీపీకి మెరుగైన విజయావకాశాలు

అంచనాలపై జోరుగా పందాలు

సెప్టెంబరు 1న ఓట్ల లెక్కింపు, ఫలితాలు - 15లో

కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇక నగరంలో 2,29,373 మంది ఓటర్లుండగా, 1,48,598 మంది ఓట్లు వేయడంతో 64.78 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా 15వ డివిజన్‌లో 80 శాతం పోలింగ్, అత్యల్పంగా 4వ డివిజన్‌లో 51 శాతం నమోదైంది. 15వ డివిజన్‌లో 3,435 మంది ఓటర్లకుగాను 2,746 మంది ఓట్లు వేశారు. 4వ డివిజన్‌లో 4,188 మంది ఓటర్లకుగాను 2,119 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డివిజన్ల వారీగా పోలింగ్ వివరాలు.. - మధ్య పేజీల్లో..

మొత్తం ఓట్లు 2,29,373.. పోలైనవి 1,48,598

15వ డివిజన్‌లో అత్యధికం

4లో అత్యల్పం

పోలింగ్ 64.78%





ఓ పోలింగ్ బూత్‌లో తనను అడ్డుకుంటున్న పోలీసులతో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వాగ్వాదం.. (పక్కన) ఎమ్మెల్యే కొండబాబు, వైసీపీ నేత ద్వారంపూడిల వివాదం - 2,15ల్లో



ఓటేశామని చెబుతున్న యువతులు



దుమ్ములపేటలో భారీ పోలింగ్ క్యూలు



ఉరకలేస్తున్న గోదారి

సముద్రంలోకి 1,84,122 క్యూసెక్కుల ప్రవాహం

డెల్టా కాలువలకు 10,900 క్యూసెక్కులు

ధవళేశ్వరం నీటిమట్టం పది అడుగులు

- వివరాలు 15లో



త్వరలో కార్పొరేట్ 'మధ్యాహ్న భోజనం'

సెంట్రలైజ్డ్ క్లస్టర్ కిచెన్ స్థాపన పేరిట పథకం

త్వరలో రద్దుకానున్న ఇంప్లిమెంట్ ఏజెన్సీలు

ఉపాధి కోల్పోనున్న వేలాది మంది నిర్వాహకులు

ఆరు క్లస్టర్ల ద్వారా 1.39 లక్షల విద్యార్థులకు భోజనం

(ఆంధ్రజ్యోతి-అమలాపురం)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతోపాటు పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లనుంది. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ క్లస్టర్ కిచెన్ స్థాపన పేరిట వివిధ సంస్థలకు అప్పగించడానికి నోటిఫికేషన్ జారీచేశారు. దాంతో - మిగతా 15లో

మినీ లోకం



ఇకనైనా పాఠాలు నేర్చుకోండి!!



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో మంగళ వారం 354 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.4లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.15వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	25
ఓల్డ్‌సీసీ	47	17
న్యూసీసీ	47	12
ప్రకాశ్‌సదన్	86	8
ఎస్‌జీహెచ్	59	20
హరిహరసదన్	140	65
సత్యనికేతన్	60	28
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి మంగళ వారం 461మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.42949ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.11595 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

పటిష్ట భద్రత నడుమ..

మున్సిపోలింగ్

చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసిన ఎలక్షన్



ఘర్షణ చోటు చేసుకున్న నేపథ్యంలో ఏటిమొగలో పరిస్థితిని సమీక్షిస్తున్న ఏఎస్పీ దామోదర్

కాకినాడ క్రైం: కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని హోరాహోరీ ప్రచారం సాగించిన విషయం తెలిసిందే. వ్యూహ ప్రతివ్యూహాలతో అభ్యర్థులందరూ ఓటర్లను ఆకర్షించేందుకు సర్వశక్తులను ఒడ్డారు. ఈనేపథ్యంలో తమ పార్టీదే విజయం అని ఒకరు, కాదు తామే విజయఢంకా మోగిస్తామని మరికొందరు ఎవరి ధీమా వారు వ్యక్తం చేయగా ప్రధాన పార్టీల టిక్కెట్ రాని వారు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బరిలో నిల్చుని తమదే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేశారు.

కాకినాడ నగరంలో మొత్తం 50 డివిజన్లు ఉండగా 48 డివిజన్లకు ఎన్నిక ఖరారైంది. ఈ నేపథ్యంలో అన్ని డివిజన్లలోను ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసుశాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ఎన్నికలు జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉపయోగించారు. ముందు జాగ్రత్తగా 1200మంది బలగాలను నియమించారు. ఎస్పీ విశాల్ గున్ని ఆదేశాలతో అడిషనల్ఎస్పీ ఏఆర్ దామోదర్ నేతృత్వంలో నిఘానీడలో అల్లరి మూకలు పోలింగ్ స్టేషన్ల దరికి చేరకుండా ఓటర్లను ప్రలోభ పెట్టకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటుచేశారు. ఎస్పీ విశాల్ గున్ని పోలింగ్ జరుగుతున్న అన్ని కేంద్రాలను, బూత్‌లను నేరుగా వెళ్లి పరిశీలించారు. అయినా ఎక్కడో ఒకచోట అధికార ప్రతిపక్ష అభ్యర్థుల మధ్య చోటు చేసుకున్న చిన్న సంఘటనలను ఇరుపక్షాల అనుచరులు రెచ్చగొట్టే ధోరణి అవలంబించడంతో శాంతిభద్రతలకు కొంత విఘాతం కలిగింది. 14వ డివిజన్ అయిన ఏటిమొగలో వైసీపీ అభ్యర్థికి, టీడీపీ అభ్యర్థికి మధ్య ఘర్షణ జరగడంతో ఒకదశలో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొని తోపులాటకు దారి తీసింది. విషయం తెలిసిన వెంటనే అడిషనల్ ఎస్పీ ఏఆర్ దామోదర్ ఏటిమొగకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు తన ఓటు హక్కును వినియోగించుకుని పక్కనే ఉన్న 14వ డివిజన్ పోలింగ్‌స్టేషన్‌కు రావడంతో ఆయన ఓటర్లను ఆకర్షించడానికే వచ్చారంటూ వైసీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో తిరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం ఏఎస్పీ ఇరువర్గాలను వారించడంతో వివాదం సద్దుమణిగింది. 9వ డివిజన్‌లో వైసీపీ అభ్యర్థి కంపర రమేష్, బీజేపీ అభ్యర్థి యెనిమిరెడ్డి మాలకొండయ్య అనుయాయుడుపై దాడిచేయడంతో రాజారామ్మోహన్ రాయ్ నగర్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అన్నిపోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెడుతున్నారన్న అపోహతో పోటీ చేస్తున్న అభ్యర్థుల మధ్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాంతో పోలీస్ శాఖ ఊపిరి పీల్చుకుని రిలాక్స్ అయింది.

20వేల ఓట్ల గల్లంతు!

డివిజన్ మార్పులతో ఓటర్లలో అయోమయం
44వ డివిజన్ ఓటర్లకు 47లో.. 47వ డివిజన్ ఓటర్లకు 44లో పోలింగ్ బూత్‌లు
ఓటర్ ఐడీ ఉన్నా.. జాబితాలో లేని పేర్లు.. నిరాశగా వెనుతిరిగిన ఓటర్లు

కాకినాడ(ఆంధ్రజ్యోతి): ఏడేళ్ల తర్వాత జరిగిన కాకినాడ నగరపాలకసంస్థ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు గల్లంతయ్యాయి. ఈ సంఖ్య 20వేల వరకు ఉండవచ్చని తెలుస్తోంది. మొత్తం 50 డివిజన్‌లకు జరగాల్సిన ఎన్నికలు కోర్టులో పెండింగ్ ఉన్న కేసువల్ల 2, 48 డివిజన్‌లకు ఎన్నిక నిర్వహించలేదు. దీంతో డివిజన్‌ల పరిధి వాటి భౌగోళిక స్వరూపం మారింది. దీంతో 2005లో జరిగిన ఎన్నికల్లో అప్పట్లో 39వ డివిజన్‌గా ఉన్న కచేరిపేట 37వ డివిజన్‌గా మారింది. 46వ డివిజన్, ఇప్పుడు 44వ డివిజన్‌గా, 49వ డివిజన్ 47వ డివిజన్‌గా మార్పు చెందింది. మొత్తం అన్ని డివిజన్‌ల సర్వరూపాలు మారిపోవడంతో ఓటర్లు గందరగోళానికి గురయ్యారు. దుమ్ములపేట, పర్లోవపేట, సంజయ్‌నగర్ ప్రాంతాలు గతంలో 10, 11, 12 డివిజన్‌లుగా ఉండగా ఇప్పుడు 10, 11, 12, 13 డివిజన్‌లుగా మారాయి. దీంతో ఓటర్లు దుమ్ములపేట, ఏఎమ్‌జీ పోలింగ్ కేంద్రాల వద్దకు అటు, ఇటు తిరిగి ఓటు ఎక్కడ ఎందో తెలీక నిరుత్సాహపడ్డారు. నగరంలో 2,29,373మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,48,598 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో మధ్యాహ్నంలోపు 40శాతం పోలింగ్ జరిగింది. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఓటర్లు రాక పోలింగ్ కేంద్రాలు వెలవెలబోయాయి. కొందరు తమ వద్ద ఉన్న ఓటర్ ఐడీ కార్డు తీసుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయడానికి ప్రయత్నించగా అక్కడ పోలింగ్ ఆఫీసర్ వద్ద ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశగా వెనుతిరిగారు. కొన్నిచోట్ల పోలీస్‌సిబ్బంది స్లిప్‌లు లేవని ఓటర్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదు.

ఇంటింటి సర్వేలో లెక్క తేలలేదు

రెండునెలలక్రితం ఎన్నికల సిబ్బంది ఇంటింటి సర్వే చేశారు. ఆ సమయంలో ఓటుహక్కు కలిగిన ఓటర్లు అందుబాటులో లేకపోవడంతో వారి ఓట్లు జాబితా నుంచి తొలిగించారు. అటువంటి వారికి ఓటర్ ఐడీ కార్డు ఉన్నా, ఓటు వేసే అవకాశం దక్కలేదు. ఈ విధంగా 20వేలమంది ఓటర్లు ఐడీ కార్డు ఉన్నా ఓటు వేయలేకపోయారు.

నైతిక విలువలకు తిలోదకాలిచ్చారు: మాజీ మంత్రి ముత్తా

సామర్లకోట(కాకినాడ అర్బన్): నగరపాలక సంస్థ ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేస్తూ భారతీయ జనతా పార్టీ నైతిక విలువలకు పూర్తిగా తిలోదకాలిచ్చిందని మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ ఆరోపించారు. కాకినాడ నగరంలోని 39వ వార్డు పరిధి రామారావుపేట మునిసిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మాజీ మంత్రి ముత్తా కుటుంబసమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ అంటేనే నైతిక విలువలకు నిదర్శనం అంటూ ప్రకటనలు గుప్పించి నేడు ఎన్నికల్లో ఆ పదానికి అర్థం లేకుండా చేశారన్నారు. పైస్థాయి నుంచే పెద్ద ఎత్తున డబ్బులు దిగుమతి కావడంతో ఓటర్లకు పెద్ద ఎత్తున పంపిణీ చేశారని ఆరోపించారు.

ఆరోగ్యకరమైన పంటల దిగుబడులకు..

పచ్చిరొట్ట ఎరువులు మేలు

అమలాపురం రూరల్: కాల ప్రవాహంలో అధిక దిగుబడులు సాధించడమే లక్ష్యంగా మారిపోయింది. ఇందుకోసం రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరిగిపోయింది. దీనివల్ల జల, వాయు కాలుష్యంతోపాటు భూమికూడా కాలుష్యవ్యర్థాలతో పాడైపోతోంది. పరిస్థితిని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించేందుకు ఎన్నెన్నో పథకాలను అమలుచేస్తోంది. రాయితీలపై వర్మీకంపోస్టు యూనిట్లు అందజేస్తున్నారు. సంప్రదాయ సాగువైపు రైతులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇటీవలకాలంలో సంప్రదాయ సాగులో భాగంగా పలువురు రైతులు పచ్చిరొట్టను సాగుచేస్తున్నారు. పండించిన పచ్చిరొట్టను ఎరువుగా వినియోగిస్తున్నారు. దీని వినియోగంతో తిరిగి పాత పద్ధతుల వైపు ఇప్పుడిపుడే రైతులు అడుగులు వేస్తున్నారు. సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత ప్రచారం సాగిస్తున్నారు.

ఏపుగా పెరిగిన జీలుగు పంట: కొలిశెట్టి త్రిమూర్తులు, రైతు, జనుపల్లి

ఎకరం విస్తీర్ణంలో జీలుగు పంట పండించాను. పచ్చిరొట్ట ఎరువుగా జీలుగు ఎంతో ఉపయోగపడుతుంది. పూర్వపు రైతులు పశువుల వ్యర్థాలు, పచ్చిరొట్ట ఎరువులు వేసి ఆరోగ్యకర పంటలు పండించేవారు. పెరట్లో పెంట, పేడ, మేక ఎరువులను వాడే తీరిక నేటి రైతులకు లేదు. ఇటువంటి ఎరువులు అంతగా దొరికే పరిస్థితులు లేవు. రసాయనిక ఎరువుల వినియోగంవల్ల పంట దిగుబడులు పెరగవచ్చునేమో గానీ తద్వారా ప్రజారోగ్యం క్షీణించడం ఖాయం. సేంద్రియ సాగుకే రైతులు మొగ్గు చూపాలి.



సాగునీటి అవసరం అంతగా ఉండదు : అప్పారి వెంకటరమణ, రైతు

రబీ సాగుకు నీటిఇబ్బందులు వస్తున్నాయి. సాగులో పచ్చిరొట్ట ఎరువును వినియోగించడంవల్ల నీటి ఎద్దడి వచ్చినా ఇబ్బంది ఉండదు. అంతర పంటలుగా ఇటువంటి పైర్లను చల్లుకుని, మాసూళ్ల అనంతరం దుక్కిదున్నడం ద్వారా భూములు సారవంతమవుతాయి.

పచ్చిరొట్ట ఎరువుల లాభాలు: ఎన్‌వీవీ సత్యనారాయణ, వ్యవసాయాధికారి

పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడంవల్ల భూమి సారవంతమవుతుంది. ఎరువుల వినియోగంద్వారా ఎన్నో ఉపయోగాలున్నాయి.

- భూసారాన్ని పరిరక్షిస్తుంది. భూసారం పెంపుతో ఆరోగ్యకరమైన దిగుబడులొస్తాయి. భూమిలో ఆమ్లత్వం, క్షారత్వం తగ్గించి నేలను తటస్థ స్థితిలో ఉంచుతాయి. నీటిని నిలుపుకునే శక్తిని మెరుగుపరుస్తాయి. నేలలో ఉండే సూక్ష్మ జీవుల సంతతిని అభివృద్ధి చేస్తాయి. భూసారాన్ని పరిరక్షించే భౌతిక, రసాయనిక వాతావరణాన్ని మొక్కలకు అనుకూలంగా మారుస్తాయి. రసాయనిక ఎరువులు సమర్థవంతంగా వినియోగించబడతాయి. నత్రజని ఎరువుల వినియోగంలో 20 నుంచి 30 శాతం ఆదా అవుతుంది.

ఎన్నికల నిర్వహణలో యంత్రాంగం పూర్తిగా విఫలం: డీసీసీ అధ్యక్షుడు నానాజీ

కాకినాడ కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ విమర్శించారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నోటా ఈవీఎంల్లో ఉండగా పాత ఈవీఎంలతో అది లేకుండా పోలింగ్ జరపడం సరికాదన్నారు. పోలింగ్‌ఏజెంట్లకు పాస్‌లు, వాహనాలకు అనుమతి, ఓటర్లకు స్లిప్పులు ఇవ్వడంలో అధికారుల వైఫల్యం తేటతెల్లమైందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి ఒక్క ప్రక్రియ కూడా సరిగా చేపట్టలేదన్నారు. డివిజన్లవారీగా ఓటర్ల జాబితాలను గందరగోళంగా తయారు చేశారన్నారు. ఒకే ఇంట్లో నలుగు రు ఓటర్లు ఉంటే వీరి ఓట్లు వేర్వేరు డివిజన్లలో చేర్చారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు కార్పొరేషన్ ఎన్నికల్లో గల్లంతయ్యాయన్నారు. దీనికితోడు టీడీపీ, బీజేపీ, వైసీపీ ఓటర్లను ప్రలోభపెడుతూ డబ్బువెదజల్లాయన్నారు. అయినా కాంగ్రెస్ అభ్యర్థులకు గణనీయంగా ఓట్లు లభించనున్నాయన్నారు. కొన్నిడివిజన్లలో ప్రత్యర్థుల విజయావకాశాల్ని దెబ్బతీస్తామన్నారు.

జాతీయ స్కూల్‌గేమ్స్ ఛాంపియన్‌షిప్‌కు

శ్రీసాయి జూనియర్ కాలేజీ విద్యార్థుల ఎంపిక

యానాం: 2017-18 సంవత్సరానికి గాను పాండిచ్చేరిలో జరిగిన 63వ జాతీయ స్కూల్‌గేమ్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా శ్రీసాయి జూనియర్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.లోవరాజు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న అండర్-17 ఖోఖో పోటీలకు జి.శత్రజ్ఞుడు, రాజస్థాన్‌లో జరగనున్న అండర్-19 ఖోఖో పోటీలకు పి.నర్సిమూర్తి ఎంపికయ్యారన్నారు. వరంగల్‌లో జరగనున్న బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు కె.నుకేష్‌వర్మ, ఢిల్లీలో జరగనున్న స్విమ్మింగ్ పోటీలకు ఎస్‌వీ సాయిశ్రీకర్, హాకీకి ఎన్.శ్రీరవివర్మ, వాలీబాల్ విభాగంలో ఎన్.హరీష్ జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. వారిని కళాశాల ఛైర్మన్ నల్లం నాగబాబు, గౌరవ ఛైర్మన్ మంగా సత్యనారాయణ, డైరెక్టర్ నల్లం రాము, ప్రినిపాల్ లోవరాజు, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.ఆంజనేయులు, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

భార్య అనుమానాస్పద మృతి కేసులో

భర్త అరెస్ట్



అమలాపురం టౌన్: భార్య అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసులో భర్త అడ్డాల రమేష్ (31)ను మంగళవారం అరెస్ట్ చేసినట్టు పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 23న రాత్రి 9 గంటల సమయంలో కొంకాపల్లి శివారు ఎత్తు రోడ్డు వద్ద భర్త వేధింపులు తాళలేక అడ్డాల దుర్గాదేవి అలియాస్ దుర్గ ఇంట్లో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కేసులో భర్తను అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ నిమిత్తం సబ్‌జైలుకు తరలించినట్టు సీఐ తెలిపారు.



భీమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న వీసీ రాజగోపాల్

భీమేశ్వరాలయంలో

శ్రీకృష్ణదేవరాయ వర్శిటీ వీసీ పూజలు

ద్రాక్షారామ: ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని మంగళవారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వీసీ కె.రాజగోపాల్ సతీ సమేతంగా సందర్శించారు. మంగళవారం వారు భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవార్లను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేదపండితుల ఆశీర్వచం అందుకున్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

రాజోలు: శివకోడుకు చెందిన గెద్దాడ ఆంజనేయులు అదృశ్యమయ్యాడంటూ రాజోలు పోలీస్‌స్టేషన్‌లో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రాజోలు ఎస్‌ఐ ఎస్.లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26వ తేదీన పి.గన్నవరం మండలం ఏనుగుపల్లి వెళ్లి వస్తానని పక్కింటి వారికి చెప్పి ఆంజనేయులు వెళ్లాడు. అప్పటి నుంచి శివకోడు రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ తెలవకపోవడంతో కుటుంబసభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని కుమారుడు భాస్కరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ఎస్.లక్ష్మణరావు తెలిపారు.





భోజనాలు చేస్తున్న విద్యార్థులు. పాఠశాలలలో వంట చేస్తున్న ఏజెన్సీలు

పాఠశాలలో సెంట్రలైజ్డ్ కిచెన్‌లకు ఏర్పాట్లు

రామచంద్రపురం: జిల్లాలోని అన్ని పాఠశాలలలోను మధ్యాహ్న భోజన పథకం అమలుకు ప్రభుత్వం సెంట్రలైజ్డ్ క్లస్టర్ కిచెన్‌లను ఏర్పాటు చేయనుంది. మంగళవారం పాఠశాల విద్యాశాఖ రాష్ట్రంలోని 19,794 పాఠశాలలలో ఉన్న 15,41,172 పిల్లలకు సంబంధించి క్లస్టర్‌కి ఒకటి చొప్పున సెంట్రలైజ్డ్ కిచెన్‌ల ఏర్పాటుకు సంబంధించిన ఎంపిక ప్రక్రియకు ప్రకటనను విడుదల చేసింది. ఈ కిచెన్‌ల ఏర్పాటుకు ఇన్‌స్టిట్యూషన్లు, ఆర్గనైజేషన్లు, ఏజెన్సీలు, ట్రస్టు లు, ఎస్‌హెచ్‌జీలు, ఫెడరేషన్‌లు, ఎన్‌జీవోలు ముందుకు రావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 4,298 పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తుండగా రాజమహేంద్రవరంలో ఇస్కాన్ సంస్థ, అనపర్తిలో బుద్ధవరపు చారిటబుల్ ట్రస్టులు ఈ పథకాన్ని అమలు చేస్తుండటంతో ఆయా ప్రాంతాల పరిధిలో ఉన్న 266 పాఠశాలలను మినహాయించి మిగిలిన పాఠశాలలలో ఈ కిచెన్‌లను ఏర్పాటు చేయనున్నారు.

ఈ పథకాన్ని ప్రాథమిక పాఠశాలలలో 2003 జనవరిలో ప్రారంభించగా, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలలో 2008 అక్టోబర్ నుంచి ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకూ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలే వంట చేస్నాయి. సెంట్రలైజ్డ్ కిచెన్‌లను క్లస్టర్‌కు ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తే ఉపాధ్యాయులకు భోజన పథకం భారం తగ్గుతుంది. ఈపథకం లో వారు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఉపాధ్యాయులకు సంబంధం లేదంటూనే భోజనాలలో ఏసమస్య వచ్చినా ఇప్పటివరకూ వారినే టార్గెట్ చేస్తున్నారు. దీంతో సెంట్రలైజ్డ్ కిచెన్‌లను ఉపాధ్యాయులు ఆనందంతో స్వాగతిస్తుండటం గమనార్హం.



స్వామివారి పవిత్రోత్సవాల బ్యానర్, వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎఫ్‌ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ

పవిత్రోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 31 నుంచి వచ్చేనెల 3వ తేదీ వరకు జరిగే పవిత్రోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఎఫ్‌ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ అన్నారు. ప్రధానార్చకులు పాణింగపల్లి శ్రీనివాసకిరణ్, స్థానాచార్యులు రంగాచార్యులు, వేదపండితులు చింతా వెంకటశాస్త్రి, ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో పవిత్రోత్సవాల బ్యానర్, వాల్‌పోస్టర్‌లను మంగళవారం విడుదల చేశామని లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రతి భక్తుడు పవిత్రోత్సవాల్లో పాల్గొనేలా ఏర్పాట్లను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు వీరా మల్లిబాబు, యెనుముల శ్రీరామకృష్ణ, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'కాకినాడ కార్పొరేషన్ టీడీపీదే'

రామచంద్రపురం: కాకినాడ కార్పొరేషన్‌లోను తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగిస్తుందని టీడీపీ విద్యార్థి సంఘం(టీఎన్‌ఎస్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నాదెండ్ల బ్రహ్మంచౌదరి అన్నారు. మంగళవారం టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు అక్కల రిష్వంత్‌రాయ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే నంద్యాల ఓటర్లు ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టారన్నారు. అదే హవా కాకినాడ ఎన్నికలలోను కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం దసరా నుంచి నిరుద్యోగ భృతిని ఇవ్వనున్నట్లు చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి విశ్వతేజ, నాయకులు అల్లం దివాకర్, పడాల శ్రీరామ్, గరిగిపాటి సూర్యభార్గవ్, పోలిశెట్టి నాగు, పోతంశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న నాదెండ్ల బ్రహ్మంచౌదరి

పాఠశాలలకు మొక్కల పంపిణీ

రాజవొమ్మంగి: వనం-మనంలో కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ అధికారులు మొక్కలు పంపిణీ చేశారు. మారే దుబాక పంచాయతీ ఉర్లాకులపాడులోని అటవీశాఖకు చెందిన నర్సరీ నుంచి మొక్కలు అందజేశారు. నిమ్మ-1572, ఉసిరి-927, వేప 1530 మొక్కలను ఆయా పాఠశాలలకు అందజేశారు. కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ అధికారి మూర్తి, జడ్డంగి బీట్ ఆఫీసర్ రామచంద్రరావు, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వన సంరక్షణ సమితి సభ్యులు కతనపల్లి రమపతి, వేగిన వీరబాబు, ఎం.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు వై.రామవరం మండల సమావేశం

వై.రామవరం: వై.రామవరం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 30 బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. ఎంపీపీ కర్రా వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలన్నారు. ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ప్రారంభమవుతుందని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలన్నారు.

ఆర్మీరిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఉచిత శిక్షణ

వరరామచంద్రాపురం: సెప్టెంబర్ 4వ తేదీన విజయనగరంలో జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏలో ఇచ్చే ఉచిత శిక్షణ ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని ఎంపీడీవో కె.రామలింగేశ్వరరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ కమిషనర్ యువజన సర్వీసులు, మేనేజింగ్ డైరెక్టర్, ఏ.పి.ఎస్.టి.ఇ.సి, విజయవాడ వారి ఆదేశాల మేరకు అక్టోబర్ 6 నుండి 17వ తేదీ వరకు విజయ నగరంలో ఆర్మీరిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తారన్నారు. ర్యాలీలో పాల్గొన దలచిన వాళ్ళు సెప్టెంబర్ 4వ తేదీ నుంచి రంపచోడవరంలో 30 రోజులు జరిగే ఉచిత శిక్షణ ఎంపిక కార్యక్రమానికి తగిన ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.

1న ప్రధానోపాధ్యాయుల సమావేశం

వై.రామవరం: మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సెప్టెంబర్ ఒకటో తేదీన ఎమ్మార్సీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ప్రసాద్‌బాబు తెలిపారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పూర్తి సమాచారంతో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి విధిగా హాజరుకావాలన్నారు.

వీడని ముసురు

వై.రామవరం: వై.రామవరంలో నాలుగు రోజులుగా ముసురు వాతావరణం పట్టి పీడిస్తుంది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు 130.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. పలువాగులు పొంగడంతో లోతట్టుప్రాంతాల జనజీవనం స్తంభించింది. రహదారులు అధ్వానంగా మారి రవాణాకు ఆటంకాలు ఎదురవుతున్నాయి.

'విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి'

వై.రామవరం: మండలంలో పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలల్లో నెల కొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షురాలు ఎ.భవాని, కమిటీ సభ్యులు కె.రమాదేవి, కన్వీనర్ కె.శాంతిరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు విద్యాలయాలు సందర్శించారు. బండిగడ్డ, పనసలపాలెం, దాలిపాడు, వై.రామవరం ఆశ్రమ పాఠశాలల్లో ప్రహరీ, ఆర్వోప్లాంటు, బోర్లు, బాత్‌రూమ్‌లకు రన్నింగ్ వాటర్, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. వై.రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం శిథిలస్థితికి చేరిందని, ఎప్పుడు కూలిపోతుందో తెలియక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రోడ్డు సదుపాయం, ఆర్వోప్లాంటు ఏర్పాటు, ఫిజిక్స్ అధ్యాపక పోస్టును భర్తీ చేయాలన్నారు.

కుండపోత వర్షం.. జలపాతం కళకళ



కళకళలాడుతున్న మోతుగూడెంలోని జలపాతం

మోతుగూడెం: చింతూరు ఏజెన్సీలో అధికంగా వర్షాలు కురుస్తుండడంతో ఈ ప్రాంతంలోని జలాశయాలు, వాగులు, వంకలు నదులు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాలు వారం రోజుల నుంచి కురుస్తుండడంతో చింతూరు మండలం మోతుగూడెం పరిధిలోని పొల్లూరు వద్ద ఉన్న పర్యాటక ప్రాంతంలోని పలు జలపాతాలు జలకళతో కళకళలాడు తున్నాయి. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో పర్యాటకులు సైతం ఈ ప్రాంతాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. వర్షాలకు మోతుగూడెంలోని జలవిద్యుత్ కేంద్రాలకు సంబంధించి రిజర్వాయర్లు నిండిపోవడంతో ఈప్రాంతంలో జలకళ సంతరిం చుకొని చూపరులకు ఆహ్లాదంగా ఉంది.

రాజవొమ్మంగిలో 32.4మిల్లీ మీటర్ల వర్షపాతం

రాజవొమ్మంగి: అల్పపీడన ప్రభావంతో మండలంలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటి వరకు నాట్లు పడని మెరక భూముల రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. సోమవారం నుంచి మంగళవారం వరకు మండలంలో 32.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుఅయింది. వర్షాలకు కొండవాగులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని గ్రామాల గిరిజనం నిత్యావసర వస్తువుల కొనుగోలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పొంగిపొర్లుతున్న కొండవాగులు

గంగవరం: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. కొండ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు మండలంలోని కన్నేరు, పెద్దేరు, పెద్దకాలువ, కొండకాలువ, జువ్వమ్మకాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.



మండలంలో ఉప్పొంగి ప్రవహిస్తున్న పెద్దేరు



రాజవొమ్మంగి వర్షం కురుస్తున్న దృశ్యం

వైద్యాధికారుల పోస్టులు వారంలో భర్తీ: పీవో



ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగుల వార్డును పరిశీలిస్తున్న పీవో

కూనవరం: విలీన మండలాల్లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కూనవరం చింతూరు ఏరియా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను వారం రోజుల్లో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఐటీడీఏ పీవో జి.చిన్నబాబు తెలిపారు. మంగళవారం ఆయన కూనవరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. కూన వరంలో నలుగురు వైద్యాధికారులకు ఒక్కరే ఉన్నారని, తక్షణమే ఇక్కడ వైద్యాధికారులను నియమించేం దుకు జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడమన్నారు. ఆయా పీహెచ్‌సీల పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, గురుకుల పాఠశాలల విద్యార్థులకు మంచి వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలోని బెడ్లు వాటిపై వేసే బెడ్‌సీట్లు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కూనవరం వైద్యాధికారులు డాక్టర్ డి.నాగేంద్రబాబు, దంత వైద్యులు డాక్టర్ చైతన్యదొర తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి పనుల ఖర్చులపై ఆడిట్



రాజవొమ్మంగి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న వివిధ పనులను తనిఖీ చేసేందుకు సెంట్రల్ సిబ్బంది సెప్టెంబర్ 4న జిల్లాలో పర్యటించనుంది. దీంతో ఇప్పటి వరకు చేసిన పనులకు సంబంధించి రికార్డులను సిద్ధం చేసేందుకు సిబ్బంది తీవ్ర కసరత్తు చేస్తున్నారు. మండలంలో 2015-16 ఏడాదికి సంబంధించి 5,072 వివిధ పనులకు రూ9.08 కోట్లు, 2016-17లో 17,330 పనులకు రూ16.36 కోట్లు, 2017-18లో జరుగుతున్న 8,883 పనులకు రూ.10.21 కోట్లకు ఆడిట్ పూర్తి చేసి సమగ్ర రికార్డులను రూపొందించే పనుల్లో హడావుడిగా ఉన్నారు. ఉపాధి హామీలో పారం పండ్స్, మరుగుదొడ్లు, వీధి రోడ్లు, పశువులకు నీటి తొట్టెలు, జీడిమామిడి మొక్కలు అందజేత, పెంపకం వంటి పనులు చేపట్టారు. ఈసెంట్రల్ బృందం ఏమండలంలో పర్యటిస్తుందో తెలియక వివిధ మండలాల ఈపథకం అధికారులు, సిబ్బంది రికార్డుల తయారీ పనుల్లో తలమునకలయ్యారు.

జూనియర్ కళాశాల పనితీరు పరిశీలన

వరరామచంద్రాపురం: విఆర్.పురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పనితీరును మంగళవారం చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు పరిశీలించారు. కళాశాల రికార్డులను ఆయన పరిశీలించారు. కళాశాలలో ఏమైనా సమస్యలున్నాయా అని అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను త్వరలో భర్తీ చేస్తామన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఉపాధి పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వంద రోజులు పని దినాలు పూర్తవని ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఈజీఎస్ ఏపీవోకు సూచించారు. ఉపాధి పనులపై ఉపాధి సిబ్బంది పర్యవేక్షణ కొరవడితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ, ఈజీఎస్ ఏపీవో కన్నారావు.



కళాశాలలో రికార్డులను పరిశీలిస్తున్న పీవో చిన్నబాబు

అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



సమావేశంలో పాల్గొన్న తెదేపా నాయకులు

మారేడుమిల్లి: రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టీడీపీ మండల కన్వీనర్ కాసగాని సూరిబాబు గౌడ్ అన్నారు. టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటుతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు అకుంఠిత దీక్షతో రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి శ్రమను ప్రజలు గుర్తిస్తున్నారనడానికి నంద్యాల ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా జగన్ అబద్ధాలు మానుకుని, రాష్ట్రాభివృద్ధిలో భాగస్తులు కావాలని హితవు పలికారు. కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షుడు బీశెట్టి అప్పాజీ, పార్టీ సీనియర్ నాయకులు గొర్లె పరమానందరావు, ఎ.సత్యనారాయణ, టి.లక్ష్మీనారాయణ, గొర్లె అనుదీప్ కుమార్, రత్నకుమారి, రాము, కె.పుల్లయ్య, బసవ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి: పీడీఎస్‌యూ



రంపచోడవరం: ఎన్నికల్లో ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.చిట్టిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మార్క్స్ ఏంగిల్స్ భవన్‌లో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు గంటా బాలరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.రెండు వేలు ప్రకటించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 40వేల అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, ఏజెన్సీలో ఎవరైనా విషజ్వరాలతో చనిపోతే, బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలని, 1/70 చట్టాన్ని అమలు చేసి గిరిజనేతరుల పట్టాలు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి వి.వాసు, మురళి, బాపన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పంటల పరిశీలన



ఎంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి ప్రవీణ్

దేవీపట్నం: కుండపోతగా కురిసిన వర్షానికి వరి, మినుము, పత్తి, అపరాల పంటలు నీట మునిగాయి. ఎంతమేరకు పంట నష్టం వాటిల్లిందనే సమాచారం సేకరణకు మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ మంగళవారం దేవీపట్నం, తొయ్యేరు, ఇందుకూరుపేట తదితర గ్రామాల్లో పంటలను పరిశీలించారు.

'పదోన్నతులు కల్పించాలి'

రంపచోడవరం: వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తోన్న తమకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఎంపీహెచ్‌ఏ(ఎఫ్) ఉద్యోగులు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిటీ చైర్మన్, కలెక్టర్, ఎస్టీ కమిటీ, జిల్లా వైద్యాధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశామన్నారు. ఏళ్ల తరబడి పదోన్నతులు కల్పించాలని అధికారుకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈమేరకు దృష్టి సారించి తమకు పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో పల్లాల వసంతకుమారి, భూముల వెంకటరమణ, ముర్ల సత్యవతి, చెదల వెంకట సీతాయమ్మ, రోలుపల్లి కళావతి, పరిచిక జానకి, మడకం లక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

రంపచోడవరం: గిరిజన ప్రాంత ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆదివాసీ గిరిజన సంక్షేమ సాంస్కృతిక సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కడబాల రాంబాబు డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో 20ఏళ్లగా పని చేస్తున్న ఏఎన్‌ఎంలకు పదోన్నతులు కల్పించాలన్నారు.

గణనాథులకు ప్రత్యేకపూజలు



పూజలు చేస్తున్న భక్తులు

దేవీపట్నం: వినాయకచవితి ఉత్సవాలు ఐదో రోజు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గణపతి నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవీపట్నం, తొయ్యేరు, చినరమణయ్యపేట, పూడిపల్లి, ఇందుకూరుపేట, ఇందుకూరు, శరభవరం తదితర గ్రామాల్లో ఆలయ కమిటీలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.తొమ్మిదో రోజు భారీ ఊరేగింపుతో గోదావరిలో నిమజ్జనం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

రహదారి మంజూరు నిధులు స్వాహా చేశారు

నిధుల స్వాహాపై వినూత్నంగా గోడలపై పోస్టర్లు అంటించిన గ్రామస్థులు



రహదారుల నిధులు స్వామా అయినట్లు గోడలకు అంటించిన పోస్టర్లు

ఎటపాక: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, ఐటీడీఏ ద్వారా రహదారుల నిర్మాణం కోసం మంజూరైన నిధులను రహదారుల పనులు చేయకుండానే గ్రామంలోని కొందరు ప్రజాప్రతినిధులు స్వాహా చేశారని ఆరోపిస్తూ గుండాలకాలనీ గ్రామస్థులు గ్రామంలో వినూత్న రీతిలో పోస్టర్లు అంటించారు. గ్రామంలో పోస్టర్ల అంశం చర్చనీయాంశమైంది. గ్రామంలో ప్రతీ ఒక్కరూ పోస్టర్లపై చర్చించుకున్నారు. 2015-16 మధ్యకాలంలో గుండాలకాలనీ పంచాయతీకి పలుచోట్ల మెటల్ రోడ్ల నిర్మాణానికి రూ.22 లక్షల ప్రభుత్వం మంజూరు చేసిందని, పూర్తి నిధులతో రహదారులు నిర్మించకుండా అందులో రూ.11లక్షల నిధులను స్థానిక ప్రజాప్రతినిధులు అధికా రులతో కుమ్మక్కై తప్పులు లెక్కలు చూపించి స్వాహా చేశారని ఆరోపించారు. ఈవిషయంపై ప్రజా ప్రతినిధులను నిలదీస్తే దాటవేసే సమాధానం చెబుతున్నా రన్నారు. నిధుల స్వాహా, అక్రమాలకు పాల్పడ్డ ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థులు చింతూరు ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేసిన పత్రాలను కూడా పోస్టర్లుగా అంటించారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి నిధుల స్వాహాపై విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ఉచిత శిక్షణ

4నుంచి ఎంపిక

అడ్డతీగల: అక్టోబర్‌లో విజయన గరంలోని రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తారని ఎంపీడీవో శ్రీనివాస్‌దొర తెలిపారు. రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే యువకులకు 30రోజులు కాకినాడ యువజన సర్వీస్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తారన్నారు. రం పచోడవరం డివిజన్‌లోని అన్ని మండలాల అభ్యర్థులకు సెప్టెంబర్ 4వ తేదీ నుంచి రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఎంపిక నిర్వహిస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ సంబంధిత మార్కుల లిస్టుతో పాటు నివాస, కులధ్రువపత్రాలు, ఆధార్‌కార్డుతో హాజరుకావాలన్నారు. 17ఏళ్ల ఆరు నెలల నుంచి 23ఏళ్లలోపు వారు రిక్రూట్‌మెంట్‌కు అర్హులన్నారు.

తెలుగుభాషను అధికారికంగా అమలు చేయాలి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం



తెలుగుభాష కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

అడ్డతీగల: బోధన, పాలనలో తెలుగుభాషను అధికారికంగా అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా పూర్వ అధ్యక్షుడు ఐ.రమణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు వై.ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రమణ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధి, సాధికారిక కమిటీ నివేదికను పూర్తిస్థాయిలో ఆమోదించి అమలు పరచాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ అంతరించిపోయే భాషల్లో తెలుగుభాష కూడా ఒకటని, యునెస్కో సంస్థ ప్రకటించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో14ను రద్దుచేసి, స్వర్గీయ ఎన్టీఆర్ అమలు పరిచినట్లు అన్నింటిలో ఉత్తర, ప్రత్యు త్తరాలు అమ్మభాషలో జరిగేలా చర్యలు తీసుకుని తెలుగు భాషను బతికించుకోవాలని కోరారు. మరో అధ్యాపకులు బొజ్జయ్య మాట్లాడుతూ ఆచార్య గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరపాలని నిర్ణయించారన్నారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండలశాఖ, కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు, మధు, విజయ, విద్యార్థులు సుమ, లలిత, పార్వతి, హిజ్ నుంచి వీరమల్లి, గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

'గిరిజనేతరుల భూముల కొనుగోలు'



మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరామచంద్రమూర్తి

గంగవరం: అన్ని హక్కులు, ఆధారాలు ఉన్న ఏజెన్సీలోని గిరిజనేతరుల భూములు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పోలవరం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరామచంద్రమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని జి.ఎం.పాలెంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు భూమికి భూమి ఇచ్చేందుకు మండలంలో ఉన్న గిరిజనేతరులు, గిరిజనుల భూములను కొనుగోలుచేసి నిర్వాసితులకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం ఎకరానికి రూ.7.50 లక్షలు చెల్లించేందుకు సిద్ధంగా ఉందని, ఆసక్తిగల గిరిజన, గిరిజనేతర రైతాంగం పూర్తి ఆధారాలతో గంగవరం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చిన్నారావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే దేవేంద్రుడు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చిరంజీవిబాబు, మండల సర్వేయర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలి

గంగవరం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని ఎంఈవో మల్లేశ్వరరావు సూచించారు. మంగళవారం మండలంలోని కస్తూర్బా బాలికా విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యాలయంలో పలు రికార్డులు తనిఖీ చేశారు. వంటలు పరిశీలించి మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఆయన వెంట ప్రత్యేకాధికారిణి పద్మావతి, సిబ్బంది ఉన్నారు.



పత్తి సాగులో మెళకువలపై అవగాహన



పత్తిపంటలో జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న ఏవో గాంధీ

అడ్డతీగల: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయ ఆవరణలో పత్తి సాగుపై రైతులకు ఏవో గాంధీ సూచనలిచ్చారు. పత్తిసాగులో గులాబీ రంగు పురుగు ఆశిస్తే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయంలో పత్తి సాగు ముఖ్యమైనదని, చీడపీడల నివారణకు ఏచర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. గులాబీ రంగు పురుగు పంటను ఆశిస్తే సమగ్ర యాజమాన్యంపై వాడాల్సిన మందులు సూచించారు. ఈపురుగులు కాయలోకి ప్రవేశించి మెత్తని పదార్థంతో పాటు గింజలు తిని పంటను నష్టపరుస్తుందన్నారు. దీంతో దూది నాణ్యత తగ్గుతుందన్నారు. ఈపురుగు నివారణకు పంట మార్పిడి చేయాలని సూచించారు. ఈపురుగు ఉనికిని పొలంలో సార్మాన్‌బుట్టలు పెట్టడం ద్వారా గమనించవచ్చన్నారు. స్వల్పకాలిక పత్తి రకాలను సాగు చేయాలని సూచించారు. నివారణకు క్లోరోపైడిపాస్ మూడు మిల్లీలీటర్లు లేదా పినాయిల్‌పాల్ రెండు మిల్లీలీటర్ల లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు. మందులు మార్చి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో బీటీఎం బాబూరావు, ఏటీఎం నవజ్యోతి, మౌనిక, ఎంపీఈవో శ్రీను, బేబి, రైతులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు

రేపు 'మిలీనియం మార్చ్'

ధవళేశ్వరం: ఉద్యోగుల సమస్యలపై వచ్చే నెల 1న విజయవాడలో నిర్వహించనున్న మిలీనియం మార్చ్ మహాసభలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ధవళేశ్వరం యూనిట్ ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం ధవళేశ్వరం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మిలీనియం మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో మిలీనియం మార్చ్ మహాసభ జరుగుతుందని ఉద్యోగులు భారీ సంఖ్యలో విజయవాడ తరలి వచ్చి నిరసనను తెలపాలని కోరారు. కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులకు జరిగే నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో ఫ్యామిలీ పెన్షన్, గ్రాడ్యూటీ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బి.లక్ష్మణుడు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాజబాబు, కె.ఎన్.గౌరీశంకర్, సిరిగినీడి సత్తిరాజు, పిఎస్. శేషుకుమార్, ఎన్.వెంకటేశ్వరరావు, ఎం.ధర్మేంద్ర, ఎస్.వాసుదేవి తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడిలో అధిక వర్షపాతం

పెద్దాపురం: డివిజన్‌లోని 12 మండలాలలో గడచిన 24 గంటలలో 422.8 మి.మీటర్ల వర్షపాతం నమోదైనట్టు మంగళవారం ఆర్డీవో విశ్వేశ్వరరావు తెలిపారు. అత్యధికంగా కిర్లంపూడి మండలంలో 83.6 మి.మీటర్లు, అత్యల్పంగా తుని మండలంలో 9.6మి. మీటర్లు వర్షపాతం నమోదైనట్టు తెలిపారు. కోటనందూరులో 19.8, తొండంగి మండలంలో 18, శంఖవరం మండలంలో 21.2, ప్రత్తిపాడులో 12.8. ఏలేశ్వరంలో 51.4, జగ్గంపేటలో 72.4, పెద్దాపురంలో 40.4 రంగంపేటలో 30.6, గండేపల్లిలో 40.2, రౌతులపూడిలో 22.8 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.

వివాహిత ఆత్మహత్య

జగ్గంపేట: మండలంలో జె.కొత్తూరుకు చెందిన చింతల కల్యాణి(22) పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కల్యాణికి వివాహమై మూడు నెలలు గడిచాయని కట్న వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్టు బంధువులు తెలుపుతున్నారు. కల్యాణి సోమవారం రాత్రి పురుగుల మందు తాగగా కుటుంబీకులు హుటాహుటిన జగ్గంపేట ప్రైవేట్‌కి ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కల్యాణి సోమవారం అర్ధరాత్రి మృతిచెందింది. జగ్గంపేట పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ముందస్తు శిక్షణ

కాట్రేనికోన: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ అక్టోబరు 6 నుంచి 17 వరకు విజయనగరం రాజీవ్‌గాంధీ పోర్టు స్టేడియంలో నిర్వహిస్తారని యువజన సర్వీసుల శాఖ ప్రకటించింది. రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే యువకులకు యువజన సర్వీసులశాఖ ద్వారా 30 రోజుల ముందస్తు శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తిగలవారు ఆయా తేదీల్లో జరిగే ఎంపిక కార్యక్రమానికి విద్యార్హతల ధ్రువీకరణపత్రాలు, మార్కుల జాబితాలతో హాజరుకావాలన్నారు. ఈ నెల 31న అమలాపురం టీటీడీసీలోను, సెప్టెంబరు 1న రాజమహేంద్రవరం టీటీడీసీ క్వాయర్ బోర్డు వద్ద, 4న రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లోను, 5న కాకినాడ జిల్లా క్రీడాస్టేడియంలోను ఎంపికలు జరుగుతాయన్నారు. వివిధ కేటగిరిలలో జరిగే ఎంపికలకు 17 సంవత్సరాల ఆరునెలల నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

సోకిలేరుకు ఎగపోటు వరద



చింతూరు - వరరామచంద్రపురం మండలాల మధ్య రహదారిపై ఉన్న సోకిలేరు వాగు

చింతూరు: వర్షం విస్తారంగా కురుస్తుండడంతో చింతూరు మండలంలోని వాగుల్లోకి వరద నీరు చేరింది. ఈ క్రమంలో చిం తూరు - వరరామచంద్రపురం మండలాల మధ్య ఉన్న సోకిలేరు వాగులోకి శబరి ఎగపోటు నీరు చేరడంతో వంతెన మునిగింది. దీంతో రాకపోకలు స్తంభించాయి. ప్రధానంగా చింతూరు మీదుగా వరరామచంద్రపురం మండలానికి రాకపోకలు నిలిచాయి. ఈ క్రమంలో చింతూరు నుంచి వరరామచంద్రపురం మండలానికి సాగాల్సిన రాకపోకలు దిశమార్చి వయా కూనవరం మండలం మీదుగా సాగాయి. ముకునూరు, ఎజికొడేరు, పెద్దసీతనపల్లి పంచాయతీ ప్రజలు సోకిలేరు వాగు దాటి చింతూరు చేరుకుని నిత్యావసర వస్తువులు కొనుగోలు చేశారు. వరద నీటితో వంతెన మునకకు గురవడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకని రెవెన్యూ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వర్మ తన సిబ్బందితో సోకిలేరు వాగు వద్దకు చేరుకొని వంతెన మీదుగా రాకపోకలు చేయవద్దని హెచ్చరించారు.

తెలుగును మర్చిపోకండి



మాట్లాడుతున్న దేవరకొండ నీలకంఠరావు

గోదావరి సిటీ: ఎన్ని భాషలైనా నేర్చుకోండి.. తెలుగును మర్చిపోకండి అని కవి, సాహితీవేత్త దేవరకొండ నీలకంఠరావు అన్నారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటి కళాశాలలో మంగళవారం తెలు గు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాన వక్త నీలకంఠరావు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని పెళ్లైన తర్వాత తల్లిని మర్చిపోవడం ఎంత తప్పో తెలుగును మర్చిపోవడం కూడా అంతే తప్పన్నారు. తెలుగు జాతి ఉనికి కోసం తెలుగు నేర్చుకోవాలని, తెలుగు జాతి గౌరవం, బతకాలన్న సంప్రదాయం నిలబడాలన్న తెలుగును మర్చిపోకూడదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి ప్రభుత్వం నుంచి జరగడం లేదని, దాని మీద దృష్టి పెడితే భాష అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. వచనం, గేయం, పద్యం, తెలుగుభాష సోయగాన్ని వర్ణిస్తూ అలనాటి అష్టదిగ్గజ్జాలను పోషించిన శ్రీకృష్ణ దేవరాయలు, పోతన, పెద్దన, ఆంగ్లేయుడు సీపీ బ్రౌన్ తెలుగు జాతికి భాషకి గౌరవాన్ని తెచ్చిపెట్టిన నందమూరి తారక రామారావు వంటి వారిని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ అచ్చిరెడ్డి పేరయ్య నాయుడు మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమ రథసారధి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతినే తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. దశాబ్దాలపాటు ఉద్యమాన్ని నడిపించిన సూత్రధారి రామూర్తి పంతులని కొనియాడారు. తెలుగు మాధ్యమంలో పుస్తకాలు నేడు వ్యవహారిక భాషలో మారాయంటే ఆ మహనీయుడి కృషన్నారు. భాష దగ్గర జాతి ఆగిపోకూడదని, భాష అభివృద్ధికి అడ్డంకి గోడ కాకూడదని వ్యవహారిక భాషలో ఉంటేనే అందరికి అర్థం అవుతుందని, భాష అర్థం కాకపోతే విజ్ఞానానికి దూరమై అందాల్సిన ప్రయోజనాలకు దూరమవుతారని, అటువంటి వ్యవహారిక భాషని సాధించిన మహోన్నత వ్యక్తి రామ్మూర్తి నాయుడు అన్నారు. ఉత్తమమైన సంస్కారంతో తమ మనసులోని వాక్కును బహిర్గతం చేయగలిగినప్పుడే వ్యక్తి అందం, గౌరవం పెరుగుతాయన్నారు. నోరు మంచిదై ఊరు మంచిదవుతుందని తెలుగు భాష లయాత్మకమైన సంగీత బద్ధమైన భాష అని త్రికరణశుద్ధిగా భాషను భాషా సాహిత్యాన్ని ప్రేమించాలన్నారు. సాహిత్యం రోగులకు మందుగా పని చేస్తుందని, వైద్యుడిలా నయం చేస్తుందని తెలిపారు. తొలుతగా కందుకూరి వీరేశలింగం దంపతులు చిత్రపటానికి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్కృతాచార్యులు ఎస్‌టీజీపీఎల్ ఆచార్యులు ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీఏ రాజబాబు, హెచ్‌ఓడీ బి.కమలషయరా పాల్గొన్నారు.

స్వచ్ఛ పక్వాడా తనిఖీ



దేవీచౌక్(రాజమహేంద్రవరం): రైల్వేస్టేషన్లలో పరిశుభ్రతపై చేపట్టిన స్వచ్ఛ పక్వాడాను మంగళవారం ఏడీఆర్‌ఎం వేణుగోపాల్ తనిఖీ చేశారు. స్వచ్ఛ పక్వాడాకు ఏడీఆర్‌ఎం డివిజన్ స్థాయి నామినేటెడ్ అధికారిగా ఉన్నారు. ప్లాట్‌ఫాం, ట్రాక్‌లు పరిశీలించారు. ప్రయాణికులు వేచి ఉండే గదులు, రిటైరింగ్ రూమ్స్‌తోపాటు అన్ని మరుగుదొడ్లలో పరిశుభ్రత గమనించారు. టాయిలెట్స్‌లో శుభ్రత ఎలా ఉంటోందని ఆరా తీశారు. అనంతరం వీఐపీ లాంజ్‌లో అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏడీఆర్‌ఎం మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. డివిజన్‌లో విజయవాడ తర్వాత ప్రాధాన్యం కలిగిన స్టేషన్ ఇదేనని, సిబ్బందిలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రోజుకొకటి చొప్పున నిర్దేశించిన కార్యక్రమాలను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రాకుండా పరిశుభ్రత ఉండాలని, సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించరాదని చెప్పారు. మరుగుదొడ్లలో ఫినాయిల్, క్లీనింగ్ మెటీరియల్ సరిపడా ఉండేలా చూసుకోవాలన్నారు. ట్రాక్‌లు పరిశుభ్రంగా ఉంచాలని, తరచుగా లైమ్ బ్లీచింగ్ వంటివి చల్లాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది మరుగుదొడ్ల క్లీనింగ్‌లో మెరుగ్గా పనిచేయాలని, అనుకున్న మేర ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఐదుబళ్ల మార్కెట్ సమీపంలో ఉన్న సబార్డినేట్ సిబ్బంది రెస్ట్‌హౌస్‌ను పరిశీలించారు. అవసరమైన మౌలిక వసతుల కల్పన, రీమోడల్ చేయడానికి చర్యలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ డీఎంఈ సత్యనారాయణ రెడ్డి, ఏడీఈఈ శ్రీనివాస్, సీటీఐ కేశవభట్ల శ్రీనివాస్, ఎస్ఎస్ఈ వర్క్స్ జాన్ విజయ్, ఎస్ఎంఆర్ ప్రభాకర రావు, హెచ్ఐ రాజేష్ నాయక్, సీసీఐ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులతో చర్చిస్తున్న వెస్ట్‌బెంగాల్ బృంద సభ్యులు

దివ్యాంగుల జీవనంపై అధ్యయనం

తాళ్లరేవు: వెస్ట్ బెంగాల్‌కు చెందిన సైట్ సేవర్స్ సంస్థ, మజిహీర నేషనల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ బృందం మంగళవారం తాళ్లరేవు మండలంలో పర్యటించింది. దివ్యాంగుల జీవనోపాదులు, సేవాకార్యక్రమాలపై అధ్యయనం చేశాయి. చొల్లంగి, జి.వేమరం, కోరింగి, తాళ్లరేవు మాధవరాయునిపేట గ్రామాల్లో పర్యటించింది. అనంతరం ఉషోదయ దివ్యాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఉమామనోవికాసకేంద్రం కార్యాలయంలో దివ్యాంగులతో కార్యక్రమాలపై ఎంఎన్‌బి ఐ కో ఆర్డినేటర్ రితీష్ ప్రసాద్ చర్చలు జరిపారు. కార్యక్రమంలో బృంద సభ్యులు సుఖాంత్, ముఖర్జీ, పద్మ, దేవేంద్రనాథ్, రేఖ, దీపాలి కో ఆర్డినేటర్ ఎస్ఎ నాయుడు, స్పెషన్ స్కూల్ ఇన్‌చార్జీ ఎంజె గోపాలరావు, ఉషోదయ దివ్యాంగుల మండల సమాఖ్య అధ్యక్షురాలు జి. సీతామహాలక్ష్మి, కార్యదర్శి కావూరి శ్రీనివాస్, కోశాధికారి స్వర్ణ మహాలక్ష్మి పాల్గొన్నారు.



జగ్గంపేటలో మాట్లాడుతున్న లిబరేషన్ నాయకులు

నంద్యాలలో టీడీపీకి వ్యతిరేకంగానే తీర్పునిచ్చారు

లిబరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు

జగ్గంపేట: నంద్యాల ఉపఎన్నిక సంఖ్యాపరంగా అధికార టీడీపీ విజయం సాధించినా ఓటర్లు మాత్రం ఆ పార్టీకి వ్యతిరేకంగానే తీర్పునిచ్చారని లిబరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అన్నారు. మంగళవారం ట్రావెలర్స్ బంగ్లాలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏగుపాటి అర్జునరావు అధ్యక్షతన జగ్గంపేట నియోజకవర్గ సమావేశం జరిగింది. లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు, ఇమ్మడి ముసలమ్మ, నాగులాపల్లి అచ్చారావు, అల్లిచంద్రరావు, శంకబత్తుల సత్తియ్యదొర, కుంజం పాదాలదొర, అల్లి సూర్యారావు, దిమ్మితి అప్పారావు, కాపారపు వెంకటేశులు హాజరయ్యారు. అధికార బలాన్ని ఉపయోగించి నంద్యాలలో డబ్బు కుమ్మరించి ఓట్లు కొనుగోలుచేసి టీడీపీ నెగ్గిందన్నారు. మరోపక్క డేరాబాబను బీజేపీ పెంచి పోషించిందన్నారు. 36 మందికి మృతికి కారణమైన హర్యానా ముఖ్యమంత్రి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హింసాకాండలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియో మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ రంగం పూర్తి సంక్షోభంలో ఉందని రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం వలసలు పోతారన్నారు. విషజ్వరాలతో గిరిజనులు బాధపడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలు పచ్చచొక్కాలకే కాకుండా ప్రజలందరూ అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గోకవరం, జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాల కార్యవర్గ ఎన్నిక జరిగింది. కన్వీనర్‌గా ఏగుపాటి అర్జునరావు, కో కన్వీనర్‌గా జక్కంపూడి రాజు, అల్లి చంద్రరావు, ఇమ్మడి ముసలమ్మ, కుంజం పాదాలదొర, నాగులాపల్లి అచ్చారావు ఎన్నికయ్యారు.


కిర్లంపూడిలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కిర్లంపూడిలో
పోలీసులు కట్టుదిట్ట చర్యలు

● వాహనాలు తనిఖీలు ● రోడ్లపై బారికేడ్ల ఏర్పాటు

కిర్లంపూడి: కిర్లంపూడిలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. 1500మంది పోలీసులు కిర్లంపూడిలో మోహరించి అడుగడుగున రోడ్లపై బారికేడ్లు ఏర్పాటుచేసి తనిఖీలు ముమ్మరం చేశారు. కార్లు, బైక్‌ల నెంబర్లు నమోదుచేసుకోవడం వారి వివరాలు తెలుసుకుని ఎక్కడికి వెళుతున్నారో కనుక్కుని అప్పుడు విడిచిపెడుతున్నారు. దీంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సామర్లకోట-ప్రత్తిపాడు ప్రధానరహదారిపై ప్రయాణికులు, వాహనచోదకులు తనిఖీలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మరోప్రక్క ముద్రగడ నివాసం చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు. ముద్రగడ ఇంట్లోకి ఎవరినీ వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎంత చెప్పిన వారిని వెనక్కి పంపించేస్తున్నారు.

ముద్రగడను కలిసిన కాంగ్రెస్ ప్రముఖ నాయకులు


ముద్రగడతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం మంగళవారం పలువురు నాయకులు కలిశారు. కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు, మాజీ ఎంపీ హర్షకుమార్, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రౌతు సూర్యప్రకాశ్, కందుల దుర్గేష్, సెంట్రల్‌బ్యాంకు మాజీచైర్మన్ శ్రీరామచంద్రమూర్తి, గిడుగు రుద్రరాజు వేర్వేరుగా కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి చేరుకుని ముద్రగడకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముద్రగడను నిర్బంధంపట్ల ప్రభుత్వ మొండివైఖరిని ఎండగట్టారు. 30 రోజులు ముద్రగడను గృహనిర్బంధం చేసి కనీసం బంధువులు చనిపోయినా వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తూ కిర్లంపూడిలో వేలాది పోలీసులను బందోబస్తు పెట్టి పాదయాత్ర అడ్డుకోవడం బాధాకరమన్నారు. ఇటువంటి ప్రభుత్వాలు ఎంతోకాలం నిలవవన్నారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాశ్, గౌతుస్వామి, సర్పంచ్ నాగబాబు, చల్లా సత్య నారాయణ, చలపతి తదితరులున్నారు.

ముగ్గురు మద్యం విక్రయదారుల అరెస్ట్

కాకినాడ క్రైం: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రెండురోజుల పాటు మద్యం దుకాణాలు మూతపడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కాకినాడ నార్త్‌స్టేషన్ పరిధిలో మంగళవారం అరెస్ట్ చేశారు. సీఐ పి.శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నార్త్‌స్టేషన్‌కు వచ్చిన సమాచారంతో ఈనెల 28, 29 తేదీల్లో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సైలు కుమార్, శ్యామ్, సిబ్బంది దాడులు చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. అనంతరం వారివద్ద నుంచి 39 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, మద్యం విక్రయానికి వినియోగించిన 2 మోటారు సైకిళ్లను ఒక సైకిల్‌ను సీజ్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.


నిందితులతో ఎక్సైజ్ నార్త్‌స్టేషన్ సిబ్బంది

గిరిజనుడిపై ఎలుగుబంటి దాడి

55 కుట్లుపడినా అధైర్యపడని గిరిజనుడు


ఎలుగుబంటి దాడిలో గాయపడిన గిరిజనుడికి చికిత్స అందిస్తున్న వైద్యాధికారి శిరీష


తలకు 55 కుట్లు వేయించుకున్న గిరిజనుడు

వై.రామవరం: వై.రామవరం మండలం అటవీ ప్రాంతంలో ఓ గిరిజనుడు ఎలుగుబంటి దాడికిగురై తీవ్ర గాయాలపాలయ్యాడు. మండలంలోని గురమంద అటవీ ప్రాంత సమీపాన వీడిపాకలకు చెందిన కోండ్ల అప్పారావు అనే గిరిజనుడు ఈనెల 27న ఆదివారం సాయంత్రం జీలుగుకల్లు సేకరించేందుకు సమీపాన ఉన్న తేనెతరుము అటవీ ప్రాంతానికి వెళ్లగా అక్కడే మాటువేసి ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా దాడికిదిగి తీవ్రంగా గాయపరిచింది. ఈదాడిలో అతని తలకు, రెండుకాళ్ల తొడలకు తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్రానికి వచ్చేందుకు వీలుకాని అటవీ ప్రాంతం కావడంతో ఆర్ఎంపీ వైద్యుడిని పిలిపించుకుని వైద్యం చేయించుకున్నాడు. తలకు ప్రత్యేకించి 46కుట్లు, కాళ్లకు మరో ఐదు కుట్లువేసి ఆ వైద్యుడు చికిత్స చేశాడు. అయితే గాయాలు తీవ్రతరమవడంతో మంగళవారం వై.రామ వరం సామాజిక ఆసుపత్రిని ఆశ్రయించగా అతని గాయాలు పరిశీలించిన వైద్యాధి కారిణి శిరీష మరో నాలుగు కుట్లు వేసి చికిత్స చేశారు. మొత్తం 55కుట్లు అతని శరీరంలోని గాయాలకు వేశారు. మెరుగైన చికిత్సకోసం రిఫర్ చేస్తా మంటే వెళ్లనని మొండికేయడంతో అతనికి ఇక్కడే చికిత్స అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎలుగుబంటి దాడిలో శరీరమంతా గాయాలున్నా అతను ధైర్యంగాను, సాధారణంగాను, ఉండడంతో పలువురు ఆశ్చర్యం చెందారు.

'నన్నయ' అభివృద్ధే ధ్యేయం

● నూతన రిజిస్ట్రార్ డాక్టర్ అశోక్


నన్నయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న అశోక్

దివాన్‌చెరువు: నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమితులైన టి.అశోక్ అన్నారు. నన్నయ ఉపకులపతి ఆచార్య ముత్యాలనాయుడు, అశోక్‌కు రిజిస్ట్రార్ మంగళవారం బాధ్యతలు అప్పగించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే పెద్దదైన నన్నయ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే విధంగా అధికారులు చేస్తున్న కృషిలో తాను భాగస్వామ్యం అవుతానని చెప్పారు. సమర్థవంతమైన పాలనను అందించడానికి చక్కని అవకాశం లభించిందని దీనిని సద్వినియోగం చేసుకుని విశ్వ విద్యాలయాన్ని ముందుకు తీసుకువెళతామని చెప్పారు. ఈ సందర్భంగా ఉపకులపతి ముత్యాలనాయుడు మాట్లాడుతూ అశోక్ నుంచి అధ్యాపకుని గానే కాకుండా పాలనారంగాలలో చురుకైన పాత్రను పోషిస్తారన్నారు. కాకినాడ క్యాంపస్ ప్రత్యేక అధికారిగా పనిచేసి దాని ప్రణాళికా రచనలో అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను పెంచే విధంగా అన్ని వేళల కళాశాలలో ముందుంటారన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో నడిపే విధంగా నిరంతరం శ్రమించాలని నూతన రిజిస్ట్రార్ అశోక్‌కు ఉపకులపతి సూచించారు. కాగా అశోక్ నన్నయ విశ్వవిద్యాలయానికి కాకినాడలోగల ఎంఎస్ఎన్ ప్రాంగణం ప్రత్యేక అధికారిగా పనిచేశారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా కొనసాగిన డాక్టర్ టి.మురళీధర్ చీఫ్ ఎగ్జామినర్‌గా నన్నయ విశ్వవిద్యాలయంలోనే కొనసాగుతారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని కళాశాల ప్రిన్సిపాల్‌లు, డీన్‌లు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు ధ్యాన్‌చంద్ ఆదర్శం: నన్నయ వీసీ


చిలకమర్తి చిత్రపటాన్ని విశ్వవిద్యాలయానికి బహూకరిస్తున్న రఘునాథ్, నన్నయ వీసీ ముత్యాలు నాయుడు

దివాన్‌చెరువు: విశ్వవిద్యాలయంలోని విద్యార్థులంతా ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ కనపర్చాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు సూచించారు. నన్నయ యూనివర్సిటీలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగుభాష దినోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ ఇప్పటికే నన్నయ విశ్వవిద్యాలయానికి జాతీయస్థాయిలో గుర్తింపురావడానికి క్రీడలే కీలకం అయ్యాయన్నారు. కబడ్డీ వాటిపై దృష్టి సారించాలని సూచించారు. ఇటీవల క్రీడలలో అమ్మాయిలే దూసుకు వెళుతున్నారంటూ ప్రతిభావంతులైన క్రీడాకారుల గురించి ప్రస్తావించారు. విద్యార్థులు హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను అనుసరించాలని అప్పుడే ప్రపంచదేశాల్లో భారత దేశానికి మంచిగుర్తింపు ఉంటుందని చెప్పారు. దేశభాషలందు తెలుగులెస్స అనే మాటలోని అర్థాన్ని విద్యార్థులంతా గ్రహించి తెలుగు భాషకు పట్టం కట్టాలన్నారు. మన భాషను మనమే భావితరాలకు అందించాలని కోరారు. మరో ముఖ్యఅతిథి విశ్రాంత ఉపాధ్యాయుడు పెరుమాళ్ళ రఘునాథ్ మాట్లాడుతూ తెలుగుభాషను వ్యవహార భాషగా తీసుకురావడంలో గిడుగు చేసిన కృషి వర్ణించలేనిదన్నారు. తమ తాతగారైన చిలకమర్తి లక్ష్మీనరసింహం చిత్రపటాన్ని వీసీకి రఘునాథ్ అందజేశారు. వారంరోజులుగా విశ్వవిద్యాల యంలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు వీసీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్‌లు డాక్టర్ కె.శ్రీరమేష్, డాక్టర్ కె.సుబ్బా రావు, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ వి.పెర్సిస్, డీన్‌లు, డాక్టర్ పి.సురేష్‌వర్మ, డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, ఈసీ సభ్యులు డాక్టర్ పి.విజయనిర్మల, అధ్యాపకులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, డాక్టర్ తలారి వాసు, డాక్టర్ వరప్రసాద్, పీడీలు పి.సత్యనారాయణ, డేవిడ్, సుమన, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. గిడుగు రామూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు వీసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ కన్నుమూత

రాజమహేంద్రవరం అర్బన్: సీనియర్ పాత్రికేయుడు, రాజమహేంద్రవరానికి చెందిన దిగవల్లి శివరామకుమార్ (56) మంగళవారం ఉదయం కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్టు కుటుంబీకులు తెలిపారు. ఈయనకు వృద్ధురాలైన తల్లి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1984లో గౌతమీ టైమ్స్ అనే స్థానిక పత్రికను స్థాపించి ఎన్నో సంచలనాత్మక కథనాలు రాసి ప్రాచుర్యం పొందారు. కాగా, శివరామకుమార్ భౌతికకాయానికి బుధవారం ఉదయం కోటిలింగాల రోటరీ కైలాసభూమిలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. శివకుమార్ మృతిపట్ల పలువురు ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ప్రత్యేక శిక్షణ

అమలాపురం టౌన్: జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్రాజ్ ఆధ్వర్యంలో ఆర్మీలో చేరే యువతకోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్రాజ్ సీఈవో ఎస్.మల్లిబాబు పేర్కొన్నారు. సెట్రాజ్ ఆధ్వర్యంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి యువతకు 30రోజులపాటు ముందస్తు శిక్షణ ఇస్తామన్నారు. అక్టోబరు 6వ తేదీనుంచి 17వరకు వివిధ కేటగిరీలలో విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. రిక్రూట్‌మెంట్ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులకు జిల్లావ్యాప్తంగా నాలుగు కేంద్రాల్లో ఈనెల 31వ తేదీ నుంచి ఎంపికచేసి శిక్షణ ఇవ్వనున్నట్టు మల్లిబాబు వివరించారు. ఈనెల 31న అమలాపురం టీటీడీసీలోను, సెప్టెంబరు 1న రాజమహేంద్రవరం టీటీడీసీ క్యాయర్ బోర్డులోను, 4న రంపచోడవరం యూత్‌ట్రైనింగ్ సెంటర్‌లోను, 5న కాకినాడ జిల్లా క్రీడాస్టేడియంలో ఎంపికలు జరుగుతాయి. పదో తరగతి, ఆపైన చదువుకున్న అభ్యర్థుల మార్కుల ఆధారంగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో వివిధ విభాగాల కింద ఎంపిక చేస్తారని వివరించారు. 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 23ఏళ్ల లోపువారు(1.10.2017) 77 సెంటీమీటర్ల ఛాతితో ఊపిరిపీల్చిన తర్వాత అయిదు సెంటీమీటర్లు ఎక్కువ ఉండేలాఉన్న యువకులు సోల్జర్ టెక్నికల్, సోల్జర్ ఏవియేషన్ ఎమినేషన్‌లకు, సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్, జనరల్ డ్యూటీ, ట్రేడ్స్‌మెన్, క్లర్క్, స్టోర్‌కీపర్ టెక్నికల్ పోస్టులలో భర్తీ చేయనున్నట్టు మల్లిబాబు వివరించారు.

రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



కాకినాడ క్రైం: ప్రమాదవశాత్తూ రైలు నుంచి జారిపడిన ఓ వ్యక్తి చికిత్స పొందు తూ మృతి చెందాడు. తాడేపల్లిగూడెం రైల్వే ఎస్‌ఐ బి.సూర్యారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 27న విజయవాడవైపు వెళ్తున్న రైలులో ప్రయాణిస్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తూ నవాబ్‌పాలెం- తాడేపల్లిగూడెం స్టేషన్ల మధ్య జారిపడ్డాడు. దాంతో అతడికి తీవ్రగాయాలవ్వగా 108 అంబులెన్సులో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న అతను సోమవారం మృతి చెందాడు. మృతుడు కాఫీ రంగు ప్యాంటు ధరించి, చేతి భుజంపై శివలింగం పచ్చబొట్టు కలిగి ఉన్నాడు. ఆచూకీ తెలిసిన వారు 9494398937లో తెలియజేయాలన్నారు. తాడేపల్లిగూడెం రైల్వే ఎస్సై బి.సూర్యారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇలా ఓటేశాం!


సార్..సార్! మీకొక రహస్యం చెప్పాలి! (39వ డివిజన్‌లో)


ధోనీ నేను ఒకటే.. ఓటేసేందుకు..ఒంటి కాలితోనైనా వస్తా! (28వ డివిజన్‌లో)


కొద్దిగా ఓపికపట్టు తాతా! వచ్చేశాం!


అబ్బాయిలు! ఎలాగైనా ఓటేయాలి.. రా!


అన్నంత సాయం (31వ డివిజన్‌లో..)


ఇలాంటి ఎన్నో ఎలక్షన్లు చూశా! ఇదొక లెక్క (39వ డివిజన్‌లో..)


ఎన్నికల (ఐఏఎస్ స్థాయి) జ్ఞాపకం




అమ్మ! జాగ్రత్తగా ఓటేశారా? అసౌకర్యాలున్నాయా? ఓటర్లను అడుగుతున్న కలెక్టర్

యువ ఓటు







గృహిణి



వృద్ధులు



ఒక్కరోజు దేవుడు!







కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతం


దుమ్ములపేటలో చంటిపాపతో ఓటేయడానికి వచ్చిన మహిళ

గంటగంటకు పోలింగ్ నమోదు వివరాలు ఇలా...

కాకినాడ సిటీ: కాకినాడ నగర పాలక ఎన్నికలు మంగళవారం ఉదయం ప్రశాం తంగా మొదలయ్యాయి. 7గంటల నుంచి ఓటర్ల రాక మొదలైంది. కొన్ని డివిజన్లలో మందకొడిగా సాగినా.. కొన్ని డివిజన్లలో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. కాకినాడపట్టణాన్ని ఎడ్యుకేషన్ సిటీగా పేర్కొంటారు. ఎందుకంటే ఇక్కడ ప్రముఖఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు, గవర్న మెంటు పాలిటెక్నిక్, మహిళా పోలిటెక్నిక్, పీఆర్ గవర్నమెంట్ కాలేజీ.. ఇక ప్రైవేటు స్కూ ళ్లు, కాలేజీలు అడుగుకి ఒకటి చొప్పున ఉన్నాయి. ఈ నేపథ్యంలో చదువుకునే విద్యార్థులతో కళాశాలలు, పాఠశాలలతో కళకళలాడుతూ ఉంటుంది. ఇలా క్లాస్ సిటీగా పేరుండటంతో చదువుకున్న వాళ్లు..రాజకీయ నాయకుల వ్యవహారశైలిపై విరక్తితో ఓటింగ్‌లో ఎక్కువగాపాల్గొనలేదని సర్వేలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో 48 డివిజన్లకు సంబంధించి పోలింగ్‌శాతం ఇలా నమోదైంది. 7-9 గంటల వరకు 26,329 ఓట్లు పోలవ్వగా 11.48 శాతం నమోదైంది. 9-10 గంటల వరకు 42,549 ఓట్లు పోలవ్వగా 18.55శాతం నమోదైంది. 11 గంటలకు 61,044 ఓట్లుకు చేరుకోగా 26.61శాతం నమోదైంది.12 గంటల 80,164 ఓట్లుకు చేరుకోగా 34.95శాతం కు పెరిగింది. మధ్యాహ్నం 1గంటకు 97,101 ఓట్లుకు చేరుకగా 42.33శాతం, 2గంటల 1,11,198 ఓట్లు పెరిగాయి.48.48 శాతం పోలింగ్ నమోదైంది. 3గంటల 1,25,537 ఓట్లతో 54.73 శాతం పోలింగ్ నమోదైంది.4గంటల 1,39,965 ఓట్లుకు చేరడంతో61.04 శాతం పోలింగ్ నమోదైంది. 5గంటలకు మొత్తంగా 1,48,598 ఓట్లు పోలవ్వగా.. చివరికి 64.78 శాతంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.


ఎంత కష్టమైనా ఓటేసేందుకు వెళతా!

పోలింగ్ సరళి

డివిజన్	ఓటర్లు	పోలింగ్	శాతం
1	4,611	2,914	63
2	5821	3258	56
3	5903	3466	59
4	4188	2119	51
5	4969	2772	56
6	6377	3566	56
7	5070	2884	57
8	6657	3589	54
9	4376	2684	61
10	6557	5042	77
11	6746	3981	59
12	7470	5095	68
13	5966	3386	57
14	5339	4205	79
15	3435	2746	80
16	3365	2612	78
17	4153	2364	57
18	3951	2934	74
19	3573	2500	70
20	4632	3451	75
21	4664	3223	69
22	3721	2868	77
23	5417	3625	67
24	4728	3259	69
25	4610	3347	73
26	4939	3532	72
27	5282	3881	73
28	5098	3472	68
29	4317	3080	71
30	4869	3451	71
31	3938	2914	74
32	5383	3390	63
33	4026	2519	63
34	3327	2426	73
35	4512	2664	59
36	2620	1668	64
37	5537	3690	67
38	3406	2220	65
39	4162	2563	62
40	3946	2349	60
41	4777	2580	54
43	4130	2679	65
44	3757	2427	45
45	4517	3123	69
46	3555	2262	64
47	4390	2623	60
49	8065	4616	57
50	4521	2578	77


ఓటు వేసేందుకు వర్షంలో చిన్నారులతో వస్తున్న ముస్లిం మహిళ


పోలింగ్ బూత్‌లో..ఓటేసే క్రమంలో..


ఇలా సీల్ వేశారు.. (ముగిసిన పోలింగ్)


ఇక అభ్యర్థుల భవితవ్యం..ఈవీఎంల్లో భద్రం


రంగరాయ మెడికల్ కాలేజీలో స్ట్రాంగ్ రూంకి ఈవీఎంలతో తరలివచ్చిన సిబ్బంది

అక్కడక్కడ.. ఘర్షణలు


జగన్నాథపురం ఏటిమొగ ప్రాంతంలో వివాదం


అక్కడ వద్దు! ఇక్కడ నీకు జీపులో సీటు ఖాళీగా ఉంది!


అయ్యో! రామ..రామ..నేనే పార్టీకి ఓటేయమని చెప్పలేదండి!


నువ్వా? నేనా? బీజేపీ, వైసీపీ కార్యకర్తల ఘర్షణ


పోలింగ్‌బూత్‌ల్లో ఎస్పీ పర్యవేక్షణ


పోలీసుల యాక్షన్


ఎక్కడికక్కడ పటిష్ట భద్రత

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి
సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు
సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు
సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్
సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ధాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) ఋగ్వేదం బి) ఆయుర్వేదం
సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటుమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు
సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్
సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాసీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతొవన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతొవన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం
సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు
సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలీ
బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి
డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లీ బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్
సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సొప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్


నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 67
ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు
ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 66
టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.
వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.
సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.
మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్స్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) బైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

మొక్కల పెంపకం సొమ్ము చెల్లించరూ...

రౌతులపూడి: ఉపాధి హామీ పథకంలో జీడిమామిడి తోట పెంపకానికి చెల్లించాల్సిన సొమ్ము ఇవ్వాలని అడిషనల్ పీడీ శ్యాముకు పారుపాక గ్రామస్తులు విన్నవించారు. పద్మనాభ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం సామాజిక తనిఖీ జరగ్గా, పలువురు రైతులు మొక్కల బిల్లులు చెల్లించాలని అధికారులను కోరారు. గోతులు తవ్విన వాటికి మాత్రమే సొమ్ము ఇచ్చారని మొక్కలకు ఇవ్వలేదని తెలిపారు. రెండు సంవత్సరాలుగా మండల పరిషత్ కార్యాలయానికి తిరుగుతున్నామని కంప్యూటర్లు పని చేయడం లేదు, సిబ్బంది కొరత అంటూ బిల్లు ఇవ్వలేదన్నారు. అధికారులు స్పందించి రైతులకు రావాల్సిన మొక్కల పెంపకం బకాయిలు చెల్లించాలని కోరారు.





సర్పంచ్‌లు, వీఆర్వోల సమావేశంలో ప్రసంగిస్తున్న పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు

అక్టోబర్ 2 నాటికి సంపూర్ణ పారిశుధ్యం సాధించాలి

ప్రత్తిపాడు: అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి మండలాన్ని సంపూర్ణ పారిశుధ్య ప్రాంతంగా తీర్చిదిద్దాలని పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ బత్తుల లోవకుమారి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆర్డీవో విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దీనిపై సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరా రు. సమావేశంలో ఎంపీడీవో వి.రామకృష్ణ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో మండలం జిల్లాలో మూడోస్థానంలో ఉందని ఇంకా 4600 నిర్మించాల్సి ఉందన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, ఏపీవో కొండలరావు, ఏవో రాజేష్, ఎంఈవో రాజబాబు, సర్పంచ్‌లు యాళ్ల విశ్వేశ్వరరావు, శింగిడి వెంకటేష్, గొల్లపల్లి అమలావతి, ఎంపీటీసీలు పంచాది వీరబాబు, కృష్ణ, సత్యనారాయణతో పాటు చింతాకుల భుజంగరావు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దిపాలెంలో మరుగుదొడ్ల సమస్య.. పెద్దిపాలెం పంచాయతీ పరిధిలోని కిట్టమూరిపేటలో నిర్మించిన మరుగుదొడ్లు దెబ్బతిన్నాయని లబ్ధిదారుల వద్ద రూ.2500 వంతున వసూలు చేశారని సర్పంచ్ భర్త చింతాకుల భుజంగరావు సమావేశం దృష్టికి తెచ్చారు.



తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ఏలేశ్వరం: మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భాష్యం విద్యా సంస్థల ప్రిన్సిపాల్ లోకేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ లోకేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు తెలుగు భాషపై వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. తెలుగుభాష ఔన్నత్యాన్ని వివరిస్తూ నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం ఉషారాణి, వాసు, కోటీశ్వరి, రత్నం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రత్తిపాడులో తెలుగు పండితులను సత్కరించారు. తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు పండితులు, కవులు, ఉపాధ్యాయులను సన్మానించారు.



ప్రత్తిపాడులో తెలుగు పండితులను సన్మానిస్తున్న దృశ్యం

చెరువుగట్టు రివిట్‌మెంట్ జారింది

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులోని గోవిందరాజులు చెరువుగట్టు రివిట్‌మెంట్ రాతి కట్టడాలు మంగళవారం దిగువకు జారిపోయాయి. ఈ చెరువు గట్టును పటిష్టపరిచి గట్టు రివిట్‌మెంట్‌ను పక్షం రోజులుగా నిర్మిస్తున్నారు. ఈ రివిట్‌మెంట్‌గట్టును పటిష్టంగా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఆనందో బ్రహ్మ
జయశ్రీ	అర్జున్‌రెడ్డి

కత్తిపూడి:

సత్యనారాయణ	వివేకం, నేనే రాజు నేనే మంత్రి

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

భారీ వర్షం...రైతుల హర్షం

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో మంగళవారం భారీ వర్షం పడింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉదయం 11 గంటల నుంచి మొదలుకుని ఒంటి గంట వరకు వర్షం కురిసింది. వ్యవసాయానికి ఈ వర్షం ఎంతో దోహదపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ప్రత్తిపాడు: మినర్వా విద్యా సంస్థల ప్రాంగణంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. హాకీ క్రీడాకారుడు దివంగత ధ్యాన్‌చంద్ చిత్రపటానికి మినర్వా డైరెక్టర్ అవినాష్, కోఆర్డినేటర్ రాజబాబు, పీఈటీలు రవి, మధు, లక్ష్మణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడల్లో విద్యార్థులు ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో రాణించి అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

ప్రొటోకాల్‌పై రగడ

ప్రత్తిపాడు: మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశాలకు ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానించడం లేదని మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ దలే చిట్టిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు, మండల అధికారులు నిర్వహించిన వ్యక్తిగత మరుగుదొడ్ల సమావేశానికి తమను ఎందుకు పిలవలేదంటూ ఆయన మండిపడ్డారు. తాను ప్రతిపక్ష పార్టీకి చెందిన వాడిని కావడం వల్లే విస్మరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ విస్మరించడంపై ఎంపీడీవో వి. రామకృష్ణకు ఆయన ఫిర్యాదు చేశారు.



ప్రొటోకాల్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న కోఆప్షన్ మెంబర్ చిట్టిబాబు

పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు కృషి

ఏలేశ్వరం: ప్రభుత్వ ఆశయం మేరకు పేద ప్రజల సొంతింటి కల సాకారం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని గృహ నిర్మాణశాఖ డీఈ ఎ.పద్మావతి ఆదేశించారు. మంగళవారం ఆమె మండల హౌసింగ్ ఏఈ ముద్రగడ నాయుడుతో కలిసి గ్రామాల్లో చేపడుతున్న ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణాలు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసి వాటి ప్రగతిపై సమీక్ష జరిపారు. డీఈ పద్మావతి మాట్లాడుతూ గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, వాటిని లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు అర్హులైన పేదలందరికీ పక్కా గృహయోగం కల్పించేలా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ ముద్రగడ నాయుడు, రెడ్డి రాజేష్, శివ తదితర హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.



గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న డీఈ పద్మావతి

కొనసాగుతున్న మదర్‌థెరిసా జయంతి ఉత్సవాలు



విద్యార్థులకు గుర్తింపు బ్యాడ్జీలు అందజేస్తున్న లయన్స్ క్లబ్, ట్రస్టుల ప్రముఖులు

ఏలేశ్వరం: మనిషి సంపూర్ణ వికాసానికి ఉపయోగపడే విధంగా విలువలతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించాలని గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ సుంకర రాంబాబు అన్నారు. మంగళవారం ఏలేశ్వరంలో దివంగత మదర్‌థెరిసా 107వ జయంతి వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం బనానా ల్యాండ్, ఎంఎన్ఎస్ చారిటబుల్ ట్రస్టు, స్నేహ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సుంకర రాంబాబుతో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఊర నాని, కోశాధికారి జ్యోతుల నాగసత్యశ్రీనివాస్, ఎన్ఎంఎస్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ మూది నారాయణస్వామి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, రీజనల్ నాయకులు బదిరెడ్డి సతీష్ గోవిందుబాబు, కంచుపట్ల కృష్ణ, చందువోల నాగరాజు, స్నేహ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దాడిశెట్టి వీరబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాల్గవ రోజు మదర్‌థెరిసా చిత్రపటానికి వారు నివాళులర్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆర్థిక సహకారంతో స్కూల్, విద్యార్థి ఫొటోలతో చేయించిన ప్రత్యేక గుర్తింపు బ్యాడ్జీలను 1050 మంది విద్యార్థులకు బహూకరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ బదిరెడ్డి వెంకన్నబాబు, హెచ్‌ఎం సత్యనారాయణ, అడపా దుర్గారావు, కోరాడ రాజు, ఎస్.వెంకటేశ్వరరావు తదితర ట్రస్టు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.





ప్రత్తిపాడులో పోలీసుల బందోబస్తు. పక్క చిత్రంలో వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

కొనసాగుతున్న పోలీసు బందోబస్తు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో మంగళవారం కూడా పోలీసు బందోబస్తు కొనసాగింది. అంబేద్కర్ కళామందిర్, అల్లూరి, ఫారెస్ట్ చెక్‌పోస్టు, సంతోషిమాత ఆలయం సెంటర్ల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీలు జరిపారు.

ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

రౌతులపూడి: గ్రామాల్లో ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలని అడిషనల్ ప్రాజెక్టు అధికారి శ్యామల కోరారు. రౌతులపూడి పద్మనాభ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. 2015-16 సంవత్సరంగాను ఉపాధి హామీ పథకంలో 4కోట్లు 76లక్షల 63వేల 197 రూపాయలు ఖర్చు చేశారు. పంచాయతీ రాజ్‌లు 19 రకాల పనులకు 2కోట్లు 24లక్షలు 98 వేలు ఖర్చు చేశారు. అటవీశాఖ ద్వారా 4లక్షలు ఖర్చు చేయగా వీటిపై సామాజిక తనిఖీ నిర్వహించారు. గ్రామాలు వారీగా పనులు తీరు ఖర్చులపై సమీక్షించారు. బంగారయ్యపేట ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎస్ఆర్‌డీఎస్ రూల్స్ ప్రకారం సస్పెండ్ చేసే అవకాశాలు ఉండగా టెక్నికల్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎన్ఎన్ పట్నంలో బినామీ పనులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 13,000 వరకు జరిమానా విధించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎం.శ్రీను, రాధాకృష్ణకుమారి, ఎంపీడీవో యిటంశెట్టి సూర్యభాస్కరరావు, జడ్పీటీసీ చెన్నాడ సత్తిబాబు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న ఏపీడీ శ్యామల తదితరులు

'సర్వే సద్వినియోగం చేసుకోవాలి'

కిర్లంపూడి: ప్రభుత్వ ప్రజాసాధికార సర్వేలో నమోదు చేసుకునేందుకు ఒక నెల గడువు పొడిగించినట్టు తహసీల్దార్ టి.రాజ్‌గోపాల్ తెలిపారు. ఈ నెలరోజుల సర్వేలో ప్రతీ కుటుంబీకుడు నమోదు కావాలన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్ స్టేడియంలో అక్టోబర్ 6 నుంచి 17వరకు జరుగుతుందని, వివిధ కేటగిరీల్లో శిక్షణ ఇస్తామని, ఆసక్తిగల అభ్యర్థులు ఉచిత శిక్షణకు హాజరుకావాలన్నారు. పదోతరగతి మార్కులిస్టు, ఇంటర్, డిగ్రీ, నేటివిటీ, కమ్యూనిటీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జెరాక్స్‌లు తహసీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు.





విద్యార్థినికి బహుమతి అందిస్తున్న దృశ్యం

'ఆదిత్య'లో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్‌లో మంగళవారం నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను నిర్వహించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో విద్యార్థులు బాలురకు 300 మీటర్లు, బాలికలకు వంద మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. ఆదిత్య చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ ఒలింపిక్స్‌లో స్వర్ణపతాకలు సాధించిన హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ పుట్టినరోజు కావడం వల్ల నేషనల్ స్పోర్ట్స్‌డే ప్రతీ సంవత్సరం 29 ఆగస్టులో జరుపుకుంటామన్నారు. అనంతరం పరుగుపందెంలో విజేతలను జ్ఞాపికలతోపాటు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శరభోజి, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా గణపతి నవరాత్రులు

గండేపల్లి: మండలంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. సాయంత్రం సమయాల్లో గణపతి విగ్రహాల వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. మల్లేపల్లి నీలికుండీపేటలో నెలకొల్పిన గణపతి విగ్రహం వద్ద భజన కార్యక్రమం నిర్వహించారు.



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గోకవరం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ వై.సత్యనారాయణమూర్తి అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మంగళవారం డిపోలో అధికారులు, కార్మికులు పారిశుధ్య చర్యలు చేపట్టారు. డిపో ఆవరణలో ఉన్న ముళ్ళపొదలు, తుప్పలు, చెత్తా, చెదారాలను డిపో మేనేజర్ వై.సత్యనారాయణమూర్తి తదితరులు తొలిగించారు.

ఎకరం పశుగ్రాసానికి రూ.25 వేలు



డాక్టర్ శ్రీనివాస్

గండేపల్లి: ఉపాధిహామీ పథకం ద్వారా పాడి రైతులకు పశుగ్రాసం పెంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని గండేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏకవచకాలు, బహువచకాలు అనే రెండు రకాల గడ్డి పెంపకాలున్నాయని, వీటికి విడివిడిగా ప్రభుత్వం సబ్సిడీ సమకూరుస్తుందన్నారు. ఏడాదికి జొన్న, మొక్కజొన్న పెంపకానికి ప్రభుత్వం ఎకరానికి రూ.8వేలు, బహువచకాలకు రెండేళ్లపాటు సీజీ03, సీజీ 04 ఎకరానికి రూ.64వేలు విడతల వారీగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. పశుగ్రాసం పెంచి కిలోరూపాయి చొప్పున అమ్మడానికి సిద్ధంగా ఉన్న రైతులకు ఎకరానికి రూ.25వేలు సంవత్సరానికి భూమిశిస్తు అందిస్తుం దన్నారు. ఇప్పటికే మల్లేపల్లిలో 4, గండేపల్లి 3, ఉప్పలపాడు 3, ఎన్టీరాజాపురం 2, రామయ్యమ్మపాలెం లో ఒక చోట పశుగ్రాసం పెంచుతున్నారన్నారు. పశుగ్రాసం పెంచాలనుకున్న రైతులు 1బి పుస్తకం, ఆధార్, జాబ్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ పశువుల ఆసుపత్రిలో అందించాలన్నారు. మరిన్ని వివరాలకు 87909 96816 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశా న్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

ఘనంగా గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి





జగ్గంపేట డిగ్రీ కాలేజీలో గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం, ఆదిత్యలో

జగ్గంపేట/గండేపల్లి/కిర్లంపూడి: వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సందర్భంగా మంగళవారం తెలుగుభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడు జాడ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వి.వెంకటాచార్యులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిడుగు జీవిత విశేషాలు, తెలుగు భాషకు చేసిన సేవను విద్యార్థులకు రాజేశ్వరరావు వివరించారు. తెలుగు భాష గొప్పతనం గురించి చిత్రపటాలు, చార్ట్‌ల రూపంలో విద్యార్థులకు తెలిపారు. వీటిలో తెలుగుతల్లి స్టాంపు, తెలుగు నాణెం, తెలుగు శాసనాలు, తెలుగు లిపి పరిణామక్రమం, తెలుగు అంకెలు, చిత్రకవిత్వం, బంధకవిత్వం గురించి వివరాలు, కంప్యూటర్ పరిభాషకు సంబంధించి తెలుగు పేర్లను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమం లో అధ్యాపకులు షేక్‌మదీనా, బాలరాజు, జనార్దనరావు, శ్రీనివాసరావు, పద్మ శేఖర్, విద్యార్థులు మాట్లాడారు. స్వామి వివేకానందలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఒమ్మి రఘురామ్, హెచ్‌ఎం విద్యాలక్ష్మి గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యాసరచన, వక్తృత్వ, పద్యపఠన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆదిత్య వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాళ్లు డాక్టర్ టికె రామకృష్ణ, ప్రొఫెసర్ ఆదిరెడ్డి రమేష్, గ్రంథాలయ అధికారి కె.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కిర్లంపూడిలోని కొక్కొండ రామశేషగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పి.రామలక్ష్మణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరసింహమూర్తి, శివశంకర్ స్వామి తదితరులున్నారు.



కిర్లంపూడిలో



టీకాలు వేస్తున్న ఏడీ సత్యనారాయణ

బొర్రప్పాలెంలో పశువైద్య శిబిరం

గండేపల్లి: మండలంలోని బొర్రంప్పాలెంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి ఏడీ సత్యనారాయణ హాజరయ్యారు. సుమారు 170 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి గాలికుంటు వ్యాధులు రాకుండా టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. వచ్చేనెల 15 వరకు ప్రతీ గ్రామంలో పశువులకు ఉచిత వైద్యమందిస్తామని పశువైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.



షీ టీమ్ విధులను వివరిస్తున్న అధికారులు

మహిళల పరిరక్షణకు షీ టీమ్

గోకవరం: మహిళల పరిరక్షణ కోసమే ప్రభుత్వం షీ టీమ్‌ను ఏర్పాటు చేసినట్టు ఆశాఖ అధికారి నాగరత్నం తెలిపారు. షీ టీమ్ విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు మంగళవారం రాజా పబ్లిక్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీఎస్ఆర్, దాసరి తమ్మన్నదొర కాలేజ్‌లలోని విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థులు, మహిళలకు ప్రత్యేక భద్రత కల్పించేందుకు తమ శాఖ పని చేస్తుందన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసికొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో షీటీమ్ ఇన్‌చార్జి రషీదా, రాజా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.రమా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోస్తారు వర్షం

జగ్గంపేట/కిర్లంపూడి: జగ్గంపేట, కిర్లంపూడి మండల గ్రామాల్లో మంగళవారం మోస్తారు వర్షం కురిసింది. ఉదయం ఆకాశం మేఘావృతం చిరు జల్లులు కురిశాయి. కొద్ది కొద్దిగా విరామమిస్తూ చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారాయి.

• సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్-1	జయ జానకి నాయక
స్క్రీన్-2	వివేకం
రాజవేణి	వీఐపీ 2
కృష్ణవేణి	నేనే రాజు నేనే మంత్రి
వెంకటరత్నం	మన్మథయుద్ధం
శ్రీ నాగేశ్వరా	అర్జున్‌రెడ్డి

టీడీపీ నాయకులకు 'వైసీపీ' సవాల్

గోకవరం: నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ విజయం సాధిస్తే అదేదో తామే గెలిచినట్టు నియోజకవర్గంలో కొందరు నాయకులు సంబరాలు చేసుకోవడం సిగ్గు చేటని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ అన్నారు. గోకవరంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో వైసీపీ నుంచి పోటీచేసి గెలుపొంది ఇపుడు పార్టీ ఫిరాయించిన నాయకులు తమ పదవులకు రాజీనామా చేసి గెలుపొందాలని సవాల్ విసిరారు. ఉపఎన్నికలో నెగ్గిన మాత్రాన ప్రభుత్వం పనితీరు బాగుందని ప్రజలు ఎక్కడా విశ్వసించలేదన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన ఉప ఎన్నికలో టీడీపీకి 17 స్థానాలలో డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. నంద్యాలలో అధికార దుర్వినియోగం, డబ్బు వెదజల్లి, ఓటర్లను భయ భ్రాంతులకు గురి చేయడం వల్లే టీడీపీ విజయం సాధించందని విమర్శించారు. విలువలకు కట్టుబడి ప్రజల పక్షాన పోరాడే పార్టీ వైసీపీ అని, రాబోయే రోజుల్లో జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యకం చేసారు. సమావేశంలో వైసీపీ నాయకులు ముత్యం నాని, కర్రి సూరారెడ్డి, ఉంగరాల ఆదివిష్ణు, బదిరెడ్డి రెడ్డయ్య, పల్లెల రామకృష్ణ, మైపాల పండు, బొర్రా రాజేష్, తుమ్మల వంశీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసీపీ నాయకులు →





తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్లు, బయోకెమిస్ట్లు, ఎపిడెమియోలజిస్ట్లు, న్యూరో సైంటిస్ట్లలను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్




డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో
డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?
రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి

పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీతిఅవి ▶ ....
4. నంవమార్త ▶ ....

సమాధానాలు

చెప్పగలరా? : జాతీయం
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

బాక్సులు భద్రం

● ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ● కాకినాడ ఎన్నికలపై నంద్యాల ప్రభావం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. టీడీపీ, వైసీపీ, బీజేపీ, వైసీపీ కార్యకర్తల మధ్య స్వల్ప వివాదాలు మినహా చెప్పుకోదగ్గ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పకడ్బందీగా వ్యవహరించారు. ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైనా, మెజార్టీ పోలింగ్ కేంద్రాలు 8గంటల వరకు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఉదయం చిరుజల్లులు కురవడంతో ఓటర్లు బయటకురాలేదు. 8గంటలకు వర్షం పూర్తిగా తగ్గడంతో ఓటర్లు బారులు తీరారు. అయితే రాజకీయ పార్టీలు ఊహించినంత పోలింగ్ నమోదు కాలేదు. టీడీపీ, వైసీపీ, బీజేపీలు ఎన్నికల ప్రచారంపై చూపిన శ్రద్ధ పెట్టకపోయినా గతంతో పోలిస్తే పోలింగ్ పర్సెంటేజీ కాస్త పెరిగింది. 64.78 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 1,48,598 ఓట్లు పోలయ్యాయి. 2005 కార్పొరేషన్ ఎన్నికలలో 57.76 మాత్రమే నమోదయ్యాయి. 2014 అసెంబ్లీ ఎన్నికలలో కాకినాడ సిటీ పరిధిలో 67.05 శాతం, కాకినాడ రూరల్ సెగ్మెంట్లో 74.55 శాతం ఓట్లు నమోదయ్యాయి. దాంతో పోలిస్తే ఇప్పుడు పర్సెంటేజీ తగ్గినట్టయ్యింది. సెప్టెంబరు 1వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి ఈవీఎంలను తెరుస్తారు. 10 గంటలకల్లా దాదాపు ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక కోసం నోటిఫికేషన్ ఇస్తారు. గతంలో 2005లో కాకినాడ కార్పొరేషన్‌కి తొలిసారిగా జరిగిన ఎన్నికలలో 50 డివిజన్లకు గానూ, 30 అప్పటి అధికార పార్టీ కాంగ్రెస్‌కి, ఒకటి సీపీఎం, నాలుగు చోట్ల స్వతంత్రులు గెలుపొందగా.. టీడీపీ 15 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ ఎన్నికలలో 57.76 శాతం పోలింగ్ నమోదైంది. మేయర్‌గా కె సరోజ ఎన్నికయ్యారు. 2005 నుంచి 2010 వరకు మొదటి పాలకవర్గం పాలన కొనసాగింది. తర్వాత ఈ ఏడేళ్ల ప్రత్యేక అధికారుల పాలన సాగింది. హైకోర్టు ఆదేశాలతో ఎట్టకేలకు కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించారు.

పందాలు జోరు..

నంద్యాల ఉప ఎన్నికలలో పందాలు కాసిన పందెం రాయుళ్లు కాకినాడకు షిఫ్టయ్యారు. నిన్నటి దాకా టీడీపీ, వైసీపీ నేతలతో నిండిపోయిన హోటళ్లు ఇప్పుడు పందెంరాయుళ్లతో నిండిపోయాయి. భీమవరం, అనపర్తి, రావులపాలెం ఏరియాలతోపాటు.. రాయలసీమ ప్రాంతాల నుంచి కూడా పందెంరాయుళ్లు కాకినాడ తరలివచ్చారు. నంద్యాల గెలుపు ఊపుతో.. కాకినాడ కార్పొరేషన్‌లో టీడీపీ, బీజేపీ కూటమి 30 నుంచి 35 డివిజన్లలో గెలుపొందుతారని పందాలు సాగుతున్నాయి. భీమవరానికి చెందిన ఓ వ్యాపారి టీడీపీ 32, బీజేపీ అభ్యర్థులు రెండు స్థానాలలో గెలుస్తారని రూ.20 లక్షలు బెట్టింగ్ కట్టినట్టు సమాచారం. అనపర్తికి చెందిన ఒక ఫైనాన్స్ వ్యాపారి వైసీపీ 20 డివిజన్లలో గెలుపొందుతుందని రూ.5లక్షలు పందెం వేసినట్టు చెబుతున్నారు.

ఓట్లు గల్లంతు..

చాలా డివిజన్లలో ఓట్లు గల్లంతయ్యాయి. 39వ డివిజన్‌లో ఓటువేయడానికి వచ్చిన మాజీ మేయర్ సరోజ ఓటు జాబితాలో లేకపోవడంతో ఆమె వెనుదిరిగి వెళ్లిపోయారు. దాదాపు అన్ని వార్డులలోనూ వందల కొద్దీ ఓట్లు గల్లంతయ్యాయి. మూడు నెలల కిందట జరిగిన సామాజిక సర్వే సందర్భంగా ఇళ్లవద్ద అందుబాటులో లేని ఓట్లు తొలగించినట్టు చెప్తున్నారు. అంతే కాకుండా ఓటు హక్కు ఉన్నా.. వార్డు మారిపోవడం వంటి సమస్యలతో వందలాదిమంది ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారు.కార్పొరేషన్ పంపిణీ చేయాల్సిన ఓటరు స్లిప్‌లు అందకకొంతమంది ఓటు వేయలేకపోయారు.

నంద్యాల ఎఫెక్ట్‌తో టీడీపీకి విజయావకాశాలు

నంద్యాల ఉపఎన్నికలలో టీడీపీకి అఖండ మెజార్టీ దక్కడంతో ఆ ప్రభావం కాకినాడ ఎన్నికలపైనా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అప్పటికే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో టీడీపీకి సానుకూలత ఉన్నట్టు ప్రచారం సాగింది. నంద్యాల గెలుపు దీనికి తోడవ్వడంతో విజయావకాశాలు మెరుగయ్యాయి. 32 స్థానాలలో టీడీపీ, నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు గెలుస్తారని ఆ కూటమి నేతలు అంచనావేస్తున్నారు. అయితే కొంతమంది విశ్లేషకులు మాత్రం.. టీడీపీకి 28, బీజేపీకి రెండు స్థానాలు, ఇండిపెండెంట్లకు రెండు, వైసీపీకి 18 స్థానాలు దక్కుతాయని అంచనా వేస్తున్నారు. వైసీపీ నేతలు మాత్రం 20కంటే ఎక్కువ గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

17చోట్ల పోటీచేసిన కాంగ్రెస్, రెండు స్థానాలలో పోటీచేసిన సీపీఐ, ఒకచోట పోటీచేసిన సీపీఎం, బీఎస్పీ మూడు స్థానాలలోనూ పోటీచేసినా ఆయా పార్టీల ప్రభావం పెద్దగా లేకపోవచ్చు. అయితే కాంగ్రెస్ పోటీలో ఉన్న మూడు డివిజన్లలో మాత్రం 5 నుంచి 8శాతం ఓట్లు దక్కించుకుంటారని భావిస్తున్నారు.

కాకినాడ పోలింగ్‌లో స్వల్ప ఘర్షణ

బీజేపీ, వైసీపీ నేతల మధ్య తోపులాట

కాకినాడ (ఆంధ్రజ్యోతి): కాకినాడ కార్పొరేషన్ పోలింగ్‌లో 9వ డివిజన్‌లో బీజేపీ, వైసీపీ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ చెలరేగింది. వైసీపీ వాళ్లు ఓటర్లకు డబ్బు పంచుతున్నారంటూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇదే సమయంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తనిఖీ చేసిన వారి వద్ద పోలింగ్ స్లిప్‌లు మాత్రమే దొరికాయి. మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలు బీజేపీ కార్యకర్తలతో ఘర్షణకు దిగారు. ఈ సమయంలో బీజేపీ అభ్యర్థి మాలకొండయ్యను వైసీపీ కార్యకర్తలు తోశారు. విషయం తెలుసుకున్న బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు సంఘటనా స్థలానికి చేరుకుని వైసీపీ అభ్యర్థి కంపర రమేష్‌తో వాగ్వివాదానికి దిగారు. పోలీసులు జోక్యం చేసుకుని లాఠీచార్జీ చేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. గొడవలకు కారణమైన ఇరువర్గాలకు చెందిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలింగ్ అనంతరం వదిలిపెట్టారు.

ఉరకలేస్తున్న గోదారి

రాజమహేంద్రవరం (ఆంధ్రజ్యోతి)/ధవళేశ్వరం: మళ్లీ గోదావరికి వరద తగిలింది. దీంతో భద్రాచలంలో కూడా నీటిమట్టం పెరుగుతుంది. మంగళవారం సాయంకాలం 6గంటలకు వివిధ ప్రాంతాలలో తీసిన గోదావరి నీటిమట్టం వివరాలు ఇవి. కాళేశ్వరం వద్ద 5 మీటర్లు నీటిమట్టం ఉంది. పేరూరు వద్ద 7.180 మీటర్లు నీటిమట్టం. ఇక్కడ ఇంకా పెరుగుతుంది. దుమ్ముగూడెం వద్ద గోదావరి నీటిమట్టం 6.960 మీటర్లు, భద్రాచలం వద్ద 20.20 అడుగులు, కేవీ ఎంపల్లి వద్ద 8.600 మీటర్లు, కుంట వద్ద 9.870 మీటర్లు నమోదయ్యాయి. కొయిడా నీటిమట్టం 11.160 మీటర్లు.పోలవరం వద్ద 7.700 మీటర్లు, రాజమహేంద్రవరం వద్ద 13.860 మీటర్లుగా నీటిమట్టం నమోదైంది. పైనుంచి బాగా వరద నీరురావడంతో నీటిమట్టం పెరుగుతుంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రస్తుతం నీటిమట్టం 10 అడుగులుగా ఉంది. బ్యారేజీ గేట్లు ఎత్తేసి 1 లక్షా 84వేల 122 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని సముద్రంలోకి వదిలేస్తున్నారు. డెల్టా కాలువలకు 10వేల 900క్యూసెక్కులునీరు విడుదలచేస్తున్నారు. ఇక జిల్లాలో ఏజెన్సీప్రాంతంలో వర్షం బాగా కురవడంతో వాగులు పొంగాయి. దేవీపట్నంలో ఓ మట్టి వంతెన కొట్టుకుపోయింది. వరి పొలాల్లోకి నీరు చేరింది. ఏజెన్సీలో కొన్నిచోట్ల రాకపోకలకు రెండు రోజులుగా ఇబ్బంది ఏర్పడింది.

త్వరలో కార్పొరేట్ 'మధ్యాహ్న భోజనం'

(ఒకటవ పేజీ తరువాయి)

పాఠశాలల్లో ప్రస్తుతం మధ్యాహ్నభోజన పథకాన్ని అమలుచేస్తున్న ఇంప్లిమెంట్ ఏజెన్సీల నిర్వాహకుల ఉపాధికి గండిపడుతోంది. క్లస్టర్ పరిధిలోని పాఠశాలలకు పౌష్టికాహారాన్ని సరఫరాచేసే ఏజెన్సీలకోసం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇప్పటికే టెండరు నోటిఫికేషన్ జారీచేశారు.

సెంట్రలైజ్డ్ క్లస్టర్ కిచెన్ ఏర్పాటు

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సంయుక్త ఆర్థికసాయంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుతోపాటు పౌష్టికాహారాన్ని అందించి ఉన్నత విద్యాబుద్ధులు నేర్పే లక్ష్యంతో మధ్యాహ్నభోజన పథకాన్ని గత కొన్ని సంవత్సరాలుగా అమలుచేస్తున్నారు. హైస్కూల్స్, పాఠశాలల్లో డ్వాక్రాసంఘాలకు ఈ భోజన పథకం బాధ్యతలు అప్పగించి నిర్వహిస్తున్నారు. ఇందుకోసం స్కూళ్లలో వంటషెడ్లు, ఇతర పరికరాల ఏర్పాటుతోపాటు మంచినీటి వసతులను కూడా నిర్మాణానికి సర్వశిక్షాభియాన్ పథకం ద్వారా కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. ప్రభుత్వం ఇంప్లిమెంట్ ఏజెన్సీలకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నప్పటికీ పథకాన్ని ఏజెన్సీ నిర్వాహకులు సక్రమంగానే కొనసాగిస్తున్నారు. అయితే కచ్చితంగా గ్యాస్‌పైనే వంటలుచేసి పెట్టాలనే నిబంధనతోపాటు ఇతర నిబంధనలు విధించడంతో ఇంప్లిమెంట్ ఏజెన్సీలకు ఆర్థిక సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఈనేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఓ ప్రణాళికకు రూపకల్పన చేసింది. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో తీవ్ర తర్జనభర్జనల అనంతరం రాష్ట్రంలో సెంట్రలైజ్డ్ క్లస్టర్ కిచెన్ స్థాపన ద్వారా ఆయా జిల్లాల పరిధిలో విద్యార్థులకు భోజన వసతి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల పరిధిలో 19,794 పాఠశాలల్లో 15.41 లక్షల మంది విద్యార్థులకు సెంట్రలైజ్డ్ క్లస్టర్ కిచెన్ స్థాపన ద్వారా మధ్యాహ్నభోజన పథకాన్ని అందించే ఏజెన్సీలను ఎంపిక చేసేందుకు కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఒక ప్రకటన జారీచేసింది. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు, ఏజెన్సీలు, ట్రస్టులు, ఇనిస్టిట్యూషన్స్, ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్లు వంటి వాటిని ఎంపిక చేసి మధ్యాహ్నభోజన పథకం అమలుబాధ్యతను అప్పగించనున్నారు.

1.39 లక్షల విద్యార్థులకు మధ్యాహ్నభోజనం

దీనిలో భాగంగా జిల్లాలో ఉన్న 1249 పాఠశాలలకు సంబంధించి 1.39 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని అమలుచేయనున్నారు. ఇందుకోసం జిల్లాను ఆరు క్లస్టర్లుగా విభజించారు. క్లస్టర్ పరిధిలోని 15 కి.మీ. దూరంలో ఉండే పాఠశాలలు అన్నిటికీ ఎంపిక చేయబడ్డ ఏజెన్సీల ద్వారా విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని అమలుచేయడానికి ప్రణాళిక సిద్ధంచేశారు. జిల్లాలో ఆరు క్లస్టర్ల ద్వారా ఈవిధానం అమలుకానుంది. కత్తిపూడి క్లస్టరు పరిధిలో 157 స్కూళ్లలో 19,690 మంది విద్యార్థులకు, దోసకాయలపల్లి క్లస్టరు పరిధిలోని 144 పాఠశాలలకు చెందిన 19,551 మంది విద్యార్థులకు, చిత్రాడ క్లస్టర్ పరిధిలో 263 స్కూళ్లకు చెందిన 34,640మంది విద్యార్థులకు, కాట్రావులపల్లి క్లస్టర్ పరిధిలో 176 పాఠశాలలకు చెందిన 23,279మంది విద్యార్థులకు ఈసదుపాయం ద్వారా భోజనం అందిస్తారు. అదేవిధంగా మండపేట క్లస్టర్ పరిధిలో 186 స్కూళ్ల పరిధిలో 21,387 మంది విద్యార్థులు, అనాతవరం క్లస్టర్ పరిధిలో 323 పాఠశాలలకు చెందిన 20,988 మంది విద్యార్థులు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా మధ్యాహ్నభోజన పథకాన్ని అమలుచేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధంచేసింది. వచ్చేనెల మొదటివారంలో ఎంపిక చేయబడిన ఏజెన్సీలకు ఈ బాధ్యతలను అప్పగించనున్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలలో అధికారులతో పర్యవేక్షణ కమిటీలను కూడా ఎంపికచేశారు. అయితే ప్రస్తుతం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో అమలులో ఉన్న ఇంప్లిమెంట్ ఏజెన్సీలను అతి త్వరలోనే రద్దుచేయనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏజెన్సీలకు లక్షలాది రూపాయల మేర బకాయిలను చెల్లించాల్సివుంది. తమ పరిస్థితి ఏమిటంటూ ఏజెన్సీ నిర్వాహకులు ఆందోళనలకు దిగనున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఏజెన్సీలో కుండపోత

● కొట్టుకుపోయిన వంతెన
● రాకపోకలకు ఇబ్బందులు


కొట్టుకుపోయిన వాగు వంతెన
నీట మునిగిన రహదారి

దేవీపట్నం: కుండపోత వర్షంతో మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, వాగులు పొంగి పొర్లాయి. ప్రధాన రహదారి అయిన దేవీపట్నం-రంపచోడవరం రోడ్డుపై తొయ్యేరు వద్ద బాపనమ్మ వాగు పొంగి పొర్లడంతో నీరు రోడ్డుపైకి వచ్చింది. ఈ మార్గంలో వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వెలగపల్లి వద్ద కొర్రిగడ్డ కాలువ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రంపచోడవరం-దేవీపట్నం మధ్య తిరిగే ఆర్టీసీ బస్సు నిలిచిపోయింది. ఇందుకూరుపేట వద్ద ఈనుకొండ వాగు ఉధృతంగా ప్రహించడంతో గోకవరం-పోశమ్మగండి మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గండి మీద గిరిజన గూడెంలో కొండవాగులు పొంగిపొర్లాయి. అక్కడక్కడా జనజీవనం స్తంభించింది. రంపచోడవరం, గోకవరంలో ఉంటూ మండలంలో వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు విధులకు హాజరుకాలేకపోయారు.

సీతపల్లి వాగు ఉధృతి

కొట్టుకుపోయిన వంతెన

కుండపోతగా కురిసిన వర్షానికి కొండల్లో వాగులన్నీ పొంగిపొర్లడంతో గోదావరిలో కలసే సీతపల్లి వాగు దండంగి వద్ద ఉధృతంగా ప్రవహించింది. వాగు ఉధృతికి వంతెన కొట్టుకుపోయింది. గతంలో ఎస్పీ రవిప్రకాష్ ఇచ్చిన హామీ మేరకు ఇటీవల దేవీపట్నం స్టేషన్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో దీనిని నిర్మించారు. వర్షాకాలంలో వాగు కష్టాలు తీరాయని జనం సంతోషిస్తున్న సమయంలో సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా కుండ పోత వర్షం కారణంగా పెద్ద పెద్ద చెట్లు కొట్టుకువచ్చాయి. దీంతో వంతెన కొట్టుకు పోయింది.

ఎన్నికల సంగతులు

మాజీ మేయర్ సరోజ ఓటు గల్లంతు

జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు



గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): కాకినాడ నగరపాలక సంస్థ తొలి మేయర్ పూసలపల్లి సరోజ మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారు. జాతీయ ఎన్నికల కమిషన్ ఎంపిక చేసిన ఓటరు కార్డును తీసుకుని 39వ డివిజన్‌లోని పోలింగ్ కేంద్రానికి చేరుకోగా అక్కడ సిబ్బంది ఓటర్ల లిస్టులో పేరు లేదని చెప్పారు. దీంతో ఆమె నిరాశతో వెనుదిరిగారు.

ఓటు లేకపోవడం నిరాశ కలిగించింది : సరోజ

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నాను. ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు వేయడానికి వస్తే ఓటు లేదని చెప్పడం బాధగా అనిపించింది. భర్త, అత్తమామలు, ఆడపడుచులు అందరి ఓట్లు ఉండగా నా ఓటు లేకపోవడం ఏమిటి. దీనిపై జేసీ మల్లికార్జునకు ఫిర్యాదు చేశా..




కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించేందుకు ఇతర ప్రాంతాల నుంచి కూడా నాయకులు వచ్చారు. పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత పోలింగ్ సరళిని ఆసక్తిగా గమనించారు. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తన సొంత డివిజన్‌లో ఓటు వేశారు.


అమ్మా ఓటేశావా?
కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా మంగళవారం పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఓటర్లను పలకరించి ఏర్పాట్లపై ఆరా తీశారు.

అయినవిల్లి వినాయకుడికి

పంచ హారతులు

● ఆలయానికి తరలివచ్చిన భక్తులు
● ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



అయినవిల్లి: వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా అయినవిల్లి సిద్ధి వినాయక ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. స్వామివారికి మంగళవారం పంచహారతులు ఇచ్చారు. ఉదయం నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు క్యూకట్టారు. క్యూలతో పాటు అభిషేక మండపాలు కిక్కిరిశాయి. కాకినాడ బీవీఎస్ శర్మ శిష్య బృందం వేణుగానం, అన్నమయ్య సంకీర్తనల కార్యక్రమం నిర్వహించారు.శ్రీలక్ష్మీవల్లభ భజన మండలి అన్నమయ్య ప్రాజెక్టు అమలాపురం ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో కోలాటం నిర్వహించారు. అమలాపురం గణపతి గ్రూప్స్ అధినేత మద్దూరి నాగేశ్వరరావు, మద్దూరి రాజు ఆధ్వర్యంలో 1800 అన్నమయ్య డ్రైఫ్రూట్ లడ్డూలను భక్తులకు అందించారు. రాజమహేంద్రవరానికి చెందిన ధర ణీప్రగడ సత్యమూర్తి అన్నప్రసాద ట్రస్టుకు రూ.10,116 విరాళంగా అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.


శ్రీలక్ష్మీవల్లభ భజన మండలి అన్నమయ్య ప్రాజెక్టు అమలాపురం ఆధ్వర్యంలో కోలాటం

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


నివాళులర్పిస్తున్న పలువురు క్రీడా రంగ ప్రముఖులు

కాకినాడ స్పోర్ట్స్: హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా క్రీడా మండలి, ధ్యాన్‌చంద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఒలింపిక్ సంఘ ం అధ్యక్షుడు చంద్రు గోవిందరాజులు మాట్లాడుతూ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. ఆటల పట్ల అంకితభావం, నిరంతర సాధనతో ధ్యాన్‌చంద్ మేటి క్రీడాకారుడిగా ఎదిగాడన్నారు. క్రీడాస్ఫూర్తి అలవర్చుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవకు గుర్తుగా ప్రతిఏటా ఆయన జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. డీఎస్‌డీవో సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం ఇన్‌చార్జి కార్యదర్శి రవిరాజు, ధ్యాన్‌చంద్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ కె.స్వర్జన్‌రాజు, టీవీఎస్ రంగారావు, జిమ్నాస్టిక్స్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామరాజు, డీఎస్ఏ కోచ్‌లు సతీష్‌కుమార్, రాజు, నాగేంద్ర, శేషగిరి, రుద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ఉప్పలగుప్తం: పదో తరగతి, ఆపైన చదివిన 19-28 సంవత్సరాల గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఇంగ్లీష్, కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ ఏర్పాటు చేసినట్టు వెలుగు ఏపీఎం ఈ.సత్యనారాయణ తెలిపారు. ఈనెల 30వ తేదీనుంచి కొత్త బ్యాచ్‌లు ప్రారంభిస్తామన్నారు. అమలాపురం బాలయోగి ఘాట్ వద్ద టీటీడీసీలో శిక్షణ ఉంటుందన్నారు.

శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్టు తెలిపారు. వివరాలకు సెల్ 8897609221ను సంప్రదించాలన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

వివిధ పాఠశాలల్లో వేడుకలు



ఏఎస్ఎన్ కళాశాలలో పీఆర్ఎల్ స్వామికి సత్కారం

అమలాపురం టౌన్/రూరల్: గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని మంగళవారం పలు పాఠశాలల్లో తెలుగుభాషా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అమలాపురం మోబర్లీపేటలోని తులిప్స్ పబ్లిక్ స్కూల్‌లో డైరెక్టర్ నెల్లి రమేష్, ప్రిన్సిపాల్ నెల్లి సబిత ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం జరిగింది. తెలుగుభాష ఔన్నత్యాన్ని ఉపాధ్యాయులు సుజాత, గౌతమి వివరించారు. పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థి కూచిభొట్ల కృష్ణసీతాభీమశంకర్ భాగవతం, వివిధ శతకాలతోపాటు మహాభారతం, శ్రీశ్రీ మహాప్రస్థానం నుంచి 40 పద్యాలను ఆలపించిన తీరు అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఎస్.వింధ్య, పి.పవన్‌కుమార్ పద్యాల్లోని సొగసులను వివరిస్తూ పద్యపఠనం చేశారు. అనంతరం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అమలాపురం ఏఎస్ఎన్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవం జరిగింది. కలైమామణి పీఆర్ఎల్ స్వామి తెలుగుభాషలోని పరిమళాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పీఆర్ఎల్ స్వామిని కళాశాల తరపున సత్కరించారు. పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మంగళంపల్లి అరుణకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈదరపల్లిలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు నిర్వహించారు. తెలుగుభాష చరిత్ర, విశిష్టత అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలుగుభాష ఔన్నత్యాన్ని తెలియపరుస్తూ చేసిన ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. పలు పోటీల్లో విజేతలకు అకడమిక్ డైరెక్టర్ పీఎస్‌వీ చలపతిరావు బహుమతులు అందజేశారు. తాండవపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కేకేవీ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. గిడుగు రామ్మూర్తిపంతులు చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుభాష ఔన్నత్యం కోసం గిడుగు చేసిన సేవలను ఉపాధ్యాయుడు వి.ఏడుకొండలు విద్యార్థులకు వివరించారు. అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

తెలుగులో మాట్లాడడం ఓ బాధ్యత



శతావధాని ఆకెళ్ల బాలభానును సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

ఉప్పలగుప్తం: తెలుగులో మాట్లాడటం బాధ్యతగా గుర్తించాలని తెలుగు పండితులు సూచించారు. కమ్మని తెలుగులో అమ్మప్రేమ దాగి ఉందన్నారు. తెలుగును నిర్లక్ష్యం చేస్తే అమ్మప్రేమకు దూరమైనట్టేనని వ్యాఖ్యానించారు. భీమనపల్లి శ్రీమతి శిరంగు రంగనాయకమ్మ జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొన్న తెలుగుపండితులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తెలుగుభాష గొప్పదనంపై మాట్లాడారు. అనంతరం శతావధాని శ్రీమతి ఆకెళ్ల బాలభాను ఆధ్వర్యంలో అవధాన ప్రక్రియ నిర్వహించారు. శతకకవి జొన్నలగడ్డశ్రీనివాసరావు ఆసువు అందరినీ ఆకట్టుకుంది. మండలీక ఆదినారాయణ అప్రస్తుత ప్రసంగం ద్వారా సాహిత్యాభిమానులకు వినోదం కలిగించారు. శతకకవి గొలకోటి శ్రీనివాస్ ఇచ్చిన సమస్యలతో అవధానం రసవత్తరంగా సాగింది. అవధాన కార్యక్రమంలో కేవీ ప్రభాకరశర్మ, తోపెల్ల రామలక్ష్మి, పీసపాటి కృష్ణమూర్తి, బి.మంగాదేవి, తోపెల్ల ప్రభాకరం పాల్గొన్నారు. పాఠశాల రాజపత్ర ప్రధానోపాధ్యాయుడు సత్తి సత్యకృష్ణ ఆధ్వర్యంలో శతావధాని ఆకెళ్ల బాలభానును, ఇతర పండితులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల మహారాజ పోషకులు, డీసీసీబీ మాజీ చైర్మన్ శిరంగు కుక్కుటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఎంపీపీ శిరంగురాజా, సర్పంచ్ ఆకేటి అనంతలక్ష్మీబాబులు, ఎంపీటీసీ సభ్యురాలు జంపన పావని, సొసైటీ చైర్మన్ శిరంగు సత్తిరాజు, ఎస్ఎంసీ చైర్మన్ ఆకేటి వెంకట్రావు, ఎంఈవో ఆకుల మంగపతిరావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చీకట్ల సత్తిబాబు, చీకట్ల నాని పాల్గొన్నారు.

సపక్‌తక్రా సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక



అమలాపురంటౌన్: రాష్ట్ర స్థాయిలో జరిగిన సపక్‌తక్రా క్రీడాకారుల ఎంపికల్లో అమలాపురం విత్తనాల వారి కాల్వగట్టుకు చెందిన కేతా సతీష్ అద్భుత ప్రతిభ కనబర్చి సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైనట్టు జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రంబాల చిట్టిబాబు, మునగాల మన్యం తెలిపారు. ఏపీ సపక్‌తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి సెప్టెంబరు 1 వరకు అమరావతిలో జరిగే దక్షిణ భారత అంతర్ రాష్ట్రాల సపక్‌తక్రా చాంపియన్‌షిప్ పోటీలకు సతీష్ రాష్ట్రజట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు చెప్పారు. కోచ్ యాండ్ర గౌతమ్ అభినందనలు తెలిపారు.

1800 మందికి ప్రసాద వితరణ



ప్రసాద వితరణలో పాల్గొన్న దాతలు

అమలాపురంటౌన్: పట్టణానికి చెందిన గణపతి గ్రూప్స్ అధినేత మద్దూరి నాగేశ్వరరావు, మద్దూరి రాజా ఆధ్వర్యంలో మంగళవారం అయినవిల్లి సిద్ధివినాయక ఆలయం వద్ద భక్తులకు ప్రసాద వితరణ చేశారు. గణపతి స్వీట్స్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారుచేయించిన అన్నమయ్య డ్రైఫ్రూట్ లడ్డూలను 1800 మంది భక్తులకు అందించారు. పట్టణంలో గణపతి నవరాత్రులు నిర్వహించే వేదికలైన హైస్కూల్‌సెంటర్, నారాయణపేట, అన్నాబత్తులవారి వీధి, ఈదరపల్లి, చల్లపల్లి తదితర ప్రాంతాల్లోని పది వినాయక పందిళ్లకు గణపతి భారీ లడ్డూలను అందజేశారు. కార్యక్రమంలో నల్లా చిట్టిబాబు, మద్దూరి నాని, నల్లా మల్లిబాబు, కోటిపల్లి శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గోకరకొండ హరిబాబు, నల్లా బుజ్జి, త్సవటపల్లి రాంబాబు, దేవస్థానం చైర్మన్ రావిపాటి సుబ్బరాజు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న రుద్రరాజు

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం పంచాయతీ కామరాజుపేటకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు జొన్నాడ ధర్మయ్య ప్రథమ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ధర్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ అధికార ప్రతినిధి గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల అబ్బాయి, దామిశెట్టి జయ, నిమ్మకాయల నాగేంద్రప్రసాద్, పండు వీరవెంకటసత్యనారాయణ, చిక్కం సూర్యమోహన్, దోనిపాటి విజయలక్ష్మి, గెడ్డం సురేష్‌బాబు, ఆకుల వెంకటరెడ్డినాయుడు, వైసీపీ నాయకులు మోటూరి సాయి, మోటూరి సత్యంకాపు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో విజయాలు



రాఘవేంద్రను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

అల్లవరం: ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి నైపుణ్యం, క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో ఆశయసాధనకు ప్రణాళికాబద్ధంగా చదివి తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలని ఐఏఎస్ అభ్యర్థుల శిక్షకుడు ఆకెళ్ల రాఘవేంద్ర అన్నారు. ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం పెంపుదలపై ఆకెళ్ల ఫౌండేషన్, ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో సక్సెస్‌మంత్ర కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ ధర్మప్రచార పరిషత్ ప్రతినిధి ఓరుగంటి నరసింహయోగి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యస్ఫూర్తిని నింపేందుకు సక్సెస్ మంత్ర దోహదపడుతుందన్నారు. బీవీసీ విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ బోనం వెంకటరాజేష్, వైస్‌చైర్మన్ బోనం కృష్ణసతీష్, ట్రైనర్లు ఎస్.సుధాకర్ కుమార్, లక్ష్మీపురం వేణుగోపాల్, షేక్ అన్వర్, శింగంశెట్టి అభిషేక్, బీఎస్ రామకృష్ణ, మధుకుమార్, డాక్టర్ జి.జెనా, ఎ.ప్రవీన్, జేవీజీ రామారావు, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కైలాస భూమికి ఫ్రీజర్ బాక్స్



ఫ్రీజర్ బాక్సును అందిస్తున్న దృశ్యం

అమలాపురంటౌన్: పీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు, సోదరులు సోమశేఖర్, సత్యానాగసతీష్ తమ తండ్రి గిడుగు సూర్యారావు జ్ఞాపకార్థం అమలాపురం రోటరీ కైలాస భూమికి మంగళవారం ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. రోటరీక్లబ్ ప్రోగ్రాం డైరెక్టర్ కూచిమంచి మల్లపరాజు, అధ్యక్ష, కార్యదర్శులు కూచిమంచి శశిధర్ శ్రీరామ్, డాక్టర్ పీవీఎస్ఎస్‌కే వినాయక్ సమక్షంలో ఫ్రీజర్ బాక్స్‌ను సమర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టపర్తి మురళీకృష్ణ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ, నాయకులు కొత్తూరి శ్రీను, వైవీఎస్ఎస్ఎన్ ప్రసాద్, మాచిరాజు నరసింహారావు, డీవీఎస్ఎస్ఎన్ మూర్తి, కొల్లూరి ప్రసాద్, వరదా మల్లేశ్వరరావు, యేడిద శ్రీను, షహెన్‌షా, అడపా వీరనూకమాచరరావు, తిక్కా ప్రసాద్, కుడుపూడి శ్రీను పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 వివేకం
స్క్రీన్-2 వీఐపీ-2
గణపతి ప్రేమించే పనిలో ఉన్నా..
రమా నేనే రోజు నేనే మంత్రి
శేఖర్ స్క్రీన్-1 అర్జున్‌రెడ్డి
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత లై
వెంకటరామ జయ జానకి నాయక
వెంకటరమణ ఫిదా

'సేంద్రియ' సాగుపై దృష్టి సారించాలి

అమలాపురంరూరల్: ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి రైతులు సేంద్రియ సాగువైపు దృష్టి సారించాలని ఆత్మ చైర్మన్ లింగోలు వెంకన్న(పెదకాపు) పిలుపునిచ్చారు. సేంద్రియ సాగులో పండించిన పంటలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి మార్కెట్ ఉందని ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరోగ్యవంతమైన ఉత్పత్తులపై రైతులు దృష్టిసారించాలన్నారు. అమలాపురం వ్యవసాయశాఖ సహాయ సంచాలకుని కార్యాలయం వద్ద మంగళవారం ఆత్మ పథకం కింద రైతులకు రాయితీలపై వివిధ రకాల పోషకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ కేఏఎస్ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించే విధంగా పోషకాలను అందిస్తున్నామన్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఎన్‌వీవీ సత్యనారాయణ, కె.ధర్మప్రసాద్, వై.శోభ, జి.కుమార్‌బాబు, ఈతకోట నాగేశ్వరరావు, ఆత్మ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ పి.మాధురి, మట్టా నాగేశ్వరరావు, గోకరకొండ వీరేశ్వరరావు, చుట్టుగుళ్ల సత్తిబాబు పాల్గొన్నారు.



రైతులకు పోషకాలు అందిస్తున్న దృశ్యం

నిరుద్యోగ యువతకు శిక్షణ

అమలాపురంరూరల్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-ఈజీఎం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు సీడాప్ రిటైల్ ట్రైనింగ్ ప్రోగ్రాం(ఎస్ఆర్‌టీపీ)లో భాగంగా ఉచిత కంప్యూటర్, ఇంగ్లీష్‌లో శిక్షణ ఇవ్వనున్నట్టు డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్ ఎస్.మల్లిబాబు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా మూడు కేంద్రాల్లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తామన్నారు. పదో తరగతి, ఆపైన చదువుకున్న 18 నుంచి 27 ఏళ్లలోపు యువతకు ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ ఇస్తారని చెప్పారు. శిక్షణకు హాజరయ్యేవారు పదో తరగతి సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్సులు, డ్వాక్రా సంఘాల వివరాలు తీసుకురావాలన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని చెప్పారు. అమలాపురం టీటీడీసీలో ట్రైనర్ సుజాత(8897609221), సామర్లకోట టీటీడీసీలో ట్రైనర్ ప్రసాద్(9491861781), రాజమహేంద్రవరం క్వాయర్ బోర్డులో ట్రైనర్ జీవన్‌కుమార్(9704749704) ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తారు. ప్రతి మండలం నుంచి పది మంది చొప్పున కనీసం శిక్షణకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. శిక్షణకు హాజరయ్యేవారు సంబంధిత ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

'క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి'



మాట్లాడుతున్న వెంకట్రావు

అమలాపురంరూరల్: జాతీయంగాను, అంతర్జాతీయంగాను పేరొందిన ఉత్తమ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని క్రీడా దృక్పథంతో ముందుకెళ్లాలని విశ్రాంత రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ చోడపనీడి వెంకట్రావు పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చినపుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఏటా జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.రవిసుధీర్ వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎన్‌వీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చదరంగంలో జాతీయస్థాయిలో రాణిస్తున్న కళాశాల విద్యార్థి మొగలి చైతన్యసాయిరామ్‌ను విద్యార్థుల సమక్షంలో అభినందించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్రావును కళాశాల తరపున సత్కరించారు. ఎ.వేమవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రంకిరెడ్డి కాశీ విశ్వనాథం, కళాశాల ఏవో కృష్ణారావు, ప్రొఫెసర్ గోకరకొండ నాగేంద్ర పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ శేఖర్

అమలాపురం టౌన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సెప్టెంబరు 4న కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ శేఖర్ పిలుపునిచ్చారు. అమలాపురం రాష్ట్రోపాధ్యాయ సంఘం కార్యాలయంలో ఎస్‌టీయూ రీజనల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయుల పదోన్నతులను తక్షణం చేపట్టాలని, డీఈవో పూల్ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, పండిట్, పీఈటీలను అప్‌గ్రేడ్ చేయాలని, బదిలీ ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో అందించాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులకు జిల్లా అంతా ఒకే తేదీ నమోదుచేయాలన్న ప్రధాన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంపై పలువురు ఉపాధ్యాయసంఘ నేతలు ప్రసంగించారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పి.దొరబాబు, ఎన్.శివప్రసాద్, కేవీవీ సత్యనారాయణ, కేకేవీ నాయుడు, ఎం.వెంకటేశ్వరరావు, నల్లా రామకృష్ణ, ఎన్.సత్యనారాయణ, వాసంశెట్టి వెంకటేశ్వరరావు, ఏఎస్‌డీ ప్రసాదరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి'

అమలాపురంటౌన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌ను ఉద్యోగులంతా విజయవంతం చేయాలని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసా ఎస్ దివాకర్ పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానంలో పదవీవిరమణ అనంతరం ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. అమలాపురంలో మంగళవారం జేఏసీ ఏపీ ఎన్‌జీవోల అసోసియేషన్ అధ్యక్షుడు కేశవదాసు రాంబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి పరమట విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు డి.సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, గ్రామరెవెన్యూ అధికారుల సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు కల్వకొలను బాబు, నవుండ్రు జయరాజు, జి.ముక్తేశ్వరరావు, ఎన్.శ్రీధర్, ఎ.రాము, జి.రామకృష్ణ, పిల్లా శ్రీను, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

హీరో నాగార్జున జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్ జ్ఞానాంబ

అమలాపురంటౌన్: కోనసీమ అక్కినేని అఖిల్ అభిమాన సంఘం అధ్యక్షుడు చింతాకుల నారాయణరావు ఆధ్వర్యంలో మంగళవారం అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. అమలాపురం లూయిా అంధుల పాఠశాలలో అభిమానుల సమక్షంలో తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంచారు. అభిమాన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం సేవ్‌ది చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థకు అభిమాన సంఘం తరపున రూ.5,555 విరాళంగా అందజేశారు. మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు కొప్పిశెట్టి నరసింహమూర్తి, వెంకటేష్ ఫ్యాన్స్ అధ్యక్షుడు గన్నవరపు సుబ్రహ్మణ్యం, ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు వేటుకూరి బాలాజీ, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు రాయుడు బాబ్జీ, పోతుల సుభాష్‌చంద్రబోస్‌తోపాటు అక్కినేని అభిమానులు జంగా నరసింహమూర్తి, ఆకుమర్తి రమేష్, బొక్కా సాయిరామ్, మాలిమ్, ఆదిత్యవివేక్, పిల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో గ్రాండ్ పేరెంట్స్ డే



గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

అమలాపురంటౌన్: యాంత్రిక జీవనంలో బంధాలు, అనుబంధాలకు దూరమవుతూ వృద్ధులైన తాతయ్య, నాన్నమ్మ, అమ్మమ్మలను విస్మరిస్తున్నారని..వారితో కలిసి జీవించడం ద్వారా ఎన్నో జీవిత సత్యాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని వివరిస్తూ అమలాపురం రవీంద్రభారతి పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ నందకుమార్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తాతయ్యలు, నాన్నమ్మలు, అమ్మమ్మలతో ఆనందోత్సాహాలతో గడిపే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించారు. మనుమలు, మనుమరాళ్లతో కలిసి ఉత్సాహంగా పలువురు చిందులు వేశారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్, డీన్ కిరణ్మయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



సింగంపల్లిలో పేరుకుపోయిన చెత్త

రంగంపేట: మండలంలోని సింగంపల్లి దళితవాడ సమీపంలో చెత్త పేరుకు పోయిందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇటీవల వర్షాలకు గ్రామంలోని చెత్త ఇక్కడకు కొట్టుకు వస్తోందని, డ్రైన్లు శుభ్రం చేసి చాలా రోజులందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం డ్రైన్లు, రోడ్లు సమీపంలోని చెత్తను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కెవిఆర్ గ్రూపు ఆఫ్ వైన్స్ శ్రీను

ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోండి: ఎంపీపీ

బిక్కవోలు: విద్యార్థులు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడలలో రాణించా లని ఎంపీపీ బేరా వేణమ్మ అన్నారు. బిక్కవోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఎంపీపీ బేరా వేణమ్మ, జడ్పీటీసీ సభ్యులు కరుపోతు రాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు డి.వీర్రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ వేణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ఈసం దర్భంగా పీఈటీ ద్వారంపూడి యువరాజారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వ హించిన శారీ డ్రిల్, పిరమిడ్ బిల్డింగ్, ఆసనాలు ఆకట్టుకున్నాయి. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ఎస్ఎంసీ చైర్మన్ రెడ్డి శివ మెడల్స్ అందజేశారు. 2016-17లో పాఠశాల నుంచి జాతీయ క్రీడలకు ఎంపికైన ఏడుగురు విద్యార్థులకు స్థానిక ప్రజ్ఞా కళాశాల కరస్పాండెంట్ రూ. 10వేల విలువైన బూట్లు, బ్యాట్లు అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు జాతీయ బాల్ బాడ్మింటన్ క్రీడాకారుడు గంపా ప్రకాష్ రూ. 8వేలు అందజేశారు. త్వరలో పాఠశాలలో గ్రామపెద్దలు, క్రీడాకారుల సహకారంతో త్వరలో క్రీడానిధిని ఏర్పాటు చేయనున్నట్టు బాల్‌బాడ్మింటన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మానుకొండ వీర్రాఘవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొప్పిశెట్టి నాగప్రసాద్, శింగారపు రామారావు, మేడిశెట్టి వీరబాబు, పీఈటీలు చైతన్య, విజయ్, పి సత్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బిక్కవోలులో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ

బిక్కవోలులో మహాన్నదానం

బిక్కవోలు: వినాయక చవితి ఉత్సవాలలో ఐదవ రోజైన మంగళవారం స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో గ్రామానికి చెందిన కేవీఆర్ గ్రూపు ఆఫ్ వైన్స్ సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాన్ని వైన్స్ అధినేతలు పాటి శ్రీను, కాలా వెంకటరమణ ప్రారంభించారు. ఐదువేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్టు చవితి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయిబాబారెడ్డి తెలిపారు. ఉత్సవాలు ముగిసే వరకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉత్సవాలు ముగింపు రోజైన ఆదివారం మహాన్నదానంతో కార్యక్రమాలు ముగించనున్నట్టు తెలిపారు.



కుమారవ్రతం నిర్వహిస్తున్న వేదపండితులు

భక్తిశ్రద్ధలతో కుమార వ్రతం

బిక్కవోలు: స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకునిమంగళవారం శ్రీకుమారవ్రతం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు గొల్లపల్లి వెంకట రమణశర్మ మాట్లాడుతూ కుజదోష పరిహారార్థం వివాహానికి, సర్పదోష, కాల సర్పదోష, నేత్రదోష పరిహారార్థం ఈవ్రతాన్ని ఆచరించాలన్నారు. పది మంది వేద పండితులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిక్కవోలు ప్రాచీన కుమార సుబ్రహ్మణ్యస్వామి ఆలయం స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో భక్తులతో కిటకిటలాడింది, ఆలయ అర్చకులు సన్నిధిరాజు సుబ్రహ్మణ్యశర్మ, కొడమంచిలి సత్యనారాయణ శర్మలు భక్తులతో పూజలు, అభిషేకాలు జరిపించారు. ఆలయ ఈవో కె. సుబ్రహ్మణ్యం ఏర్పాట్లు చేశారు. స్థానిక అన్నదాన సమాజం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

• సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ **లై**
సత్యగౌరి **వివేకం**

'పాఠశాలలో బయోమెట్రిక్ యంత్రాలు పూర్తిస్థాయిలో వినియోగం'

అనపర్తి : పాఠశాలల్లో ఏర్పాటు చేసిన బయో మెట్రిక్ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని ఐటీ కోఆర్డినేటర్ సందీప్ అన్నారు. మంగళవారం అనపర్తిలోని మండల రిసోర్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందం బయోమెట్రిక్ యంత్రాలకు ఐరిస్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో ఐటీ కోఆర్డినేటర్ దయానంద్ మాట్లాడుతూ మండలంలో 41 ఐరిస్ యంత్రాలు, 57 డివైజ్‌లు ఉన్నాయన్నారు. వీటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి మండలాన్ని ప్రథమస్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అనపర్తిలో బయోమెట్రిక్ యం త్రా లను పరిశీలిస్తున్న ఐటీ కోఆర్డినేటర్

చంద్రన్న బీమా సొమ్ము పంపిణీ

రంగంపేట: రంగంపేటలో ఇటీవల మరణించిన ఇజ్జిన సుబ్బాయమ్మ కుటుంబానికి చంద్రన్న బీమా పథకంలో రూ 5వేల నగదును పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

అనపర్తి : క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జీబీఆర్ విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి(కొండబాబు) అన్నారు. మంగళవారం క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి యేడాది క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్టు తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీజీ కోర్సుల డైరెక్టర్ రత్నారెడ్డి, డిగ్రీ కళాశాల డైరెక్టర్ డీవీఆర్‌పి పాపిరెడ్డి, కర్రి హరినాధరెడ్డి పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కరస్పాండెంట్ కొండబాబు





అనపర్తిలో పండితులను సత్కరిస్తున్న సంఘం ప్రతినిధులు, రంగంపేట ఉన్నతపాఠశాలలో మాతృభాషాదినోత్సవం

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

అనపర్తి : తెలుగు భాషాభిమానులు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మది నాన్ని వేడుకగా నిర్వహించాలని సంఘం గౌరవ అధ్యక్షుడు సీహెచ్‌వి సోమిరెడ్డి అన్నారు. అనపర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల తెలుగు భాషాభిమానుల సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వ్యాస రచనా పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలుగు పండితులు శాంతికుమారి, హైమావతీలను ఘనంగా సత్కరించారు. కొప్పవరం పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగు భాషాభిమానులు సంఘం ప్రతినిధులు వైబీఎస్ ఆచా ర్యులు, జేవీ రామారావు, కె.రవికిషోర్, అంగర వంశీకృష్ణ, చేవలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రంగంపేట ఉన్నత పాఠశాలలో..

రంగంపేట: మాతృ భాషా దినోత్సవాన్ని రంగంపేట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఓ.వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తెలుగు భాషా వైభవాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు కుమారి, ఎస్.రాజు, సీతా మహాలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న కరస్పాండెంట్ కొండబాబు

జీబీఆర్ విద్యార్థుల ప్రతిభ

అనపర్తి : ఇటీవల ప్రకాశం జిల్లా ఉప్పు గుండూరులో జరిగిన 4వ స్టేట్ టెన్నిస్, వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీలలో అనపర్తి జీబీఆర్ విద్యార్థి కర్పూరం సిద్దార్థ రన్నర్‌గా నిలిచాడని , డిస్ట్రిట్ చెస్ చాంపియన్ పోటీలలో అండర్ 13లో షర్మిల మైత్రి ప్రత్యేక బహుమతి సాధించినట్టు విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాల ప్రాం గణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పీజీ కోర్సుల డైరెక్టర్ బి.రత్నారెడ్డి, డిగ్రీ కళాశాల డైరెక్టర్ డీవీఆర్‌పి పాపిరెడ్డి, కర్రి హరినాధరెడ్డి తదితరులు ఉన్నారు.

'జీబీఆర్ ' పాలక మండలి సభ్యుడు నారాయణరెడ్డి మృతి



అనపర్తి : జీబీఆర్ విద్యా సంస్థల పాలక మండలి సభ్యుడు పోతంశెట్టి నారాయణరెడ్డి(66) మంగళవారం అనపర్తిలో గుండె పోటుతో మృతి చెం దారు. నారాయణరెడ్డి కళాశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. పాతవూరిలోని షిర్డీ సాయి ధర్మ సాయి మందిర్ కమిటీ నిర్వాహకుడిగా సేవలు అందిస్తున్నారు. నారాయణరెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి , ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు కర్రి ధర్మారెడ్డి, ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సరిసపల్లి నాగేశ్వరరావు, జీబీఆర్ సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి, నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణరెడ్డి, డాక్టర్ ఏఎస్ఎన్ మూర్తి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కర్రి వెంకటరెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు.

కొండెక్కిన పశుగ్రాస క్షేతాలు?

రంగంపేట: రైతులకు పశువుల పెంపకంతోపాటు ఆదాయం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వెలుగు పథకం ద్వారా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ప్రత్యేక పథకం ప్రారంభించింది. ఈ పథకంలో రంగంపేట మండలంలోని రైతులు 55 ఎకరాల వరకు పశుగ్రాస క్షేత్రాల కోసం దరఖాస్తు చేశారు. వాటిలో పదిహేను ఎకరాలకు మాత్రమే అధికారులు అనుమతించారు. మిగిలిన దరఖాస్తులు తిరస్కరించినట్టు తెలిసింది. రైతులు నీటి వసతి గల పొలాలను ఇతరులకు కౌలుకు ఇవ్వటం ద్వారా రైతులు గడ్డిని పెంచి కిలో గడ్డి రూపాయికి అమ్మకం జరిపి ఆదాయం పొందడం ఈ పథకం లక్ష్యం. నీటి వసతి గల పొలం కౌలు ఇచ్చినందుకు రైతులకు ఎకరాకు రూ 16వేల నుంచి 20 వేల వరకు ప్రభుత్వం సొమ్మును రైతుల ఖాతాలకు జమ చేస్తుంది. ఈ కార్యక్రమం పశు సంవర్ధకశాఖ, వెలుగు కార్యాలయాల పర్యవేక్షణలో జరుగుతుంది. రం గంపేట వెలుగు ఏపీఎం నాయుడును ఆంధ్రజ్యోతి వివరణ కోరగా మండలంనుంచి 55 ఎకరాలలో రైతులు గడ్డి పెంపకానికి దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఇందులో అయిదు ఎకరాలకు మాత్రమే అనుమతి వచ్చినట్టు తెలిపారు. మిగిలిన రైతులు అనర్హులుగా పేర్కొన్నారని తెలిపారు. పూర్తిగా ఖాళీగా ఉన్న పొలాలనే ఎంపిక చేశారని, గడ్డివేసి ఉన్న వాటిని తిరస్కరించినట్టు తెలిపారు. గడ్డి పెంపకం కోసం రైతుల తమ దరఖాస్తులను రూ.150 నాన్ జుడీషియల్ స్టాంపులపై అగ్రిమెంట్లు తయారు చేసి , పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు, బ్యాంక్ ఎకౌంట్ పుస్తకాల జిరాక్స్‌లతో అయిదు సెట్లను తయారు చేసి పశుసంవర్ధక శాఖకు చెందిన పశువుల ఆస్పత్రిలో అందజేస్తున్నారు. దరఖాస్తు చేయడానికి రైతు లకు సుమారు రూ.వెయ్యి వరకు ఖర్చవుతోంది. దరఖాస్తు చేసేటప్పుడు ఖాళీ ప్రదేశం మాత్రమే ఉండాలని చెప్పక పోవటంతో ప్రతీ రైతు తమ గడ్డి క్షేత్రాలను ఈ పథకంలోకి మళ్లించారు. ప్రథమంలో ఇందుకు పశుసంవర్ధక శాఖ పొలాలను తనిఖీ చేయకపోవటంతో దరఖాస్తులు పెరిగిపోయాయి. ప్రస్తుతం కొందరు అనర్హులని తేలటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా విధి విధానాలు చెప్పకపోవటంతో తామంతా నష్టపోయామని, ఇప్పుడు ఈ ఖర్చు ఎవరిస్తారని ప్రశ్నిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి 6
గోదావరి సిటీ
బుధవారం 30/8/2017
ఆంధ్రజ్యోతి సిటీ ప్లస్



డ్రైనేజీల్లో చెత్త సేకరణకు..

మెకానికల్ స్క్రీన్స్

నేరుగా నదిలోకి వెళ్లకుండా డంపింగ్
గోదావరికి ప్లాస్టిక్ కలుషితం తగ్గినట్టే..



ఎన్ఆర్‌సీపీ వద్ద డ్రైనేజీలోంచి చెత్తను పైకి డంప్ చేస్తున్న మెకానికల్ స్క్రీన్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగర పరిధిలో రోజుకు సగటున 180 నుంచి 200 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. మార్కెట్లలో వ్యర్థాలు, ప్రజలు వినియోగించినవి డ్రైనేజీలోకి చేరినవి మొత్తం కలిపితే పెద్ద ఎత్తునే చెత్త పేరుకుపోతోంది. రోడ్డు ఊడ్చినప్పుడు, మార్కెట్లు శుభ్రపరచినప్పుడు వచ్చే చెత్త, ఆయా ప్రాంతాల్లో డంపర్లలో పేరుకుపోయిన చెత్తను రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం పనివారు ఎప్పటికప్పుడు చెత్త వాహనాల్లో డంప్ చేస్తున్నారు. డ్రైనేజీల్లోను, కల్వర్టుల కింద పేరుకుపోయిన చెత్త వర్షాలు వచ్చినప్పుడు ప్రధాన డ్రైనేజీలోకి చేరడం లేదా మురికినీటిపారుదల అడ్డంకిగా



నల్లా చానల్ సమీపంలో ఏర్పాటు చేసిన మెకానికల్ స్క్రీన్

మారుతోంది. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను ప్రతిరోజూ తీయడం సాధ్యపడదు. దీంతో వారంలో రెండుసార్లు డ్రైనేజీల్లో సిల్టుతోపాటు చెత్తను కూడా గతంలో బయటకు తీసేవారు. లేకుంటే వర్షాలు పడినప్పుడు నేరుగా మురుగునీటితోపాటు గోదావరిలోకి తెడ్డులా తేరి నదిజలాలు విషతుల్యంగా మారేవి. ఈ నేపథ్యంలో చెత్త, ప్లాస్టిక్ కవర్లు నదిలో నేరుగా కలవకుండా ఆధునిక పరిజ్ఞానంతో రూపొందించిన మెకానికల్ స్క్రీన్స్‌ను రంగంలోకి దింపారు. నాలుగు నెలలుగా వీటి పనితీరును కమిషనర్ పరిశీలించారు. పాలకమండలి, కమిషనర్ విజయరామరాజు ఈ మెకానికల్ స్క్రీన్స్ ఆవశ్యకతను గుర్తించి వీటిని వినియోగంలోకి తెచ్చారు.

● చెత్తను బయటకు లాగేస్తున్న మెకానికల్ స్క్రీన్స్

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మేయర్, పాలకమండలి సభ్యులు, కమిషనర్ విజయరామరాజు తీసుకున్న నిర్ణయం మేరకు డ్రైనేజీలో పేరుకుపోతున్న చెత్త, ప్లాస్టిక్ కవర్ల డంపింగ్‌కు రాజమహేంద్రవరంలో మెకానికల్ స్క్రీన్స్‌ను ఏర్పాటు చేశారు. నగరంలో వర్షం పడినా లేదా సాధారణ రోజుల్లో వాడిన నీరైనా వచ్చి చేరేది ఎన్ఆర్‌సీపీ, నల్లా చానల్ వద్దకే. ఈ డ్రైనేజీలు పెద్దవి కావడంవల్ల ఊళ్లో ఉన్న చెత్తా, చెదారం, ప్లాస్టిక్ ఈ డ్రైనేజీల్లో నిలిచిపోయేది. దీనివల్ల వర్షాలు పడినప్పుడు మురుగునీరు రోడ్లపైకి చేరి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడేవి. దీన్ని గుర్తించిన పాలక మండలి ఆధునిక పరిజ్ఞానంతో చెత్తను మురుగునీటిలోంచి బయటకు తీసివేసే మెకానికల్ స్క్రీన్స్‌ను వినియోగించడం ద్వారా ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చని భావించి కొన్ని నెలల క్రితం నగరంలోని ఆర్యాపురం ఎన్ఆర్‌సీపీ ప్లాంట్ వద్ద, నల్లా చానల్ వద్ద మెకానికల్ స్క్రీన్స్‌ను ఏర్పాటు చేశారు. దీంతో తక్కువ సమయంలో చెత్తను టర్బయిన్స్ ద్వారా సేకరించి వెంటనే కంపోస్టు యార్డ్‌కు తరలిస్తున్నారు. మురుగునీరు గోదావరిలో కలవకుండా భూగర్భ డ్రైనేజీ ద్వారా ఆవ చానల్ నుంచి హుకుంపేట ఎస్‌టీపీ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. దీంతో ఇటు నగరంలో డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి వర్షాలు కురిసినప్పుడు ముంపు బారిన పడిన పరిస్థితి లేకుండా, ప్లాస్టిక్, చెత్త నేరుగా నదిలోకి వెళ్లే పరిస్థితి లేకుండా ఈ మెకానికల్ స్క్రీన్స్ ఉపయోగపడుతున్నాయి.

● గోదావరి జలాలను కలుషితం చేయొద్దు: కమిషనర్

గోదావరి జలాలు కలుషితం కాకుండా నగర ప్రజలు సహకరించాలని కమిషనర్ విజయరామరాజు విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీలో చెత్త వేయవద్దని, పూజా వ్యర్థాలు గోదావరిలో వేయొద్దన్నారు. ప్రజలు బాధ్యతగా గోదావరి నది జలాలను పరిరక్షించుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై శానిటేషన్ సిబ్బంది చర్యలు తీసుకుంటారని కమిషనర్ చెప్పారు.

స్వచ్ఛ్ పక్వాడా తనిఖీ

పరిశుభ్రతపై అధికారులకు ఏడీఆర్ఎం సూచనలు



ప్లాట్‌ఫాం శుభ్రతపై అధికారులకు సూచనలు చేస్తున్న ఏడీఆర్ఎం వేణుగోపాల్

దేవీచౌక్(రాజమహేంద్రవరం): రైల్వేస్టేషన్లలో పరిశుభ్రతపై స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రత్యేకంగా చేపట్టిన స్వచ్ఛ్ పక్వాడాను విజయవాడ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్ వేణుగోపాల్ మంగళవారం తనిఖీ చేశారు. స్వచ్ఛ్ పక్వాడాకు ఏడీఆర్ఎం డివిజన్ స్థాయి నామినేటెడ్ అధికారిగా ఉన్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌కు చేరుకుని 29వతేదీ నిర్దేశిత కార్యక్రమమైన మరుగుదొడ్ల పరిశుభ్రత(స్వచ్ఛ శౌచాలయ్)పై దృష్టిసారించారు. ముందుగా ప్లాట్‌ఫాం ఆసాంతం, ట్రాక్‌లు పరిశీలన చేశారు. ప్లాట్‌ఫాం శుభ్రపరచే విషయంలో అధికారులకు అక్కడికక్కడే సూచనలు చేశారు. ప్రయాణికులు వేచి ఉండే గదులు, రిటైరింగ్ రూమ్స్‌లతోపాటుగా దాదాపుగా అన్ని మరుగుదొడ్లలో పరిశుభ్రత గమనించారు. టాయిలెట్స్‌లో శుభ్రత ఎలా ఉంటుందని ప్రయాణికుల వద్ద ఆరా తీశారు. అనంతరం వీఐపీ లాంజ్‌లో అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఆర్ఎం మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. డివిజన్‌లో విజయవాడ తర్వాత ప్రాధాన్యం కలిగిన స్టేషన్ ఇదేనని, అందువల్ల సిబ్బందిలో ప్రతిఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. రోజుకొకటి చొప్పున నిర్దేశించిన కార్యక్రమాలను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రాకుండా పరిశుభ్రత ఉండాలని, సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించరాదని చెప్పారు. మరుగుదొడ్లలో ఫినాయిల్, క్లీనింగ్ మెటీరియల్ సరిపడా ఉండేలా చూసుకోవాలన్నారు. ట్రాక్‌లు పరిశుభ్రంగా ఉంచాలని, తరచుగా లైమ్ బ్లీచింగ్ వంటివి చల్లాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది మరుగుదొడ్ల క్లీనింగ్‌లో మెరుగ్గా పనిచేయాలని, అప్పుడే అనుకున్న మేర ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఐదుబళ్ల మార్కెట్ సమీపంలో ఉన్న సబార్డినేట్ సిబ్బంది రెస్ట్‌హౌస్‌ను పరిశీలించారు. దానిలో అవసరమైన మౌలిక వసతుల కల్పనతోపాటు రీమోడల్ చేయడానికి చర్యలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ డీఎంఈ సత్యనారాయణ రెడ్డి, ఏడీఈఈ శ్రీనివాస్, సీటీఐ కేశవభట్ల శ్రీనివాస్, ఎస్ఎస్ఈ వర్క్స్ జాన్ విజయ్, ఎస్ఎంఆర్ ప్రభాకర రావు, హెచ్ఐ రాజేష్ నాయక్, సీసీఐ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

భారంగానే..

కూరగాయల ధరలు

ఉల్లి రైతుబజార్లలో కిలో రూ.21.. బహిరంగమార్కెట్లో రూ.35పైనే.. దిగిరాని టమోటా ధరలు

రాజమహేంద్రవరం అర్బన్: కూరగాయల ధరలు భారంగానే ఉన్నాయి. రైతుబజార్లతోపాటు బహిరంగ మార్కెట్లోనూ కొద్దిరోజులుగా కూరల ధరలు దిగిరావడంలేదు. దీంతో సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలు కొంత ఇబ్బంది పడుతున్నారు. బహిరంగ మార్కెట్లతో పోల్చితే రైతుబజార్లలో ధరలు కాస్త తక్కువే అయినా, ఇవి అన్ని ప్రాంతాల్లో అందరికీ అందుబాటులో లేకపోవడంతో మెజార్టీ ప్రజలు బహిరంగ మార్కెట్లను ఆశ్రయిస్తున్నారు. దీని ప్రభావం పరోక్షంగా రైతుబజార్లపైనా పడుతోంది. ఎందుకంటే హోల్‌సేల్ మార్కెట్లో ధరలను బట్టి ప్రతిరోజూ రైతుబజార్లలో ధరలను నిర్ణయిస్తుంటారు. హోల్‌సేల్‌మార్కెట్ కంటే ఒకటి, రెండు రూపాయలు తక్కువకు రైతుబజార్లలో ధరలు నిర్ణయిస్తుంటారు. కానీ, మిగిలిన అన్ని బహిరంగ మార్కెట్లో ధరలు వ్యాపారుల ఇష్టారాజ్యంగా ఉంటాయి.

ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు కూరగాయల ధరలపైనా ప్రభావం చూపుతున్నాయి. ఎండా, వానలతో కూడిన వాతావరణం కారణంగా దొండ, బెండ, బీర వంటి కూరగాయల దిగుబడులపై ప్రభావం చూపుతున్నాయి. పూత, పిందె రాలిపోవడంతో పంట దిగుబడి తగ్గిపోతోందని రైతులు చెబుతున్నారు. మధురపూడి, కడియపుసావరం, సీతానగరం ఏరియా ముగ్గళ్ల వంటి ప్రాంతాల్లో కూరగాయలు ఎక్కువగా సాగుచేస్తుంటారు. ప్రతికూల వాతావరణం కారణంగా స్థానికంగా కూరగాయలు చేతికి రాకపోవడం, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతులు తగ్గడం వంటి కారణాలతో ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. రైతుబజార్లలో దాదాపు అన్ని రకాల కూరగాయలు కిలో రూ.20పైనే పలుకుతున్నాయి. ఒక్క బంగాళా దుంపలు మాత్రం కిలో రూ.11లకు విక్రయిస్తున్నారు. దొమ్మేరు వంకాయలు ధర రూ.32 ఉంది. మిగిలిన కూరగాయలన్నీ కిలో రూ.20పైనే పలుకుతున్నాయి. బహిరంగమార్కెట్లో వీటి ధరలు మరింత ఎక్కువగా ఉంటాయి. దీంతో కూరగాయల ధరలు ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఈ పరిస్థితి మరికొన్నాళ్లపాటు ఇలానే ఉంటుందని రైతులు భావిస్తున్నారు. ఉల్లిపాయల ధరల్లోనూ భారీ పెరుగుదల కనిపిస్తోంది. రైతుబజార్లలో కిలో రూ.21లకు విక్రయిస్తుంటే బహిరంగమార్కెట్లో కిలో రూ.35పైనే ధర పలుకుతోంది. ఇటీవల కర్నూలు నుంచి రైతుబజార్లకు ఉల్లిపాయలు రప్పించినా ధరలు మాత్రం దిగిరావడంలేదు. టమోటాలదీ అదే దారి. వీటి ధరలు కూడా ప్రస్తుతం నియంత్రించే పరిస్థితిలేదు. చిత్తూరు జిల్లా మదనపల్లి ఏరియాతోపాటు బెంగుళూరు నుంచి తెచ్చిన టమోటాలను మాత్రమే ఇక్కడ విక్రయిస్తున్నారు. లోకల్ టమోటా రాకపోవడంతో వీటి ధరలు కిలో రూ.30పైనే ఉన్నాయి. ఇలా అన్ని రకాల కూరగాయల ధరలు కొంచెం ఎక్కువగానే ఉండడంతో ప్రజలకు భారంగా మారింది.

చల్లబడిన వాతావరణం... పోలింగ్ ప్రశాంతం

కాకినాడ అర్బన్ (సామర్లకోట): గడిచిన రెండు రోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తున్నప్పటికీ మంగళవారం ఉదయం 10 గంటల అనంతరం తెరిపిచ్చి సూర్యదర్శనం కనిపించింది. దీంతో కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌లకు ఓటర్ల రాక పెరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు వాతావరణం చల్లబడటంతో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. 39వ డివిజన్‌లో స్వల్ప ఘర్షణలు మినహా 36,37,38,39,40,41,43 డివిజన్లలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పలు డివిజన్లలో ఓట్లు గల్లంతయ్యాయి.


ఓటేయడానికి వస్తున్న వృద్ధురాలు




ఓటు వేయడానికి వైకల్యం అడ్డురాకూడదు

మేమూ ఓటు హక్కు వినియోగించుకున్నాం

పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన దివ్యాంగులు, వృద్ధులు

నాగమల్లితోట జంక్షన్/జగన్నాథపురం: కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటేయడానికి వచ్చిన దివ్యాంగులకు కేంద్రాలలో పది వరకు వాహనాలను అనుమతి ఉన్నా, కొన్నిచోట్ల పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఇక్కట్లకు గురయ్యారు. వివిధ ప్రాంతాల్లో గల పోలింగ్ కేంద్రాలకు వచ్చిన దివ్యాంగులకు ఈ పరిస్థితి ఎదురైంది. ట్రైసైకిళ్ల మీద వచ్చిన వారిని సైతం పోలింగ్ కేంద్రాల వద్ద బయటే నిలిపివేశారు. దీంతో వారి సహాయకులు చేతులతో మోసుకుని లోనికి తీసుకువెళ్లారు. కొంత మంది అష్టకష్టాలు పడుతూ వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో మేమూ ఓటు హక్కు వినియోగించుకుంటాం అంటూ వృద్ధ మహిళలు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రానికి తరలివచ్చారు. 41వ డివిజన్‌లలో గ్రూపులుగా వచ్చి ఓట్లు వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు.


త్వరగా తీసుకెళ్లన్నా...


ఓటేసి ఉత్సాహంగా వస్తున్న వృద్ధుడు


ఓటేయడానికి వెళ్తున్న దివ్యాంగురాలు..


రైట్.. రైట్.. నెమ్మదిగా పోనీరా మనవడా..
ఓటెయ్యడానికి బైకుపై వెళ్తున్న అవ్వ


మూడు చక్రాల సైకిలుపై వచ్చిన దివ్యాంగుడు

క్విజ్, వెబ్‌పేజీ డిజైనింగ్ పోటీల్లో ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ప్రతాప్‌నగర్ (కాకినాడ): కైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన పలు పోటీల్లో ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారని ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పూర్ణచంద్రరావు తెలిపారు. క్విజ్ పోటీలో సాయిదుర్గ, షేక్ షహనాయ్, మంజరి మొదటి బహుమతిని, పావని వెబ్‌పేజీ డిజైన్‌లో ప్రథమ బహుమతి పొందారన్నారు. విజయభాను అదే విభాగంలో ద్వితీయ బహుమతి బగ్గింగ్ పోటీలో షేక్ షహనాయ్ ద్వితీయ బహుమతి సాధించాడు. విజేతలను చైర్మన్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్లు హిమబిందు, శ్వేతబిందు, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, ఏజీఎం అనీల్‌బాబు అభినందించారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటింగ్‌కు

ప్రభుత్వ ఉద్యోగులు దూరం!

కాకినాడ అర్బన్ (సామర్లకోట): కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్‌లో స్థానికులైన ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ పాల్గొనలేనట్టు మధ్యాహ్నం వరకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. జిల్లాలో అన్ని మండలాలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు జిల్లా కేంద్రమైన కాకినాడలోనే స్థిరనివాసం ఉంటూ రోజూ ఆయా మండలాలకు వెళ్లి కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. వారందరిలో అధిక శాతం అధికారులు కాకినాడలోనే ఓటు హక్కు కలిగి ఉన్నారు. మంగళవారం పోలింగ్‌నాడు సైతం ఆయా అధికారులు తమ తమ ఉద్యోగ ప్రాంతాలకు వెళ్లడంతో ఓటింగ్‌కు వచ్చేందుకు అంతగా ఆసక్తి కనబర్చలేనట్లు తెలుస్తున్నది. ఆ కారణంతోనే అధిక శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఓటింగ్‌కు దూరమయ్యారని భావించవచ్చు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నానాజీ

కార్పొరేషన్: కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తున్న డివిజన్లలోని పోలింగ్ కేంద్రాల్లో డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ పర్యటించారు. డైరీఫారం అపార్ట్‌మెంట్లు, జగన్నాథ పురం, రామకృష్ణారావుపేటలలో పోలింగ్ ఏజెంట్ల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. ఆయన వెంట మచ్చా అప్పాజీ, తూము కృష్ణచైతన్య, పెద్దాడ సుబ్బారాయుడు, శిరంగు శ్రీనివాస్ తదితరులున్నారు.





దుమ్ములపేటలో, 32వ డివిజన్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

పోటెత్తిన ఓటర్లు

కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఓటేసేందుకు వచ్చిన ఓటర్లతో దుమ్ములపేట, పర్లోవపేట జనసంద్రంగా మారాయి. 10వ డివిజన్‌కు సంబంధించి దుమ్ములపేట ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు, 12వ డివిజన్‌కు సంబంధించి పర్లోవపేట ఏఎంజీ స్కూలులోని పోలింగ్ కేంద్రాలు మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచే ఓటర్లతో కిక్కిరిసాయి. 11వ డివిజన్‌కు సంబంధించి బీచ్ రోడ్ స్కూలు, 13వ డివిజన్‌కు సంబంధించి సాంబమూర్తినగర్ స్కూలులో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు పోటెత్తారు. పోలింగ్ ప్రారంభ సమయానికే వందలాదిగా మహిళా ఓటర్లు తరలివచ్చారు. ఉదయం పది గంటల లోపు మహిళలు బారులు తీరి ఓటు వేయగా, ఆ తర్వాత పురుష ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద నుంచి అభ్యర్థులను సైతం బయటకు పంపివేశారు. పోలింగ్ ప్రక్రియను చిత్రీకరించి వెబ్ కాస్టింగ్‌లో ఉన్నతాధికారులకు పంపారు. ఈ కేంద్రాల వద్ద పోలింగ్ ప్రక్రియను జేసీ-2 రాధాకృష్ణమూర్తి, మైక్రో అబ్జర్వర్లు పర్యవేక్షించారు.

నగరంలోని రామకృష్ణారావుపేట, రాగంపేటలలో పోలింగ్ ఉత్కంఠంగా సాగింది. సమస్యాత్మక ప్రాంతాల పరిధిలో ఉండటంతో ఆయా డివిజన్లలోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 31వ డివిజన్‌కు సంబంధించి రాగంపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాలు, వెంకటేశ్వర స్పెషల్ ఎలిమెంటరీ స్కూల్లో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. 32వ డివిజన్‌కు సంబంధించి రామకృష్ణారావుపేట మదర్‌థెరిస్సా నగర పాలక సంస్థ పాఠశాలలో 3 కేంద్రాలు, 33వ డివిజన్‌కు సంబంధించి సినిమారోడ్డు ఆనందభారతి హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు, 34వ డివిజన్‌కు సంబంధించి కోకనాడ అన్నదాన సమాజంలో 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగగా మధ్యాహ్నం తరువాత టీడీపీ, వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమిగూడటంతో ఉత్కంఠ నెలకొంది. రామకృష్ణారావుపేట స్కూలు, ఆనందభారతి స్కూలు, అన్నదాన సమాజంలోని కేంద్రాల్లో పోలింగ్ సరళిని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలించారు.

దీనిని వ్యతిరేకిస్తూ వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలతో వాగ్వివాదానికి దిగారు. ఈ సమయంలో అక్కడకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి విషయం తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యేను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించడంపై పోలీసులను ప్రశ్నించారు. ఈ సమయంలో ఎమ్మెల్యే కొండబాబు పోలింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు.



30వ డివిజన్‌లో...



ఓట్లు అభ్యర్థిస్తున్న 11వ డివిజన్ టీడీపీ, వైసీపీ అభ్యర్థులు



ఏటిమొగలో ఓటేయడానికి వచ్చిన ఓటర్లు



ఏఎంజీ పాఠశాల వద్ద బారులు తీరిన ఓటర్లు

• సినిమా గైడ్

ఆనంద్	అర్జున్‌రెడ్డి
అంజని	ఆనందో బ్రహ్మ
గీత్	జంటిల్‌మెన్ (హిందీ)
సంగీత్	లై
దేవీస్క్రీన్1	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్ 2	ఫిదా
దేవీస్క్రీన్ 3	వివేకం
శ్రీప్రియ	వీఐపీ-2
పద్మప్రియ	వివేకం
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	వీఐపీ-2
సత్యగౌరి	గౌతమ్‌నంద
తిరుమల	అర్జున్‌రెడ్డి
వీర్‌కమల్	జయ జానకి నాయక
లక్ష్మి	వివేకం



14వ డివిజన్‌లో పోలింగ్ కేంద్రం సమీపంలో ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ అభ్యర్థి సత్తిబాబు

పోలీసులకు చుక్కలు చూపించిన వైసీపీ అభ్యర్థి

14వ డివిజన్‌లో తలలు పట్టుకున్న అధికారులు

జగన్నాథపురం (కాజులూరు): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓ అభ్యర్థి పోలీసులకు చుక్కలు చూపించాడు. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) సోదరుడు కొడుకైన ఉమాశంకర్‌పై పోటీలో ఉన్న వైసీపీ అభ్యర్థి అంకాడి సత్తిబాబు పోలింగ్ కేంద్రం సమీపంలో ప్రచారం చేసేందుకు ప్రయత్నాలు చేయడంతో పలుమార్లు పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు ఆపిన ప్రతిసారీ సమీపంలో ఉన్న టీడీపీ కార్యకర్తల్ని బయటకి పంపితేనే తాను బయటకు వెళ్తానంటూ సత్తిబాబు మెలిక పెట్టడంతో పోలీసులు తలలు పట్టుకోవాల్సి వచ్చింది. టీడీపీకి చెందిన ఏ ఒక్కరు పోలింగ్ కేంద్రం సమీపంలో కనిపించినా సత్తిబాబు అక్కడే ప్రచారం నిర్వహిస్తూ అధికార యంత్రాంగాన్ని ముప్పుతిప్పలు పెట్టినా పోలీసులు మాత్రం సంయమనంతో వ్యవహరిస్తూ వచ్చారు.

ఓట్ల గల్లంతుపై పలువురు ఆవేదన

సామర్లకోట (కాకినాడ అర్బన్): కార్పొరేషన్ ఎన్నికల్లో పలు డివిజన్లలో ఓట్లు గల్లంతు కావడంతో పలువురు ఆవేదన చెందారు. రామారావుపేట పరిధిలో ప్రభుత్వ ఉద్యోగి వ్యవసాయాధికారి అయిన అయ్యగారి సిరి తన ఓటు గల్లంతైనట్టు తెలుసుకుని నిరాశతో వెనుదిరిగాడు. తన తల్లికి, భర్తకు ఆ పోలింగ్ బూత్‌లో ఓటు ఉన్నప్పటికీ తన ఓటు గల్లంతయ్యిందని పేర్కొన్నాడు. పాము వారి వీధికి చెందిన కొండపల్లి కృష్ణవేణి (60) ఓటు గల్లంతు కావడంపై అధికారుల వైఖరిని నిరసిస్తూ బోరున విలపించడం గమనార్హం.


జేఎన్టీయూకే పోలింగ్ కేంద్రంలో ఓటువేసిన అనంతరం వేలిముద్రను చూపుతున్న మహిళా ఓటర్లు


50వ డివిజన్ పోలింగ్ కేంద్రంలో ఓటువేసిన ఎమ్మెల్సీ రవికిరణ్‌వర్మ

ప్రశాంతంగా కార్పొరేషన్ ఎన్నికలు

49, 50 డివిజన్లలో 57 శాతం పోలింగ్ నమోదు

నిర్భయంగా ఓటువేయాలన్న కలెక్టర్

రమణయ్యపేట(ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ పరిధిలోగల కాకినాడ కార్పొరేషన్‌కు సంబంధించిన 49, 50 డివిజన్‌లలో మంగళవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 49వ డివిజన్‌కు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను విద్యుత్‌నగర్‌లోని ఐడియల్ కళాశాలలోనూ, 50వ డివిజన్‌కు సంబంధించిన పోలింగ్ కేంద్రాన్ని రాజేంద్రనగర్ మున్సిపల్ పాఠశాలలోనూ ఏర్పాటుచేశారు. పోలింగ్ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ కొనసాగింది. అయితే పోలింగ్ మధ్యాహ్నం వరకూ మందకొడిగా సాగినా ఆతర్వాత సాయంత్రం వరకూ జోరుగా సాగింది. 49వ డివిజన్‌లో మొత్తం 8,065 ఓట్లకుగానూ 4,616 ఓట్లు పోలయ్యాయి. 57.23 శాతం పోలింగ్ నమోదైంది. 50వ డివిజన్‌లో 4,521 ఓట్లకుగానూ 2,578 ఓట్లు పోలవ్వగా 57.20 శాతం పోలింగ్ నమోదైంది. ఎమ్మెల్సీ రవికిరణ్‌వర్మ 50వ డివిజన్ పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటర్లుకూడా ఉదయం నుంచి సాయంత్రం వరకూ పోలింగ్ కేంద్రాలకు చేరి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పలువురు వృద్ధులు కూడా ఓటువేసేందుకు పోలింగ్ కేంద్రాలకు ఉత్సాహంగా రావడంగమనార్హం. పోలింగ్ కేంద్రాలవద్ద ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు గస్తీ నిర్వహించారు. పోలింగ్ అనంతరం ఈవీయంలను ఎన్నికల అధికారులు బస్‌లలో స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు. 49వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థిని పాలిక ఉషారాణి, వైసీపీ అభ్యర్థి రమణాతి మురళీ, స్వతంత్ర్య అభ్యర్థులు ఐరెడ్డి అప్పారావు, ఎం.సుబ్రహ్మణ్యం, 50వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి పలివెల వెంకటత్రిమూర్తులు, వైసీపీ అభ్యర్థి ఇజ్జపురెడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థి పిల్లి సతీష్ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

అలాగే 1, 2, 3 డివిజన్ల పరిధిలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఈ డివిజన్ల పరిధిలో 9.637మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5గంటల వరకు ప్రశాంతంగా ముగిసింది. గొడారిగుంట మధర్‌థెరిసా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులు, వృద్ధులు, నడవలేని పలువురు మహిళలు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

డివిజన్ల వారీగా పోలైన ఓట్లు

ఒకటో డివిజన్‌లో 4611 ఓటర్లకు 2914 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2వ డివిజన్‌లో 5824 ఓట్లకు 3257 మంది, 3వ డివిజన్‌లో 5903 ఓట్లకు 3466 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల సహాయ అధికారి సీతాపతి తెలిపారు.


గొడారిగుంట మదర్ థెరిసా పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లాకలెక్టర్ కార్తికేయమిశ్రా


గొడారిగుంటలో దివ్యాంగురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తూ...




ఓటు వేయించడం కోసం పోలింగ్ కేంద్రానికి వృద్ధులను తీసుకువస్తున్న కుటుంబసభ్యులు

• సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	వివేకం
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	రారండోయ్ వేడుక చూద్దాం

యానాం సమాచారం


ప్రభుత్వ కళాశాల అధ్యాపకులతో విద్యార్థులతో సమావేశమైన వైఎల్ఎన్ రెడ్డి

కళాశాలల్లో సౌకర్యాలపై సమీక్ష

యానాం: నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలపై సమీక్ష సమావేశం జరిగింది. పుదుచ్చేరి, హైయ్యర్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వైఎల్ఎన్ రెడ్డి రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం యానాం సందర్శించారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాలిటెక్నికల్ కళాశాలల్లో, డాక్టర్ ఎస్ఆర్‌కేఎస్ గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశమయ్యారు. కళాశాలల్లో కావాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కళాశాలల్లో తరగతి గదులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ షోలాన్, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రినగర్‌లో ఆక్రమణల తొలగింపు


ఆక్రమణదారులతో మాట్లాడుతున్న రెవెన్యూశాఖ అధికారులు, ఆక్రమణదారుల స్థలాలు

యానాం: యానాం శివారు సావిత్రినగర్ గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నవారి ఆక్రమణలను తొలగించారు. సుమారు 200మంది స్థానిక మత్స్యకారులు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో సరిహద్దులు ఏర్పాటు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న యానాం రెవెన్యూశాఖ అధికారులు పోలీసులతో కలిసి వెళ్లి ఆ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆక్రమణదారులతో చర్చించి ఆ స్థలంలో ఉన్న సరిహద్దు మక్కులను తొలగించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో డీటీ సైజు, ఎస్ఐ సుబ్బరాజు, ఇతర రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

క్లాత్, రెడీమేడ్ మర్చంట్ అసోసియేషన్ ఏర్పాటు

యానాం: నియోజకవర్గంలోని అన్ని వస్త్ర వ్యాపార సంస్థలు, యానాం వర్తక సంఘం ఆధ్వర్యంలో యానాం క్లాత్, రెడీమేడ్ మర్చంట్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. సంఘ గౌరవ అధ్యక్షుడు మాజేటి సత్యభాస్కర వెంకటేశ్వర్, అధ్యక్షుడు నల్లా వెంకన్న ఆధ్వర్యంలో యానాం వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతిరోజూ ఎదురయ్యే సమస్యలు గురించి చర్చించి సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా వస్త్ర వ్యాపారులు అందరూ ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. సమావేశానికి హాజరైన అందరి నిర్ణయం ప్రకారం అసోసియేషన్ ఏర్పాటు చేశారు. దానికి సంబంధించిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యులు

ప్రెసిడెంట్‌గా ఎం.సూర్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా పి.శ్రీనివాస్, సెక్రటరీగా ఎస్.వీరబాబు, జాయింట్ సెక్రటరీగా వి.చిన్నా, ట్రెజరర్‌గా కె.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మల్లాడి విష్ణుమూర్తి, హనరరీ అడ్వైజర్‌గా సీహెచ్ బ్రహ్మానందం, మెంబర్స్‌గా అన్నంనీడి శ్రీరామచంద్రమూర్తి, ఎం.సూర్యచంద్రరావు, నాళం వెంకటరాజు, లోకేష్, శేఖర్, సురేష్ ఉన్నారు.


మంచు కురిసిన వేళ..

ఆత్రేయపురం: కోనసీమలోని పలు ప్రాంతాలు మన్యం అందాలను తలపిస్తున్నాయి. అమలాపురం-బొబ్బర్లంక ఆర్ అండ్‌బీ రహదారికి ఇరువైపులా పచ్చనిచెట్లు అందాలను తలపిస్తుంది. మంగళవారం ఉదయం సుమారు రెండు గంటలపాటు దట్టమైన మంచు పడింది.

● మినీ ఇంటర్వ్యూ



ఉపాధి పథకం ద్వారా 148 మరుగుదొడ్లు నిర్మాణం

సత్యవతి, ఏపీవో, ఆత్రేయపురం

●ఓడీఎఫ్ గ్రామాల్లో ఉపాధి మరుగుదొడ్లు పూర్తి చేశారా?

ఉపాధి పథకం ద్వారా 148 మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. మరో 38 మరుగుదొడ్లు నిర్మాణాలు చేపడుతున్నాం.

●ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా రైతులకు యూనిట్లు అందించారా?

202మంది రైతులకు గ్రౌండ్‌వాటర్ సర్వే నిర్వహించాం. 122మంది బోర్లు తవ్వేందుకు ముందుకు వచ్చారు. 36మంది బోర్లు నిర్మించుకున్నారు.

●వేస్ట్‌సాలిడ్ మేనేజ్‌మెంట్ షెడ్లు నిర్మించారా?

పులిదిండిలో నిర్మాణం పూర్తిచేశాం. ఆత్రేయపురంలో పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నాం.

●శ్మశానవాటికల అభివృద్ధికి చర్యలు చేపట్టారా?

నార్కెడుమిల్లి, అంకంపాలెంలలో స్థలం సేకరించాం. నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు చేపడతాం.

● ఆత్రేయపురం



వైభవంగా నవరాత్రి పూజలు

రావులపాలెం రూరల్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని రావులపాలెం మండలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అష్టోత్తర, సహస్రనామ పూజలు, నీరాజన మంత్రపుష్పం వైభవోపేతంగా నిర్వహించారు. ఊబలంకలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ఆత్రేయపురం: తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యా విద్యా నికేతన్‌లో మంగళవారం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చైర్మన్ ముదునూరి రామరాజు, ఉపాధ్యాయులు తెలుగుభాషపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	అర్జున్ రెడ్డి
అక్షర-2	వివేకం
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

అమ్మభాషను అక్కున చేర్చుకుందాం

ఘనంగా మాతృభాషా దినోత్సవం

కొత్తపేట: మధురమైన అమ్మభాషను అక్కున చేర్చుకుందామని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.పాపయ్యశాస్త్రి పేర్కొన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ఎస్.అరుణకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ పాపయ్యశాస్త్రి మాట్లాడుతూ ప్రస్తుతం పాశ్చాత్య పోకడలకు అలవాటుపడి మధురమైన అమ్మ ఒడిభాషను మరిచిపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పోటీ పరీక్షలను తెలుగుభాషలో నిర్వహించి భాషాభివృద్ధికి కృషిచేయాలన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పి.ఇందిరాబాయి తదితరులు తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.పద్మజ, సీహెచ్ శ్రీలక్ష్మి, సీహెచ్ విజయలక్ష్మి, సీనీ నాయుడు, కేవీ రావు, ఎన్.నాగేశ్వరరావు, ఎ.శామ్యూల్, బి.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక బాష్యం స్కూలులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పాపయ్యశాస్త్రి



బ్యారేజీపై భారీ వాహనాలు

ఆత్రేయపురం: ఉభయగోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న కాటన్ బ్యారేజీపై భారీ వాహనాలు పరుగులు పెడుతున్నాయి. బ్రిటిష్ హయాంలో కాటన్ మహనీయుడు నిర్మించిన ఆయకట్టుపై భారీ వాహనాలు నిషేధం. అయితే గత కొంతకాలం నుంచి భారీ వాహనాలు కాటన్‌బ్యారేజీ మీదుగా పశ్చిమ గోదావరి జిల్లా వైపు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇరిగేషన్ సిబ్బంది చూసీ చూడనట్టు భారీ వాహనాలకు రైట్ చెప్పడంతో బ్యారేజీ మనుగడకు ముప్పు పొంచి ఉంది. డెల్టా ప్రాంతానికి సాగునీరందించే బ్యారేజీపై భారీ వాహనాల నిషేధాన్ని అమలుచేసి బ్యారేజీ పటిష్టతకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

'ఆరిపోయే దీపం టీడీపీ'

కొత్తపేట: తెలుగుదేశం పార్టీ ఆరి పోయే దీపంలాంటిదని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గొల్లపల్లి డేవిడ్ రాజు విమర్శించారు. మంగళవారం వారు మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో విజయంపై టీడీపీ సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అది అభివృద్ధి, సంక్షేమం కాదని, నంద్యాల ప్రజలను అధికారంతో భయభ్రాంతులకు గురిచేసి సాధించిన విజయమని, ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ కనిపిస్తుందన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు బండారు రాజా, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, మార్గాన గంగాధరం, మునునూరి వెంకటేశ్వరరావు, కముజు సత్యనారాయణ, పెదపూడి శ్రీనివాస్, దంగేటి సుబ్రహ్మణ్యం, సలాది బ్రహ్మాజీరావు, గూడపాటి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం

ఆత్రేయపురం: రాజవరంలో మంగళవారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. వెలిచేరు పశువైద్యాధికారి యు.ముఖేష్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. వర్షాకాలం పశువులకు వ్యాధులు ప్రబలకుండా గాలికుంటువ్యాధి నివారణ వ్యాక్సిన్లు అందజేశారు. సుమారు 200 పశువులకు వైద్యసేవలు నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదపేట రోడ్డును ఆధునీకీకరించండి

కొత్తపేట: కొత్తపేట సమితి రోడ్డు మీదుగా వెళ్లే పెదపేట రోడ్డును ఆధునీకీకరించండి మహాప్రభో.. అంటూ మంగళవారం పెదపేట గ్రామస్తులు ర్యాలీగా తరలివచ్చి అధికారులకు విన్నవించారు. వివరాల ప్రకారం వాడపాలెం పెదపేట-సమితి రోడ్డు ఛిద్రమై వాహనదారులు, బాటసారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాళ్లు లేచిపోయి వాహనాలు పాడైపోతున్నాయని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఈ రోడ్డుపై దృష్టిపెట్టి ఆధునీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


మండలపరిషత్ పర్యవేక్షణాధికారికి వినతిపత్రం ఇస్తున్న పెదపేట గ్రామస్తులు

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

ఆలమూరు: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలమూరులో చిన్నారుల వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలమూరు దేవీ థియేటర్ సమీపంలోని వినాయక చవితి పందిరి వద్ద చిన్నారులు వినాయకుడు, సీతా రాముల కృష్ణ ఆంజనేయ స్వామి, చిన్నికృష్ణుడు, కుమారస్వామి, శివపార్వతుల వేషధారణలతో అలరించారు. చిన్నారులను వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు తదితరులు అభినందించారు.


చిన్నారుల వేషధారణలు

రవీంద్రభారతిలో గ్రాండ్ పేరెంట్స్ డే

రావులపాలెం రూరల్: రావులపాలెం రవీంద్రభారతి పాఠశాలలో గ్రాండ్‌పేరెంట్స్ డేను నిర్వహించారు. విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్‌ను పాఠశాలకు ఆహ్వానించి వారితో ఎలా మెలగాలనే విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీనివాస్, కిరణ్మయి, ప్రిన్సిపాల్ విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.


రవీంద్రభారతి పాఠశాలలో గ్రాండ్‌పేరెంట్స్ డే నిర్వహిస్తున్న దృశ్యం




దేవరపల్లిలో పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం, ఆత్రేయపురంలో వేడుకలు

ఘనంగా క్రీడా దినోత్సవం

ఆత్రేయపురం: జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆత్రేయపురం మహాత్మాగాంధీ హైస్కూలులో హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పీఎస్ రాజు, ఎస్‌ఏ జేమ్స్ రత్నప్రసాద్ క్రీడల్లో ప్రతిభ చాటుతున్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ దేవమణి, పీఈటీ రవిరాజు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాదినోత్సవం

రావులపాలెం రూరల్: దేవరపల్లి జడ్పీ పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయురాలు ఎన్.ప్రమీలాకుమారి, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీహరి పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం: ప్రసిద్ధిగాంచిన హనుమాన్ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, లొల్ల, ర్యాలి, బొబ్బర్లంకలోని హనుమాన్ ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వినాయకచవితి పం దిళ్లలో అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ఆలమూరు: ఆలమూరు మండలం చెముడులంకలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు మండల కాపు సంఘం నాయకులు ఆర్థిక సాయం, బియ్యం అందజేశారు. కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామానుజుల శేషగిరిరావు ఆధ్వర్యంలో రూ.పదివేలు, బియ్యంను బాధితులు నాగిరెడ్డి మల్లయ్య, పీతా రామయ్యల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, దూలం రామలింగేశ్వరరావు, ఎలుగుబండి సాయిబాబు, మెండ శ్రీనివాస్, చల్లా భూషణం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎంతో మేలు

ఆత్రేయపురం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు గర్భిణులకు ఎంతో మేలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు మెడికల్ కిట్లను అందజేశారు. ప్రభుత్వం గర్భిణులకు ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యసేవలు అందజేశారు. సూపర్‌వైజర్ సూర్యనారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఉచిత హోమియో వైద్యసేవలు

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలం పేరవరంలో అభ్యుదయ రైతు ముళ్లపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మంగళవారం వార్షికోత్సవం సందర్భంగా ఇకె ఆధ్యాత్మిక సంస్థ చైర్మన్ అనంతకృష్ణ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పేద ప్రజలకు సేవలందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ముళ్లపూడి సత్యనారాయణ, ముళ్లపూడి బాస్కరరావు, శ్రీకాంత్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.





ఆత్రేయపురం: కోనసీమలోని పలు ప్రాంతాలు మన్యం అందాలను తలపిస్తున్నాయి. అమలాపురం-బొబ్బర్లంక ఆర్ అండ్‌బీ రహదారికి ఇరువైపులా పచ్చనిచెట్లు అందాలను తలపిస్తుంది. మంగళవారం ఉదయం సుమారు రెండు గంటలపాటు దట్టమైన మంచు పడింది.

• మినీ ఇంటర్వ్యూ



ఉపాధి పథకం ద్వారా 148 మరుగుదొడ్లు నిర్మాణం

సత్యవతి, ఏపీవో, ఆత్రేయపురం

●ఓడీఎఫ్ గ్రామాల్లో ఉపాధి మరుగుదొడ్లు పూర్తి చేశారా?
ఉపాధి పథకం ద్వారా 148 మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. మరో 38 మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నాం.

●ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా రైతులకు యూనిట్లు అందించారా?
202మంది రైతులకు గ్రౌండ్‌వాటర్ సర్వే నిర్వహించాం. 122మంది బోర్లు తవ్వేందుకు ముందుకు వచ్చారు. 36మంది బోర్లు నిర్మించుకున్నారు.

●వేస్ట్‌సాలిడ్ మేనేజ్‌మెంట్ షెడ్లు నిర్మించారా?
పులిదిండిలో నిర్మాణం పూర్తిచేశాం. ఆత్రేయపురంలో పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నాం.

●శ్మశానవాటికల అభివృద్ధికి చర్యలు చేపట్టారా?
నార్కెడుమిల్లి, అంకంపాలెంలలో స్థలం సేకరించాం. నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు చేపడతాం.

● ఆత్రేయపురం



పర్యావరణానికి చేటు చేస్తున్న ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలు

ఆలమూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేసినా అధిక సంఖ్యలో ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలనే జిల్లాలో అధికంగా ఏర్పాటు చేసినట్టు అధికారిక లెక్కలు చెపుతున్నాయి. ఆలమూరు మండలంలో 99 ప్రాంతాల్లో గణేష్ విగ్రహాలను నెలకొల్పారు. దీనిలో 91 ప్రతిమలు పర్యావరణానికి హాని కల్పించే విగ్రహాలనే ఉపయోగించినట్టు అధికారులు లెక్కలు చెపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నట్టు భావిస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంత ప్రచారం నిర్వహించినప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదు. అక్కడక్కడ మట్టి వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. మట్టి ప్రతిమలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు పలువురు అభినందించారు.

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	అర్జున్ రెడ్డి
అక్షర-2	వివేకం
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

అమ్మభాషను అక్కున చేర్చుకుందాం

ఘనంగా మాతృభాషా దినోత్సవం

కొత్తపేట: మధురమైన అమ్మభాషను అక్కున చేర్చుకుందామని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.పాపయ్యశాస్త్రి పేర్కొన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ పాపయ్యశాస్త్రి మాట్లాడుతూ ప్రస్తుతం పాశ్చాత్య పోకడలకు అలవాటుపడి మధురమైన అమ్మ ఒడిభాషను మరిచిపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పోటీ పరీక్షలను తెలుగుభాషలో నిర్వహించి భాషాభివృద్ధికి కృషిచేయాలన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.ఇందిరాబాయి తదితరులు తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.పద్మజ, సీహెచ్ శ్రీలక్ష్మి, సీహెచ్ విజయలక్ష్మి, సీసీ నాయుడు, కేవీ రావు, ఎన్.నాగేశ్వరరావు, ఎ.శామ్యూల్, బి.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక బావ్యం స్కూలులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పాపయ్యశాస్త్రి



బ్యారేజీపై భారీ వాహనాలు

ఆత్రేయపురం: ఉభయగోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న కాటన్ బ్యారేజీపై భారీ వాహనాలు పరుగులు పెడుతున్నాయి. బ్రిటిష్ హయాంలో కాటన్ మహనీయుడు నిర్మించిన ఆయకట్టుపై భారీ వాహనాలు నిషేధం. అయితే గత కొంతకాలం నుంచి భారీ వాహనాలు కాటన్‌బ్యారేజీ మీదుగా పశ్చిమ గోదావరి జిల్లా వైపు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇరిగేషన్ సిబ్బంది చూసీ చూడనట్టు భారీ వాహనాలకు రైట్ చెప్పడంతో బ్యారేజీ మనుగడకు ముప్పు పొంచి ఉంది. డెల్టా ప్రాంతానికి సాగునీరందించే బ్యారేజీపై భారీ వాహనాల నిషేధాన్ని అమలుచేసి బ్యారేజీ పటిష్టతకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం

ఆత్రేయపురం: రాజవరంలో మంగళవారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. వెలిచేరు పశువైద్యాధికారి యం.ముఖేష్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. వర్షాకాలం పశువులకు వ్యాధులు ప్రబలకుండా గాలికుంటువ్యాధి నివారణ వ్యాక్సిన్లు అందజేశారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు కనకరాజు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

ఆలమూరు: రాహు కేతు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి ఆలయం కిటకిటలాడింది. ఆలయ ప్రధానార్చకుడు వెలవలపల్లి చైతన్య ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాహుకేతు ప్రత్యేక అభిషేకాల నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.



పెదపేట రోడ్డును ఆధునికీకరించండి

కొత్తపేట: కొత్తపేట సమితి రోడ్డు మీదుగా వెళ్లే పెదపేట రోడ్డును ఆధునికీకరించండి మహాప్రభో.. అంటూ మంగళవారం పెదపేట గ్రామస్తులు ర్యాలీగా తరలివచ్చి అధికారులకు విన్నవించారు. వివరాల ప్రకారం వాడపాలెం పెదపేట-సమితి రోడ్డు ఛిద్రమై వాహనదారులు, బాటసారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాళ్లు లేచిపోయి వాహనాలు పాడైపోతున్నాయని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఈ రోడ్డుపై దృష్టిపెట్టి ఆధునికీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



మండలపరిషత్ పర్యవేక్షణాధికారికి వినతిపత్రం ఇస్తున్న పెదపేట గ్రామస్తులు

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

ఆలమూరు: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలమూరులో చిన్నారుల వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలమూరు దేవీ థియేటర్ సమీపంలోని వినాయక చవితి పందిరి వద్ద చిన్నారులు వినాయకుడు, సీతా రాముల కృష్ణ ఆంజనేయస్వామి, చిన్నికృష్ణుడు, కుమారస్వామి, శివపార్వతుల వేషధారణలతో అలరించారు. చిన్నారులను వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు తదితరులు అభినందించారు.



చిన్నారుల వేషధారణలు

రవీంద్రభారతిలో గ్రాండ్ పేరెంట్స్ డే

రావులపాలెం రూరల్: రావులపాలెం రవీంద్రభారతి పాఠశాలలో గ్రాండ్‌పేరెంట్స్ డేను నిర్వహించారు. విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్‌ను పాఠశాలకు ఆహ్వానించి వారితో ఎలా మెలగాలనే విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీనివాస్, కిరణ్మయి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



రవీంద్రభారతి పాఠశాలలో గ్రాండ్‌పేరెంట్స్ డే నిర్వహిస్తున్న దృశ్యం





దేవరపల్లిలో పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం, ఆత్రేయపురంలో వేడుకలు

ఘనంగా క్రీడా దినోత్సవం

ఆత్రేయపురం: జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆత్రేయపురం మహాత్మాగాంధీ హైస్కూలులో హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పీఎస్ రాజు, ఎస్ఏ జేమ్స్ రత్నప్రసాద్ క్రీడల్లో ప్రతిభ చాటుతున్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ దేవమణి, పీఈటీ రవిరాజు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాదినోత్సవం

రావులపాలెం రూరల్: దేవరపల్లి జడ్పీ పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయురాలు ఎన్.ప్రమీలాకుమారి, ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీహరి పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం: ప్రసిద్ధిగాంచిన హనుమాన్ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, లొల్ల, ర్యాలి, బొబ్బర్లంకలోని హనుమాన్ ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వినాయకచవితి పందిళ్లలో అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ఆలమూరు: ఆలమూరు మండలం చెముడులంకలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు మండల కాపు సంఘం నాయకులు ఆర్థిక సాయం, బియ్యం అందజేశారు. కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామానుజుల శేషగిరిరావు ఆధ్వర్యంలో రూ.పదివేలు, బియ్యంను బాధితులు నాగిరెడ్డి మల్లయ్య, పీతా రామయ్యల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, దూలం రామలింగేశ్వరరావు, ఎలుగుబండి సాయిబాబు, మెండు శ్రీనివాస్, చల్లా భూషణం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎంతో మేలు

ఆత్రేయపురం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు గర్భిణులకు ఎంతో మేలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు మెడికల్ కిట్లను అందజేశారు. ప్రభుత్వం గర్భిణులకు ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య సేవలు అందజేశారు. సూపర్‌వైజర్ సూర్యనారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

50 రకాల పిండి వంటలతో నైవేద్యం

ఆలమూరు: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలమూరు పురాణ పండవారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ వద్ద మంగళవారం 50రకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. స్థానిక మహిళలు స్వామివారికి ఇష్టమైన పిండి వంటలను తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు. మండలంలోని పలు గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.





గాయపడిన రాజు

పంది దాడిలో వ్యక్తికి గాయాలు

రాయవరం: మండలంలోని మాచవరంలో పందిదాడిలో మంగళవారం వ్యక్తికి గాయాలైనట్టు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన పసుపులేటి రాజు వ్యవసాయకూలీగా జీవిస్తున్నాడు. ఉన్నత పాఠశాల సమీపంలో శ్రీహరి కాలనీ దగ్గరలోని పొలాల్లోకి గడ్డిని తీసుకువచ్చేందుకు వెళ్తున్నాడు. రాజుపై పంది దాడిచేసి గాయపర్చింది. గాయపడిన రాజును స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్యాదేవి బాధితుడికి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం కాకినాడ తరలించారు. ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి కొల్లివెంకట్రావును వివరణ కోరగా పందులను గ్రామానికి దూరంగా తరలించే చర్యలు తీసుకుంటామన్నారు.

నేటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

రాయవరం: పశువుల్లో వచ్చే గాలికుంటువ్యాధి నివారణకు ఈనెల 30 నుంచి మండలంలోని గ్రామాల్లో టీకాలు అందజేయనున్నట్టు మంగళవారం పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ ఎం.రామకోటేశ్వరరావు తెలిపారు. ఈనెల 30న లొల్ల, 31న కురకాళ్ళపల్లి, 1న కూర్మాపురం, 2న వెంటూరు, 4న వెంటూరు, 5,6 తేదీల్లో చెల్లూరు, 7,8 తేదీల్లో పసలపూడి, 9న రాయవరం, 11న వెదురుపాక, 12న వి.సావరం, 13న నదురుబాద గ్రామాల్లో గాలికుంటువ్యాధి నివారణ టీకాలు అందజేయనున్నట్టు చెప్పారు. మాచవరం, సోమేశ్వరం గ్రామాల్లో టీకాలు అందజేస్తే షెడ్యూల్‌ను త్వరలో ప్రకటించనున్నట్టు ఏడీ తెలిపారు.



ధ్యాన్‌చంద్‌కు నివాళులు

కపిలేశ్వరపురం: మండలంలోని కాలేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. హెచ్‌ఎం జీవీపీ రంగారావు, పీఈటీ దాసరి నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం పీఈటీ నారాయణరావు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

రేపు జాబ్‌మేళా

కపిలేశ్వరపురం: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 31న ధవళేశ్వరంలో ఉన్న క్వాయర్‌బోర్డులో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు వెలుగు ఏపీయం సన్నిబాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రక్ష సెక్యురిటీ సర్వీసెస్ నందు శిక్షణ ఇచ్చి సెక్యూరిటీ గార్డ్‌గా ఉపాధి కల్పిస్తామన్నారు. 10వ తరగతి పాసై 166 సెంటీమీటర్లు ఎత్తుకలిగి ఉండాలని 19 నుంచి 30ఏళ్లలోపు పురుషులు మాత్రమే అర్హులన్నారు. జీతం రూ.12వేలు ఆపైన ఉంటుందని అర్హత కలిగిన అభ్యర్థులు ఉదయం 9కు బయోడెటా, ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, విద్యార్హత నకళ్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9704749704 లేదా 0884- 2378490 నంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

గోశాల ముసుగులో అక్రమ నిర్మాణం

మండపేట: ద్వారపూడి పంచాయతీ బంగారమ్మపేటలో ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గోశాల పేరిట పక్కాభవనం నిర్మిస్తున్నాడు. గోశాల ముసుగులో డబుల్ బెడ్‌రూం గదులతో నిర్మించడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ నిర్మాణం పంచాయతీ స్థలంలో జరుగుతోందని, అనుమతులు లేవని పంచాయతీ కార్యదర్శి చెప్పడంతో ప్రజలు అవాక్కయ్యారు. నిర్మాణం చేయడానికి వీలులేదని యజమానికి నోటీసులిచ్చారు. రాత్రి సమయంలో పనులు చేస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. నాయకుల ఆశీస్సులతో పనులు సాగుతున్నాయని సమాచారం. విలువైన పంచాయతీ స్థలాన్ని కబ్జాదారుడి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ద్వారపూడి పంచాయతీ కార్యదర్శి సుబ్బారావును వివరణకోరగా కాలనీలో నిర్మిస్తున్న గోశాలకు ఎటువంటి అనుమతులు లేవని, పనులు నిలిపివేయాలని నోటీసు ఇచ్చామన్నారు. పంచాయతీ స్థలంలో నిర్మిస్తున్న కట్టడాన్ని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న పక్కా భవనం

డిజిటల్ లిటరసీపై డ్వాక్రా సంఘాలకు అవగాహన



సోమేశ్వరంలో డిజిటల్ లిటరసీపై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పిస్తున్న చిత్రం

రాయవరం: మండలంలోని సోమేశ్వరంలో మంగళవారం డిజిటల్ లిటరసీపై మంగళవారం డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ వై.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిజిటల్ లిటరసి జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మిమాధవన్ మాట్లాడుతూ డ్వాక్రామహిళలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. డ్వాక్రా మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెట్ చేయడంపై అవగాహన కల్పించారు. మాజీ సర్పంచ్ వై.ఆర్కే. పరమహంస, పంచాయతీ వనరుల కేంద్రం జిల్లా రిసోర్సుపర్సన్ మేడపాటి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మోడల్‌విలేజ్‌గా ఎంపికైనందున స్వచ్ఛ సోమేశ్వరంగా ఏ విధంగా తీర్చిదిద్దాలి, తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం డ్వాక్రామహిళలు తయారు చేసిన కుట్లు, అల్లికలు, ఇతర వస్త్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న గణనాధులు

మండపేట: వీధివీధిన కొలువైన గణనాధులు ఆకట్టుకుంటున్నాయి. మండపేటలోని నాయుళ్ల వీధిలో ముగ్గురు విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పేరిట తయారు చేసిన అంక్షితల వినాయకుడు ఆకట్టుకుంటున్నాడు. పేపరు, మెదా, పసుపు కలిపిన అంక్షితలతో వినాయకుడిని తయారు చేశారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన విగ్రహం కూడా భక్తులను ఆకర్షిస్తోంది. నిత్యపూజలతో వినాయక పందిళ్లు భక్తులతో సందడిగా ఉంటున్నాయి.





చెరువులను తలపిస్తున్న రోడ్లు

మండపేట: మండలంలోని ద్వారపూడిలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వస్త్రమార్కెట్ నుంచి బంగారమ్మకాలనీకి వెళ్లే రహదారి, పాత పశువుల సంత వద్ద రోడ్డు చెరువును తలపిస్తోంది. వానపడితే నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో పలుచోట్ల పంచాయతీరాజ్ రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ద్వారపూడిలో చెరువును తలపిస్తున్న రహదారి



మాజీ క్రీడాకారులను సత్కరిస్తున్న కుమార్‌బాబు

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

మండపేట: ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా క్రీడాకారులు ఆటల్లోరాణించి, దేశానికి పేరు తీసుకురావాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.సాయికుమార్‌బాబు అన్నారు. మండపేటలో ఏడిద రోడ్డులో ఉన్న ఎస్.వీ.ఎస్.ఆర్ హైస్కూల్‌లో ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంధ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. జాతీయక్రిడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన క్రీడాకారులు నూని మాచర్రరావు, కుంచే రమేష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం సీతామహలక్ష్మి, ఉపాధ్యాయులు పీఈటీ ఎం.వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి రాకేష్ చౌదరి

రోగులకు మెరుగైన సేవలందించాలి

కపిలేశ్వరపురం: గ్రామీణులకు వైద్య, ఆరోగ్య సిబ్బంది మెరుగైన సేవలందించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ సంకాబత్తుల సుబ్బారావు అన్నారు. మండలంలోని అంగర పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి అభివృద్ధిపై వైద్యాధికారి సీహెచ్. రాకేష్‌చౌదరి ప్రజాప్రతినిధులతో చర్చించారు. కంప్యూటర్, ఏసీ రిపేర్, తాగునీటి పంపు, మోటర్ కొనుగోలు, ట్యూబ్‌లైట్స్, ఆక్సిజన్, బెడ్‌షీట్స్, టవల్స్, కర్టెన్స్, ఆసుపత్రి పరికరాలు, సామగ్రి, తదితర వాటి కొనుగోలు కోసం సుమారు రూ.లక్ష ఖర్చు చేసేందుకు తీర్మానించారు. తాత్కాలికంగా పనిచేస్తున్న వైద్యాధికారి రాకేష్‌చౌదరిని రెగ్యులర్‌గా కొనసాగేలా ప్రతిపాదించారు. సమావేశంలో ఎంపీటీసీలు కొండేటి నాగేశ్వర్రావు, సూరంపూడి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు త్రిపురశెట్టి నాని, హెచ్‌ఈ శ్రీకృష్ణ, పీహెచ్‌ఎన్ ఎస్‌ఎల్ కుమారి, ఎంపీహెచ్‌ఎస్ సురేష్ పాల్గొన్నారు.

భక్తాంజనేయుడికి ప్రత్యేక పూజలు

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర ఇనుప వంతెన వద్ద ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి, నూకాలమ్మ ఆలయం వద్ద కొలువై ఉన్న భక్తాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అర్చకులు కొంపెల్ల రాంబాబుశర్మ, ఎస్ఎల్ఎన్‌బీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభిషేకాలు, తమలపాకులు, గంగ సింధూరంతో పూజలు జరిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

తాళ్లరేవు: జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సిడాప్ ఇజిఎం ద్వారా పదో తరగతి ఆపై చదివిన 19 నుంచి 20 ఏళ్లలోపు గ్రామీణ నిరుద్యోగ యువతకు భోజన వసతితో సీడాప్ రిటైల్ ట్రైనింగ్ ప్రోగ్రాం నందు శిక్షణ ఇవ్వనున్నట్టు మంగళవారం జాబ్స్ కో ఆర్డినేటర్ శ్యామ్ ఓ ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు సెప్టెంబరు 1 నుంచి ఇంగ్లిషు, కంప్యూటర్, రిటైల్ నందు శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణకు కావాల్సిన విద్యార్హతల ధ్రువపత్రాల నకళ్లు అందజేయాల్సి ఉంటుంది. రాజమహేంద్రవరం, సామర్లకోట, అమలాపురం శిక్షణాకేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 97047 49704, 94918 61781, 88976 09221 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



మురమళ్ల వీరేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన అఘోరా

మురమళ్లలో అఘోరా

ఐ.పోలవరం: మురమళ్లలో మంగళవారం అఘోరా దర్శనమివ్వడం చర్చనీయాంశమైంది. అఘోరా తన శిష్య బృందంతో కలిసి కారులో భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి సన్నిధికి చేరుకున్నారు. కారు దిగకుండా అందులోనే ఉండిపోవడంతో శిష్యబృందం మాత్రం స్వామిని దర్శించుకున్నారు. మురమళ్ల ప్రాంతానికి వచ్చిన అఘోరాను స్థానికులు ఆశ్చర్యంగా చూశారు.

'ఉపాధి' వేతనాలు చెల్లించాలి: టేకుమూడి

తాళ్లరేవు: ఉపాధిహామీ కూలీలకు వేతన బకాయిలు చెల్లించాలని మంగళవారం సీపీఎం నాయకుడు టేకుమూడి ఈశ్వరరావు తాళ్లరేవులో డిమాండ్ చేశారు. వేసవిలో చేసిన పనులకు సంబంధించి కూలీల వేతనాలు బ్యాంకు ఖాతాలకు జమ కాలేదన్నారు. గతంలో చేసినవాటికి వేతనాలు చెల్లించకుండా కొన్ని గ్రామాల్లో పనులు చేయమనడం అన్యాయం అన్నారు. వేతనాలను బ్యాంకు ఖాతాల నుంచి కాకుండా గతంలోలా పోస్టాఫీసుల ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న చిత్రం

ఉపాధ్యాయులకు సన్మానం

ముమ్మిడివరం: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని పలువురు వక్తలు అన్నారు. అయినాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన తొమ్మిది మంది ఉపాధ్యాయులను గ్రామస్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పి.డేనియేలు అధ్యక్షతన జరిగిన సన్మాన, వీడ్కోలు సభలో ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి అందించిన సేవలను పలువురు కొనియాడారు. బదిలీపై వెళ్లిన వైఎస్ వెంకటేశ్వరరావు, జేకే శేఖర్, వి.పద్మ, పి.శ్రీరామచంద్రవర్మ, జి.బ్రెస్టింగ్‌టన్, కేఎన్‌వీ త్రిమూర్తులు, బి.శ్రీరామచంద్రరాజు, ఎల్ఎన్ఎస్ శాంతి, ఎం.శివకుమార్‌లను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బొంతు నాగరాజు, ఎం.సత్యకుమారి, పి.కృష్ణమూర్తి, డి.లక్ష్మి, ఇందుకూరి పాండురంగరాజు, మట్ట సత్తిబాబు, చిక్కాల అంజి, మోకా రామారావు, పెయ్యల చిట్టిబాబు, దేవరకొండ సుబ్రహ్మణ్యం, సత్తి నూకరాజు, కముజు సురేష్, సాయిబాబు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	**నేనే రాజు నేనే మంత్రి**
శ్రీకృష్ణ	**లై**

విద్యతోనే భవిష్యత్: ఎంపీపీ పద్మ



కేశనకుర్రుపాలెం జడ్పీ పాఠశాల విద్యార్థినికి సైకిల్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఇందుకూరి పద్మ

ఐ.పోలవరం: విద్య ద్వారానే భవిష్యత్ ఆధారపడి ఉందని ఎంపీపీ ఇందుకూరి పద్మ విద్యార్థులకు సూచించారు. బడికొస్తాలో భాగంగా తొమ్మిదో తరగతి విద్యార్థినులకు సైకిళ్లను మంగళవారం ఆమె పంపిణీ చేశారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పలురకాల పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. విద్య విషయంలో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకుని వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవల్సిన అవసరముందన్నారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా జడ్పీ పాఠశాలలో రూ.4,60,151తో ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్, వాలీబాల్, ఖోఖో కోర్టులను ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శీలం పార్వ తి, ఇందుకూరి కేశవరామరాజు, బీర సత్యకుమారి, పొత్తూరి సూరపరాజు, నీటిసంఘ అధ్యక్షుడు గాదిరాజు రామకృష్ణంరాజు, సొసైటీ అధ్యక్షుడు చిలువూరి సుబ్బరాజు, చిక్కం రాంబాబు, గాదిరాజు విశ్వనాధరాజు, కాశి పరివాజ్‌కుమార్, ఎంపీటీసీలు గుత్తుల వెంకటస్వామి, వనచర్ల వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం ఎం.మహాలక్ష్మి పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ ధ్వంసం..వాకర్స్ ఇబ్బందులు

ముమ్మిడివరం: ముమ్మిడివరంలో ప్రజలకు వాకింగ్ సౌకర్యం కల్పించేందుకు నిర్మించిన వాకింగ్ ట్రాక్ ధ్వంసం కావడంతో వాకర్స్ తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. పట్టణ ప్రజలకు వాకింగ్ సౌకర్యం కల్పించేందుకు 2010లో అప్పటి మంత్రి పినిపే విశ్వరూప్ పోలమ్మచెరువు వాటర్ స్టోరేజి ట్యాంకు చుట్టూ 1100 మీటర్ల మేర రూ.1.70 కోట్లతో వాకింగ్ ట్రాక్‌ను నిర్మించారు. వాకింగ్ చేయడానికి ఎంతో అనుకూలంగా ఉండేది. నిర్మాణం జరిగిన రెండేళ్లకే ధ్వంసమైంది. 2012 ఆగస్టులో కురిసిన అధికవర్షాలకు ట్యాంకు చుట్టూ ఉన్న గట్టు దిగబడింది. సిమెంట్ టైల్స్ ధ్వంసమయ్యాయి. గట్టు 60 మీటర్ల పొడవున రెండున్నర మీటర్లలోతు కుంగిపోయింది. దీంతో స్టోరేజి ట్యాంకు రక్షణగోడ కూడా బీటలువారింది. దీని వల్ల వాటర్‌స్టోరేజి ట్యాంకు ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. జేఎన్‌టీయూకే ప్రొఫెసర్లు, ఉన్నతస్థాయి ఇంజనీరింగ్ అధికారులు కుంగిన వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు లోపించడం వల్లే గట్టు కుంగిందని వారు అప్పుడే తేల్చిచెప్పారు. వాకింగ్ ట్రాక్ కుంగి ఆరేళ్లైనా నేటికీ మరమ్మతులు చేపట్టిన దాఖలాలు లేవు. ప్రజలు, టీడీపీ నాయకులు వాకింగ్ ట్రాక్ సమస్యను ప్రస్తుత ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు దృష్టికి తీసుకెళ్లారు. వాకింగ్ ట్రాక్ కుంగిన ప్రాంతాన్ని



పరిశీలించి ట్రాక్ పునర్నిర్మాణం, పార్కు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. రిలయన్స్ సంస్థ సహాయంతోపాటు నీరు-చెట్టు పథకంలో నిధులు సమీకరించి వాకింగ్ ట్రాక్ పునర్నిర్మాణం, పార్కు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇది జరిగి ఏడాది కావస్తున్నా ఆ పని నేటికీ కార్యరూపం దాల్చలేదు. వాకింగ్ ట్రాక్ లేకపోవడంతో పట్టణంలోని వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాకింగ్ ట్రాక్ తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



జీవామృత ఎరువుల తయారీపై అవగాహన కల్పిస్తున్న సత్యాదేవి

జీవామృత ఎరువుల తయారీపై శిక్షణ

ఐ.పోలవరం: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు జీవ అమృత ఎరువుల తయారీపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. వ్యవసాయాధికారుల బృంద సభ్యులు కేశనకుర్రు, తిల్లకుప్ప గ్రామాల్లో మంగళవారం పర్యటించి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కేశనకుర్రు గ్రామానికి చెందిన రైతు వాండ్రశి రామారావు పొలం లో జీవ అమృత ఎరువులతయారీ శిక్షణ ఇచ్చారు. ఘన, ద్రవ జీవామృతంపై రైతులకు అవగాహన కల్పించారు. ఆవుపేడ, ఆవుమూత్రం, బెల్లం, శనగపిండి, గట్టుమన్ను మిశ్రమంతో ఘన జీవామృతం తయారుచేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం.సత్యాదేవి, ఎంపీఈవోలు జయబాబు, గుణశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంతాపం

ముమ్మిడివరం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీసర్పంచ్ గుద్దటి వెంకట్రావు మృతి పట్ల ముమ్మిడివరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంతాపం వ్యక్తం చేసింది. స్థానిక జడ్పీ అతిథిగృహంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గంగిరెడ్డి త్రినాథరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన సంతాపసభలో వెంకట్రావు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. 60 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించారన్నారు. తొలుత సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించింది. వెంకట్రావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో పెన్మెత్స జగ్గప్పరాజు, గోదశి నాగేశ్వరరావు, పి.ఉదయభాస్కరవర్మ, వడ్డి నాగేశ్వరరావు, కాశి లక్ష్మణస్వామి, మానేపల్లి సత్యనారాయణ, గణేశుల బ్రహ్మానందం, కాశి అచ్యుతరామయ్య, కాశి శ్రీనివాసరావు, కొండేపూడి లక్ష్మణరావు పాల్గొన్నారు.

వ్యక్తిపై భార్యాభర్తల దాడి

ముమ్మిడివరం: వీధి కుళాయి వద్దకు నీళ్లు పట్టుకోవడానికి వెళ్లిన తమ పిల్లలను ఎందుకు దూషించారని ప్రశ్నించినందుకు తనపై దాడిచేశారని అయినాపురానికి చెందిన పచ్చిమాల వీరవెంకటసత్యనారాయణమూర్తి పోలీసులకు ఫిర్యాదుచేశారు. సత్యనారాయణమూర్తి పిల్లలు సోమవారం సాయంత్రం పంచాయతీ కుళాయి వద్దకు నీళ్లు పట్టుకునేందుకు వెళ్లగా, పచ్చిమాల బాలయ్య, అతడి భార్య రామలక్ష్మి, పిల్లలను దూషించారని, అడిగేందుకు తాను వెళ్లగా భార్యాభర్తలు కర్రతో దాడిచేసి గాయపర్చారని సత్యనారాయణమూర్తి ఫిర్యాదుచేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ దంగేటి ఏడుకొండలు తెలిపారు.

పంది దాడిలో వ్యక్తికి గాయాలు

రాయవరం: మండలంలోని మాచవరంలో పందిదాడిలో మంగళవారం వ్యక్తికి గాయాలైనట్టు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన పసుపులేటి రాజు వ్యవసాయకూలీగా జీవిస్తున్నాడు. ఉన్నత పాఠశాల సమీపంలో శ్రీహరి కాలనీ దగ్గరలోని పొలాల్లోకి గడ్డిని తీసుకువచ్చేందుకు వెళ్తున్నాడు. రాజుపై పంది దాడిచేసి గాయపర్చింది. గాయపడిన రాజును స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్యాదేవి బాధితుడికి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం కాకినాడ తరలించారు.

తెలుగుభాషా దినోత్సవం

ముమ్మిడివరం: తెలుగుభాషను వ్యవహారిక భాషలోకి మార్చి సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకొచ్చిన గిడుగు రామ్మూర్తిపంతులు జయంతిని ముమ్మిడివరంలో డాక్టర్ రావుబహుద్దూర్ మహిళా కళాశాలల విద్యార్థినులు ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ వైవీ రమణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగు పండితులు ఏనుగుల రమణమూర్తి, నిట్టల గాయత్రిలను విద్యార్థినులు పూలమాలలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ వైవీ రమణమూర్తి మాట్లాడుతూ గ్రాంధిక భాషకు బదులు వ్యవహారిక భాషలో తెలుగును రచించడం వల్ల ప్రతి ఒక్కరూ భాషపై ఆసక్తిని, పట్టును సాధించుకోగలిగారన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ టీఎస్‌కే చక్రవర్తి, డైరెక్టర్ గణేశుల బ్రహ్మానందం, అధ్యాపకులు పి.ఆనంద్, వై.వీరాస్వామి, ఎస్.వెంకటేశ్వరరావు, ఎం.నరసింహమూర్తి, పి.గోపాలకృష్ణ, ఎల్.తరుణ్,



తెలుగు టీచర్లను సన్మానిస్తున్న విద్యార్థినులు

కె.సత్యనారాయణ, జి.వాసు, కె.అనూష తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాదినోత్సవం

కళాశాలలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు. భారత హాకీ ఆటగాడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ భారత్ ఒలింపిక్స్‌లో ఆరు బంగారుపతకాలు గెలుచుకున్నారు. అందులో ధ్యాన్‌చంద్ మూడు ఆటలకు కెప్టెన్‌గా ఉండటం విశేషమన్నారు. అర్జున్, ద్రోణాచార్య అవార్డులను గెలుచుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రిన్సిపాల్ రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యతోపాటు ఆటపై ఆసక్తిని పెడితే ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని పొందగలుగుతారన్నారు.



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో మంగళవారం 354 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.4లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.15వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	25
ఓల్డ్‌సీసీ	47	17
న్యూసీసీ	47	12
ప్రకాశ్‌సదన్	86	8
ఎస్‌జీహెచ్	59	20
హరిహరసదన్	140	65
సత్యనికేతన్	60	28
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి మంగళవారం 461మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.42949ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.11595 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్ రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్ రైతు ధర రూ.3.59

పటిష్ట భద్రత నడుమ..

మున్సిపోలింగ్

చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసిన ఎలక్షన్



ఘర్షణ చోటు చేసుకున్న నేపథ్యంలో ఏటిమొగలో పరిస్థితిని సమీక్షిస్తున్న ఏఎస్పీ దామోదర్

కాకినాడ క్రైం: కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని హోరాహోరీ ప్రచారం సాగించిన విషయం తెలిసిందే. వ్యూహ ప్రతివ్యూహాలతో అభ్యర్థులందరూ ఓటర్లను ఆకర్షించేందుకు సర్వశక్తులను ఒడ్డారు. ఈనేపథ్యంలో తమ పార్టీదే విజయం అని ఒకరు, కాదు తామే విజయఢంకా మోగిస్తామని మరికొందరు ఎవరి ధీమా వారు వ్యక్తం చేయగా ప్రధాన పార్టీల టిక్కెట్ రాని వారు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బరిలో నిల్చుని తమదే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేశారు.

కాకినాడ నగరంలో మొత్తం 50 డివిజన్లు ఉండగా 48 డివిజన్లకు ఎన్నిక ఖరారైంది. ఈ నేపథ్యంలో అన్ని డివిజన్లలోను ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసుశాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ఎన్నికలు జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉపయోగించారు. ముందు జాగ్రత్తగా 1200మంది బలగాలను నియమించారు. ఎస్పీ విశాల్ గున్ని ఆదేశాలతో అడిషనల్‌ఎస్పీ ఏఆర్ దామోదర్ నేతృత్వంలో నిఘా నీడలో అల్లరి మూకలు పోలింగ్ స్టేషన్ల దరికి చేరకుండా ఓటర్లను ప్రలోభ పెట్టకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటుచేశారు. ఎస్పీ విశాల్ గున్ని పోలింగ్ జరుగుతున్న అన్ని కేంద్రాలను, బూత్‌లను నేరుగా వెళ్లి పరిశీలించారు. అయినా ఎక్కడో ఒకచోట అధికార ప్రతిపక్ష అభ్యర్థుల మధ్య చోటు చేసుకున్న చిన్న సంఘటనలను ఇరుపక్షాల అనుచరులు రెచ్చగొట్టే ధోరణి అవలంబించడంతో శాంతిభద్రతలకు కొంత విఘాతం కలిగింది. 14వ డివిజన్ అయిన ఏటిమొగలో వైసీపీ అభ్యర్థికి, టీడీపీ అభ్యర్థికి మధ్య ఘర్షణ జరగడంతో ఒకదశలో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొని తోపులాటకు దారి తీసింది. విషయం తెలిసిన వెంటనే అడిషనల్ ఎస్పీ ఏఆర్ దామోదర్ ఏటిమొగకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వ్రావు తన ఓటు హక్కును వినియోగించుకుని పక్కనే ఉన్న 14వ డివిజన్ పోలింగ్‌స్టేషన్‌కు రావడంతో ఆయన ఓటర్లను ఆకర్షించడానికే వచ్చారంటూ వైసీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో తిరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం ఏఎస్పీ ఇరువర్గాలను వారించడంతో వివాదం సద్దుమణిగింది. 9వ డివిజన్‌లో వైసీపీ అభ్యర్థి కంపర రమేష్, బీజేపీ అభ్యర్థి యెనిమిరెడ్డి మాల కొండయ్య అనుయాయుడుపై దాడిచేయడంతో రాజారామ్మోహన్ రాయ్ నగర్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అన్నిపోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెడుతున్నారన్న అపోహతో పోటీ చేస్తున్న అభ్యర్థుల మధ్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాంతో పోలీస్ శాఖ ఊపిరి పీల్చుకుని రిలాక్స్ అయింది.

20వేల ఓట్ల గల్లంతు!

డివిజన్ మార్పులతో ఓటర్లలో అయోమయం

44వ డివిజన్ ఓటర్లకు 47లో.. 47వ డివిజన్ ఓటర్లకు 44లో పోలింగ్ బూత్‌లు

ఓటర్ ఐడీ ఉన్నా.. జాబితాలో లేని పేర్లు.. నిరాశగా వెనుతిరిగిన ఓటర్లు

కాకినాడ(ఆంధ్రజ్యోతి): ఏడేళ్ల తర్వాత జరిగిన కాకినాడ నగరపాలకసంస్థ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు గల్లంతయ్యాయి. ఈ సంఖ్య 20వేల వరకు ఉండవచ్చని తెలుస్తోంది. మొత్తం 50 డివిజన్‌లకు జరగాల్సిన ఎన్నికలు కోర్టులో పెండింగ్ ఉన్న కేసువల్ల 2, 48 డివిజన్‌లకు ఎన్నిక నిర్వహించలేదు. దీంతో డివిజన్‌ల పరిధి వాటి భౌగోళిక స్వరూపం మారింది. దీంతో 2005లో జరిగిన ఎన్నికల్లో అప్పట్లో 39వ డివిజన్‌గా ఉన్న కచేరిపేట 37వ డివిజన్‌గా మారింది. 46వ డివిజన్, ఇప్పుడు 44వ డివిజన్‌గా, 49వ డివిజన్ 47వ డివిజన్‌గా మార్పు చెందింది. మొత్తం అన్ని డివిజన్‌ల సర్వరూపాలు మారిపోవడంతో ఓటర్లు గందరగోళానికి గురయ్యారు. దుమ్ములపేట, పర్లోవపేట, సంజయ్‌నగర్ ప్రాంతాలు గతంలో 10, 11, 12 డివిజన్‌లుగా ఉండగా ఇప్పుడు 10, 11, 12, 13 డివిజన్‌లుగా మారాయి. దీంతో ఓటర్లు దుమ్ములపేట, ఏఎమ్‌జీ పోలింగ్ కేంద్రాల వద్దకు అటు, ఇటు తిరిగి ఓటు ఎక్కడ ఎందో తెలీక నిరుత్సాహపడ్డారు. నగరంలో 2,29,373మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,48,598 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో మధ్యాహ్నంలోపు 40శాతం పోలింగ్ జరిగింది. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఓటర్లు రాక పోలింగ్ కేంద్రాలు వెలవెలబోయాయి. కొందరు తమ వద్ద ఉన్న ఓటర్ ఐడీ కార్డు తీసుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయడానికి ప్రయత్నించగా అక్కడ పోలింగ్ ఆఫీసర్ వద్ద ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశగా వెనుతిరిగారు. కొన్నిచోట్ల పోలీస్‌సిబ్బంది స్లిప్‌లు లేవని ఓటర్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదు.

_ఇంటింటి సర్వేలో లెక్క తేలలేదు_

రెండునెలలక్రితం ఎన్నికల సిబ్బంది ఇంటింటి సర్వే చేశారు. ఆ సమయంలో ఓటుహక్కు కలిగిన ఓటర్లు అందుబాటులో లేకపోవడంతో వారి ఓట్లు జాబితా నుంచి తొలిగించారు. అటువంటి వారికి ఓటర్ ఐడీ కార్డు ఉన్నా, ఓటు వేసే అవకాశం దక్కలేదు. ఈ విధంగా 20వేలమంది ఓటర్లు ఐడీ కార్డు ఉన్నా ఓటు వేయలేకపోయారు.

నైతిక విలువలకు తిలోదకాలిచ్చారు: మాజీ మంత్రి ముత్తా

సామర్లకోట(కాకినాడ అర్బన్): నగరపాలక సంస్థ ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేస్తూ భారతీయ జనతా పార్టీ నైతిక విలువలకు పూర్తిగా తిలోదకాలిచ్చిందని మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ ఆరోపించారు. కాకినాడ నగరంలోని 39వ వార్డు పరిధి రామారావుపేట మునిసిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మాజీ మంత్రి ముత్తా కుటుంబసమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ అంటేనే నైతిక విలువలకు నిదర్శనం అంటూ ప్రకటనలు గుప్పించి నేడు ఎన్నికల్లో ఆ పదానికి అర్థం లేకుండా చేశారన్నారు. పైస్థాయి నుంచే పెద్ద ఎత్తున డబ్బులు దిగుమతి కావడంతో ఓటర్లకు పెద్ద ఎత్తున పంపిణీ చేశారని ఆరోపించారు.

ఆరోగ్యకరమైన పంటల దిగుబడులకు..

పచ్చిరొట్ట ఎరువులు మేలు

అమలాపురం రూరల్: కాల ప్రవాహంలో అధిక దిగుబడులు సాధించడమే లక్ష్యంగా మారిపోయింది. ఇందుకోసం రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరిగిపోయింది. దీనివల్ల జల, వాయు కాలుష్యంతోపాటు భూమికూడా కాలుష్యవ్యర్థాలతో పాడైపోతోంది. పరిస్థితిని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించేందుకు ఎన్నెన్నో పథకాలను అమలుచేస్తోంది. రాయితీలపై వర్మీకంపోస్టు యూనిట్లు అందజేస్తున్నారు. సంప్రదాయ సాగువైపు రైతులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇటీవలకాలంలో సంప్రదాయ సాగులో భాగంగా పలువురు రైతులు పచ్చిరొట్టను సాగుచేస్తున్నారు. పండించిన పచ్చిరొట్టను ఎరువుగా వినియోగిస్తున్నారు. దీని వినియోగంతో తిరిగి పాత పద్ధతుల వైపు ఇప్పుడిపుడే రైతులు అడుగులు వేస్తున్నారు. సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత ప్రచారం సాగిస్తున్నారు.

_ఏపుగా పెరిగిన జీలుగు పంట: కొలిశెట్టి త్రిమూర్తులు, రైతు, జనుపల్లి_

ఎకరం విస్తీర్ణంలో జీలుగు పంట పండించాను. పచ్చిరొట్ట ఎరువుగా జీలుగు ఎంతో ఉపయోగపడుతుంది. పూర్వపు రైతులు పశువుల వ్యర్థాలు, పచ్చిరొట్ట ఎరువులు వేసి ఆరోగ్యకర పంటలు పండించేవారు. పెరట్లో పెంట, పేడ, మేక ఎరువులను వాడే తీరిక నేటి రైతులకు లేదు. ఇటువంటి ఎరువులు అంతగా దొరికే పరిస్థితులు లేవు. రసాయనిక ఎరువుల వినియోగంవల్ల పంట దిగుబడులు పెరగవచ్చునేమో గానీ తద్వారా ప్రజారోగ్యం క్షీణించడం ఖాయం. సేంద్రియ సాగుకే రైతులు మొగ్గు చూపాలి.



సాగునీటి అవసరం అంతగా ఉండదు : అప్పారి వెంకటరమణ, రైతు

రబీ సాగుకు నీటిఇబ్బందులు వస్తున్నాయి. సాగులో పచ్చిరొట్ట ఎరువును వినియోగించడంవల్ల నీటి ఎద్దడి వచ్చినా ఇబ్బంది ఉండదు. అంతర పంటలుగా ఇటువంటి పైర్లను చల్లుకుని, మాసూళ్ల అనంతరం దుక్కిదున్నడం ద్వారా భూములు సారవంతమవుతాయి.

పచ్చిరొట్ట ఎరువుల లాభాలు: ఎన్‌వీవీ సత్యనారాయణ, వ్యవసాయాధికారి

పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడంవల్ల భూమి సారవంతమవుతుంది. ఎరువుల వినియోగంద్వారా ఎన్నో ఉపయోగాలున్నాయి.

- భూసారాన్ని పరిరక్షిస్తుంది. భూసారం పెంపుతో ఆరోగ్యకరమైన దిగుబడులొస్తాయి. భూమిలో ఆమ్లత్వం, క్షారత్వం తగ్గించి నేలను తటస్థ స్థితిలో ఉంచుతాయి. నీటిని నిలుపుకునే శక్తిని మెరుగుపరుస్తాయి. నేలలో ఉండే సూక్ష్మ జీవుల సంతతిని అభివృద్ధి చేస్తాయి. భూసారాన్ని పరిరక్షించే భౌతిక, రసాయనిక వాతావరణాన్ని మొక్కలకు అనుకూలంగా మారుస్తాయి. రసాయనిక ఎరువులు సమర్థవంతంగా వినియోగించబడతాయి. నత్రజని ఎరువుల వినియోగంలో 20 నుంచి 30 శాతం ఆదా అవుతుంది.

ఎన్నికల నిర్వహణలో యంత్రాంగం పూర్తిగా విఫలం: డీసీసీ అధ్యక్షుడు నానాజీ

కాకినాడ కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ విమర్శించారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నోటా ఈవీఎంల్లో ఉండగా పాత ఈవీఎంలతో అది లేకుండా పోలింగ్ జరపడం సరికాదన్నారు. పోలింగ్‌ఏజెంట్లకు పాస్‌లు, వాహనాలకు అనుమతి, ఓటర్లకు స్లిప్పులు ఇవ్వడంలో అధికారుల వైఫల్యం తేటతెల్లమైందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి ఒక్క ప్రక్రియ కూడా సరిగా చేపట్టలేదన్నారు. డివిజన్లవారీగా ఓటర్ల జాబితాలను గందరగోళంగా తయారు చేశారన్నారు. ఒకే ఇంట్లో నలుగు రు ఓటర్లు ఉంటే వీరి ఓట్లు వేర్వేరు డివిజన్లలో చేర్చారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు కార్పొరేషన్ ఎన్నికల్లో గల్లంతయ్యాయన్నారు. దీనికితోడు టీడీపీ, బీజేపీ, వైసీపీ ఓటర్లను ప్రలోభపెడుతూ డబ్బువెదజల్లాయన్నారు. అయినా కాంగ్రెస్ అభ్యర్థులకు గణనీయంగా ఓట్లు లభించనున్నాయన్నారు. కొన్నిడివిజన్లలో ప్రత్యర్థుల విజయావకాశాల్ని దెబ్బతీస్తామన్నారు.

విద్యుత్‌శాఖ ఏడీఈగా శివరామకృష్ణ

సామర్లకోట: సామర్లకోట విద్యుత్ శాఖ ఏడీఈగా శివరామకృష్ణ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఏడీఈగా పనిచేసిన ఎల్.రఘురాజు కొత్తపేటకు బదిలీకాగా, కొత్తపేట నుంచి శివరామకృష్ణ సామర్లకోటకు వచ్చారు. మంగళవారం ఏడీఈ కార్యాలయ ఆవరణలో టౌన్, రూరల్ ఏఈలు సుధాకర్, ఈశ్వర్‌ప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా నూతన ఏడీఈని కలిసి అభినందించారు. విద్యుత్ కాంట్రాక్టర్ పిట్టా సత్యనారాయణ తదితరులు అభినందించారు.



మహనీయుల ఆదర్శాలు స్ఫూర్తిదాయకం

ఘనంగా తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవం

సామర్లకోట: మాతృభాష, జాతీయ క్రీడా దినోత్సవాలు పురస్కరించుకొని సామర్లకోట యర్రగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల సమక్షంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గిడుగు వెంకట రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్ర పటాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు.సత్యనారాయణ తదితరులు పూలమాలలు వేశారు. తెలుగు వ్యవహారిక భాషాభివృద్ధికి రామమూర్తి చేసిన సేవలను కొనియాడారు. క్రీడారంగానికి ధ్యాన్‌చంద్ చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని, విద్యార్థులు మరింత రాణించాలన్నారు. పాఠశాల తెలుగు భాషా ఉపాధ్యాయులు శ్రీదేవి, ఐశ్వర్య, ఉమా రాజేశ్వరి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను వివరించారు. పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు తాళ్లూరి వైకుంఠం మాట్లాడుతూ జాతీయ పతాకం గొప్పతనం, ఒలింపిక్స్ క్రీడలలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చూపిన ప్రతిభను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

అయోధ్య రామపురం మున్సిపల్ పాఠశాలలో..

తెలుగుభాషను నిర్లక్ష్యం చేస్తే జాతి ఉనికికే ప్రమాదమని అయోధ్య రామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయిరామకృష్ణ పేర్కొన్నారు. గిడుగు రామమూర్తి జయంతి పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం మంగళవారం సాయంత్రం పాఠశాలలో నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. నన్నయ్య, తిక్కన, ఎర్రన్న గిడుగు, పోతన, గురజాడ బృందాలను ఏర్పరచి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, ఎఎల్‌వి.కుమారి, పీఈటీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వైఎంహెచ్ పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



వినాయకుడికి వెండి తొండం

పెద్దాపురం: స్థానిక గణేష్ నగర్‌లో వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా మంగళవారం స్వామివారికి వెండి తొండాన్ని బహూకరించారు. మూడు వందల గ్రాముల బరువు ఉన్న ఈ వెండి తొండాన్ని దర్గా సెంటర్‌లోని మేకా గుర్రయ్య అందజేశారు. మంగళవారం స్వామి వారికి వెండి తొండాన్ని అలంకరించారు.

ఎక్సైజ్ దాడులు

పెద్దాపురం: స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలో మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించి అయిదుగురు నిందితులను అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం గండేపల్లి మండలం ఉప్పలపాడుకు చెందిన గుత్తుల వారబ్బాయి, తలారి మూలయ్యలను, రంగంపేట మండలం దొడ్డిగుంటకు చెందిన చెల్లుబోయిన రాధాకృష్ణ, వార రత్నరాజు, సింగంపల్లికి చెందిన కేతా రమణలను సారా కలిగి ఉన్న అభియోగంపై అరెస్టు చేశారు. వీరి నుంచి మొత్తం 25లీటర్ల సారా, పదిహేడు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను స్థానిక మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా పదిహేను రోజుల రిమాండ్ విధించారు. పి.నాగభూషణం ఆదేశాల మేరకు ఎస్‌ఐలు ఎన్.కృష్ణప్రసాద్, పి.నాగసుబ్రహ్మణ్యం, పి.సూర్య రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల యాజమాన్యంతో అధిక దిగుబడులు

సామర్లకోట: సరియైన సమయంలో కావలసిన ఎరువుల వినియోగంతో పోషకాల సమతుల్యత పాటించి ఖరీఫ్ వరి సాగులో అధిక దిగుబడులు పొందవచ్చని కాకినాడ వ్యవసాయ సహాయ సంచాలకురాలు భవాని పేర్కొన్నారు. ఎరువుల యాజమాన్యంపై మంగళవారం సామర్లకోటలో రైతులకు సూచనలు చేశారు. వాతావరణ పరిస్థితులు , సీజన్, నేల లక్షణాలు, భూ సారం ఆధారంగా రైతులు పోషక మోతాదులను వినియోగించాలని ఏడీ సూచించారు.

● **సూక్ష్మపోషక లోపాలు**

● **జింక్ లోపం:**

వరిలో జింక్ లోపం అక్కడక్కడా ఉండడంతో రైతులు సకాలంలో గుర్తించాలన్నారు. ముఖ్య పోషకాలు తగినంత వేసినప్పటికీ మొక్క నిలదొక్కుకోకపోవడం, మొక్క పసుపురం గులో ఉండడం, పిలకలు రావలసినన్ని సంఖ్యలో రాకపోవడం వంటి లక్షణాలు వరి పంటలో జింక్ లోపాన్ని సూచిస్తాయన్నారు. లోప లక్షణాలు గుర్తించడంలో భాగంగా ఆకు మొదటి భాగంలోని మధ్య ఈనె ఆకుపచ్చ రంగు కోల్పోయి పసుపు రంగులోకి మారుతుందన్నారు. తగినంత నత్రజని వాడినప్పటికీ పైరు ఒక రకమైన పసుపుపచ్చగా కనిపిసుందన్నారు. ఈ లోప నివారణకు ఎకరాకు 30 కిలోల జింక్ సల్ఫేట్ వేయడం గాని 0.2 శాతం జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పైరుపై 4,5 రోజుల తేడాతో 2,3 దఫాలు పిచికారీ చేసి లోపాన్ని సవరించుకోవచ్చన్నారు. ఎకరాకు 200 లీటర్ల ద్రావణాన్ని ఉపయోగించి మొక్క బాగా తడిచేటట్టు పిచికారీ చేయాలన్నారు.

ఎరువుల వాడకంలో మెలకువలు



భవాని,ఏడీఈ

● భూసార పరీక్షల ద్వారా నిర్ణయించిన పోషక మోతాదులు సాధారణ సిఫార్సుల కన్నా మేలైనవి, ఖచ్చితమైనవి. నత్రజని ఎరువులను మూడు దఫాలుగా విభజించి బాస్వరం పూర్తి మోతాదు ఒకేసారి పొటాష్ రెండుసార్లుగా విభజించి వేయాలి.

● అమోనియం సల్ఫేట్, కాల్షియం అమోనియా నైట్రేట్ వేసినప్పుడు 24 గంటల తరువాత, యూరియా వేసినప్పుడు 28 నుంచి 48 గంటలు తరువాత పొలంలో నీరు పెట్టాలి.

● నీరు తీయడానికి వీలులేనప్పుడు పైరుపై రెండు లేదా మూడు శాతం యూరియా ద్రావణం పిచికారీ చేసి నత్రజని అందించాలి. లేదా యూరియా లేదా మట్టి మిశ్రమం 1.8 నిష్పత్తిలో బాగా కలిపి నీటిని చిలకరించి యూరియా కరిగేటట్టు చేయాలి.

● బాస్వర పోషకాన్ని సూపర్ ఫాస్ఫేట్‌తో అందిస్తే అందులోని కాల్షియం, గంధకం కూడా ఉపయోగపడతాయి.

● పొటాష్ ఎరువులు రెండు సమభాగాలుగా విభజించి నాటే సమయంలోనూ, అంకుర ప్రారంభ దశలోనూ వేయాలి. దీని వలన మొక్కకు రోగ నిరోధక శక్తి పెరిగి పలసాయం, నాణ్యత పెరుగుతుందని ఏడీఈ భవాని పేర్కొన్నారు.

తెలుగు అధ్యాపకులకు సన్మానం

పెద్దాపురం: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మహారాణి కాలేజీలో తెలుగు భాషకు సేవలందించిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రావు ప్రభాకరరావు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి గిడుగు, గురజాడ అప్పారావు లాంటి మహానుభావులు ఎనలేని కృషి చేశారని అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కవులు, తెలుగు అధ్యాపకులను సన్మానించడం సముచితమని అన్నారు. అనంతరం తెలుగు భాషా విభాగం అధ్యక్షుడు జి.ధర్మరాజు, విశ్రాంత తెలుగు అధ్యాపకుడు జోష్యుల కృష్ణబాబు, పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న కావుగంటి కోటిలు సాహిత్యానికి చేసిన సేవలను పురస్కరించుకుని వారికి ఘనంగా సన్మానం చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఆశాలత పీటర్, మాజీ ప్రిన్సిపాల్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం



గోతులమయంగా ఓవర్ బ్రిడ్జి రోడ్డు

సామర్లకోట: గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సామర్లకోట ఓవర్ బ్రిడ్జి రోడ్డులోని పలు ప్రాంతాల్లో పెద్ద గోతులు ఏర్పడి వాహనదారులు అవస్థ పడుతున్నారు. ఈ రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సామర్లకోట ఓవర్ బ్రిడ్జిపై గోతులకు మరమ్మతులు చేయడంలో ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. హోంమంత్రి ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గంలోని సామర్లకోట పట్టణం కీలకమైనది. కాగా, జంక్షన్ కావడంతో పలు శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఆర్అండ్‌బి అధికారులు సత్వరం స్పందించి ఓవర్ బ్రిడ్జిపై రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆసుపత్రి ప్రసవాలకు

ప్రభుత్వం ప్రోత్సాహం



బాలింతకు చెక్కును అందజేస్తున్న పీహెచ్‌సీ చైర్మన్

పెద్దాపురం రూరల్ : ఆసుపత్రి ప్రసవాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్టు కాండ్రకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ గవరసాన శివరామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ప్రసవం అయిన మహిళకు ఆయన ప్రభుత్వ ప్రోత్సాహ బహుమతిని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రసవాలను అధికంగా ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సీహెచ్‌సీ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా బాలింతలకు అన్ని సౌకర్యాలను అందచేస్తున్నామని, తమ పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో ఎం.ఏలియా, శ్రీనివాస్, విమల, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిని ఆదుకున్న

పరిపూర్ణ సంస్థ సభ్యులు



వృద్ధుడికి సహాయం అందచేస్తున్న పరిపూర్ణ సంస్థ సభ్యులు

పెద్దాపురం రూరల్ : మండలంలోని జి.రాగంపేట గ్రామానికి చెందిన పరిపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మంగళవారం ఒక వృద్ధుడికి సహాయ సహకారాలు అందజేశారు. జి.రాగంపేట శివారులో నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధుడిని వారు చేబ్రోలు సమీపంలోని వృద్ధాశ్రమంలో చేర్పించారు. అతనికి దుప్పట్లు, వస్త్రాలు, మంచం సమకూర్చారు. అనంతరం సంస్థ సభ్యులు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్.ఏసు, ఆర్.మంగరాజు, ఫణి, పి.వీరబాబు, మోటూరి వీరబాబు, జల్దాని సుబ్రహ్మణ్యం(బాబి) తదితరులు పాల్గొన్నారు.

సుందరరావు సేవలు ప్రశంసనీయం



సబ్‌రిజిస్ట్రార్‌ను సత్కరిస్తున్న మాజీ చైర్మన్

సామర్లకోట: సామర్లకోట సబ్ రిజిస్ట్రార్ సుందరరావు సేవలు అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ చందలాడ అనంత పద్మనాభం కొనియాడారు. స్వాతంత్ర్య వేడుకల్లో తృవంలో ప్రభుత్వ గౌరవ పురస్కారాన్ని అందుకున్న సబ్ రిజిస్ట్రార్ సుందరరావును మంగళవారం ఘనంగా సత్కరించారు. జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇనుగంటి శ్రీనివాస్ సత్యదేవ్ చిన్నారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పద్మనాభం మాట్లాడారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ప్రజలలో ఒక అపోహ ఉందని, సామర్లకోటలో సుందరరావు బాధ్యతలు స్వీకరించిన తరువాత మెరుగైన సేవలు అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘ ప్రతినిధులు సీతాపతిరావు, మన్యం బ్రహ్మానందం, పేకేటి రమేష్, పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రగడ్డ గోపాలకృష్ణ, ఎం.జోగారావు, మామిడాల కామరాజు, దిట్టకవి వెంకట చలపతి, లాల్, అప్పారావు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	అర్జున్‌రెడ్డి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వివేకం
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

మామిడికుదురు: మామిడికుదురులో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఆకుమర్తి నాగేశ్వరరావుకు చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. వంట చేస్తుండగా పొయ్యి నుంచి రేగిన నిప్పులు తడకలకు అంటుకోవడంతో ఇంటిపైకప్పు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో సామగ్రితోపాటు రూ.20వేలు నగదు ఈ ప్రమాదంలో దగ్ధమైందని బాధితులు తెలిపారు. రాజోలు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేసి, నష్టాన్ని అంచనా వేశారు. తహసీల్దార్ జి.చిన్నిబాబు, వీఆర్వో ఆర్.శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గంధం అలంకరణలో గణపతి



అంబాజీపేట: అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద శ్రీలక్ష్మిగణపతిని మంగళవారం గంధంతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు మర్ల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో గణపతిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉండ్రాలతో గణపతికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్థానిక మహిళలు తీసుకువచ్చిన ఉండ్రాలతో గణపయ్యకు నైవేద్యాన్ని అందించారు. మండలంలోని ఆయా గణపతి మందిరాల వద్ద ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మాచవరం అగ్రహారంలోని వినాయకుని 25వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొర్లపాటివారిపాలెం, పోతాయిలంకల్లో గ్రామాల్లోని వినాయకుని మందిరాల వద్ద ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ రహదారే ఇలా ఉంటే..!

పి.గన్నవరం రూరల్: ఆ రహదారిలో మండల ప్రభుత్వ ముఖ్య కార్యాలయాలు, ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. నిత్యం వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. కానీ వర్షం వస్తేచాలు తహసీల్దార్ కార్యాలయం, సబ్‌డివిజన్ ఏడీ కార్యాలయాల ఎదుట వర్షపునీటితో నిండి అధ్వానంగా తయారవుతోంది. ఆ రహదారే పి.గన్నవరం గ్రామపంచాయతీ రోడ్డు. ఈ రహదారే ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే రహదారిపై నరేంద్రపురం గ్రామస్తులు కూడా రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి రహదారి స్థానే నూతన రహదారిని ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు, మండల ప్రజానీకం కోరుతున్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిలిచిన వర్షపునీరు

గృహనిర్మాణాలను సత్వరమే ప్రారంభించాలి

● ఇసుక కొరతను తగ్గించేందుకు చర్యలు ● స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేకాధికారి ఎన్.సుగుణకుమారి

పి.గన్నవరం రూరల్: ఎన్టీఆర్ గ్రామీణ్ ద్వారా గృహాలు మంజూరైన లబ్ధిదారులు గృహనిర్మాణాలను సత్వరమే ప్రారంభించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేకాధికారి ఎన్.సుగుణకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె ముంగండ, పోతవరం గ్రామపంచాయతీల వద్ద గృహనిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని ఎన్టీఆర్ గ్రామీణ్ పథకం ద్వారా 749ఇళ్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం 214ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, మిగిలిన 535ఇళ్లు కూడా పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, మండల అధికారులు ఇసుకకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారని ఆమె చెప్పారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.సునీల్‌బాబు, ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, సర్పంచ్‌లు నేలపూడి చిట్టికుమారి, గుత్తుల దాసు, ఎంపీటీసీ పిండి వరదరాజు, కార్యదర్శులు ఎస్.దుర్గాశ్రీను, డి.సత్యనారాయణ తదితరులున్నారు.



ముంగండలో అధికారులతో సమీక్షిస్తున్న సుగుణకుమారి

గాలికుంటువ్యాధి నివారణకు టీకాలు

అయినవిల్లి: పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు రైతులు టీకాలు వేయించాలని పశుసంవర్ధకశాఖ కొత్తపేట ఏరియా సహాయ సంచాలకుడు సీహెచ్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎస్.మూలపాలెంలో నిర్వహించిన వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆసుపత్రిని తనిఖీ చేశారు. మాగాం, ముక్తేశ్వరంలో ఆసుపత్రులలో తనిఖీ నిర్వహించి పశువైద్యసిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో దాసరి నారాయణమూర్తి, డాక్టర్ సాహిత్యభుక్త, వీఎల్‌వోలు ఎం.సూర్యనారాయణ, పట్టాభిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



ఎస్.మూలపాలెంలో ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు

కుందాలపల్లిని ఆదర్శంగా తీసుకోవాలి

మండల ప్రత్యేకాధికారి, ఏడీ నాగకుమార్

పి.గన్నవరం రూరల్: చెత్తతో సంపద తయారీకేంద్రం నిర్వహణలో కుందాలపల్లి గ్రామం జిల్లాకు ఆదర్శంగా నిలిచిందని మండల ప్రత్యేకాధికారి, ఏడీ బి.నాగకుమార్ అన్నారు. ఆయన మంగళవారం కుందాలపల్లిలో చెత్తతో సంపద తయారీకేంద్రాన్ని పరిశీలించి అనంతరం మాట్లాడారు. చెత్తతో సంపద తయారీకేంద్రాలు ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. పరిసర గ్రామాల రైతులకు సేంద్రియ ఎరువుల తయారీలో అవగాహన ఉండాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో చెత్త సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీవిధానం తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అలాగే అంబాజీపేట మండలానికి చెందిన పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు చెత్తతో సంపద తయారీకేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏడీతోపాటు ఏవో సీహెచ్‌డీ విజయకుమార్, ఏఈవో ఎస్‌ఏ సూరిబాబు, పప్పుల తాతారావు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

మామిడికుదురు: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మామిడికుదురు దీప్తి స్కూలులో విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం స్కూలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూలు కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశానికి ఒలింపిక్‌లో హాకీ క్రీడలో బంగారు పతకాన్ని సాధించడానికి కృషిచేసినవారిలో ధ్యాన్‌చంద్ ముఖ్యుడని కొనియాడారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆర్.స్వామినాయుడు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

కెరియర్ గైడెన్స్‌పై అవగాహన తరగతులు

అయినవిల్లి: విద్యార్థులు విద్యతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శ్రీపాదం మూర్తినాయుడు అన్నారు. మంగళవారం అయినవిల్లిలో నరహరశెట్టి వెంకట్రావు జూనియర్, డిగ్రీ కళాశాలలో బిజినెస్ అనాలసిస్టు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కెరియర్ గైడెన్స్ గురించి భవిష్యత్ రూపకల్పనపై తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పచ్చిగోళ్ల చలపతిరావు, డైరెక్టర్ విళ్ల దొరబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పీవీ నరసింహాశాస్త్రి, డి.శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	వివేకం
శ్రీనివాస	అర్జున్‌రెడ్డి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

ఘనంగా మాతృభాషా దినోత్సవం



పి.గన్నవరంలో రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



మామిడికుదురు హైస్కూలులో తెలుగుభాషా దినోత్సవం

పి.గన్నవరం రూరల్: మాతృభాషా దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్.ఏనుగుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పీవీ అప్పారావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని అభినందించారు. అలాగే ఊడిమూడి ఆదర్శ పాఠశాలలో హెచ్‌ఎం కత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 4, 5 తరగతుల తెలుగుపాఠ్య పుస్తకం రచయిత కత్తుల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాతృభాషలో బోధన మధురమైనదని, ప్రాథమిక స్థాయినుంచి విద్యార్థులు మాతృభాషలో పట్టు సాధించాలన్నారు. అనంతరం వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. గురుకుల పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పి.గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవంలో తెలుగు సంస్కృతి గురించి పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో గెడ్డి రాంబాబు, ఎం.మీనాకుమార్, జి.రామాంజనేయులు, ఆర్‌వీఎస్ శేఖర్, ఎం.నాగరాజు, గణేశ్వరి, గోపి, రామలక్ష్మి, రమేష్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబాజీపేట: గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా మాచవరం ప్రాథమిక పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవాసమితి అధ్యక్షుడు యర్రంశెట్టి పాండురంగారావు మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు అని పేర్కొన్నారు. కోటిపల్లి సుబ్బారాయుడు, లక్ష్మీరవిచంద్ర, పుష్పవల్లి సమకూర్చిన నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం ఎం.షరీఫ్, ఉపాధ్యాయురాలు ఎన్.ఆర్.రాజేశ్వరి, నాయకులు మహ్మద్ గౌసీద్దీన్, వీరన గోపాలం, ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాల ఉపాధ్యాయురాలు ఎన్‌కే.బేగం, జి.కరుణజీ, పితాని వేణుగోపాలరావు పాల్గొన్నారు.

మామిడికుదురు: మాతృభాషా దినోత్సవాన్ని మామిడికుదురులోని జడ్పీ ఉన్నత పాఠశాల, దీప్తి పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మామిడికుదురు హైస్కూలులో సరస్వతీదేవి విగ్రహం వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించి తెలుగుభాష విశిష్టతను, వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగుభాషకు చేసిన సేవలు గురించి కొనియాడారు. ఆదేవిధంగా స్థానిక దీప్తి స్కూలులో విద్యార్థులు గిడుగు రామ్మూర్తిపంతులు వేషధారణ వేసి ఆకట్టుకున్నారు. మామిడికుదురులోని బోయి భీమన్న గ్రంథాలయం వద్ద సహృదయ సాహితీ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు మైలవరపు రవీంద్రనాథ్, డీవీవీ సత్యనారాయణ, అధ్యాపకులు కర్రా సూర్యనారాయణమూర్తి, కేవీఎల్ పద్మకుమారి, కె.కామేశ్వరశర్మ, సీహెచ్ కొండ రత్నం, ప్రముఖ కవి పోలమూరి విక్రమ్, అధ్యాపకులు పాల్గొన్నారు.







శ్రీనగర్ పోలింగ్ కేంద్రంలో కరెంట్ లేకపోవడంతో కొవ్వొత్తులు, మొబైల్ లైటింగ్‌లతో పోలింగ్ ప్రారంభించిన అధికారులు

పోలింగ్ శాతం

15 వ డివిజన్..అత్యధికం

4 వ డివిజన్..అత్యల్పం

భానుగుడి: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 4,5,8 డివిజన్లలో మందకొడిగా పోలింగ్ జరిగింది. వర్షం కురిసిన కారణంగా ఉదయం తక్కువ పోలింగ్ జరిగిందని భావించినా 8 గంటల తర్వాత వర్షం కురవలేదు. అయినా ఏ దశలోనూ ఈ డివిజన్లలో పోలింగ్ అధికంగా జరిగిన దాఖలాలు కనిపించ లేదు. 4వ డివిజన్‌లో అతి తక్కువ పోలింగ్.. 51 శాతం మాత్రమే నమోదైంది. ఇక్కడ ఓటర్లు ఎందుకంత నిరాసక్తి ప్రదర్శించారోనని పార్టీలు ఆరా తీస్తున్నాయి. రేపు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో ఈ పరిస్థితి రానివ్వకూడదని నేతలు భావిస్తున్నారు. అవగాహన సదస్సుల్లాంటివి ఏర్పాటు చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. రాజకీయ కోణంలో కూడా విశ్లేషకులు ఆలోచిస్తున్నారు. ఇలా తక్కువ ఓటింగ్ జరిగే పక్షంలో ఈ డివిజన్‌లో క్రాస్ ఓటింగ్ ఎక్కువ అనే ప్రచారం కూడా జరుగుతోంది. ఇక అత్యధికంగా 15వ డివిజన్‌లో 80శాతం పోలింగ్ నమోదైంది. ఇక్కడ ఓటర్లు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఓటు వేసేందుకు అత్యధికంగా ఓటర్లు ముందుకు వచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఇక్కడ హోరాహోరీగా పోరు సాగిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక 5వ డివిజన్‌కి వస్తే.. ఏ సమయంలో కూడా పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు భారీగా క్యూ కట్టిన దృశ్యాలు కనిపించ లేదు. ప్రశాంతంగా ఓటింగ్ సాగింది. ఒకరి తర్వాత ఒకరు నెమ్మదిగా వచ్చిఓటు వేసి వెళ్లిపోయారు. 56 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. ఈ డివిజన్‌కు స్థానిక భాస్కర్‌నగర్ బాలికోన్నత పాఠశాలను పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. 8వ డివిజన్‌కు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక సాంబమూర్తినగర్ తుఫాన్ బిల్డింగ్ షెల్టర్ ఒక పోలింగ్ కేంద్రం కాగా, రెండవది కొత్త కాకినాడ ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. సాంబమూర్తినగర్ తుఫాన్ బిల్డింగ్ కేంద్రంలో సుమారు 2600 ఓట్లు పోలవ్వాల్సి ఉండగా సుమారు 1600 ఓట్లు మాత్రమే నమోదయ్యాయని అభ్యర్థుల తాలూకా బంధువులు అంటున్నారు. అంటే వెయ్యి ఓట్లు కాలేదు. కొత్త కాకినాడ ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ నెం.1లో తక్కువ పోలింగ్ జరిగిందని ఆయా పార్టీల కార్యకర్తలు అంటున్నారు. ఏ దశలోనూ ఓటర్లు క్యూ కట్టిన సందర్భాలు లేవు. ఇంక 6,7,9 డివిజన్లలో మాత్రం కాస్త పోలింగ్ ఎక్కువగా జరిగిందంటున్నారు. 9వ డివిజన్‌కు రాజారామ్‌నగర్‌లో గల న్యూలైఫ్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు.ఇక 6,7 డివిజన్లలో పోలింగ్ బాగా జరిగిందని పార్టీల అభ్యర్థులు కార్యకర్తలు అంటున్నారు. 7వ డివిజన్‌కు శాంతినగర్‌లో గల శ్రీరామకృష్ణా పబ్లిక్ స్కూల్‌లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 6వ డివిజన్‌కు రేచర్లపేట అంబేద్కర్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. తక్కువశాతం పోలింగ్ జరగడంతో ఫలితాలు ఎలా ఉండబోతున్నాయోనని అభ్యర్థులలో ఆందోళన నెలకొందని కార్యకర్తలు అంటున్నారు. మొత్తానికి ఒక దశలో జగన్నాథపురంలో వ్యతిరేక ప్రచారంతో వైసీపీ ముందుకుతీసుకువెళ్లి టెన్షను పెట్టినా ఓటింగు సరళిని చూసి టీడీపీ నేతలు కూసింత ప్రశాంతత పొందారు.



టైం చూసి ఆగిపోయింది!

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్)

సహజంగానే ఆర్టీసీ బస్సు..
దానికేం తెలుసు.. ఇది ఎలక్షన్ సర్వీసు..
అందులో ఈవీఎంలు ఉన్నాయి.. కరెక్టుగా నడవాలని..
సరిగ్గా టైం చూసి ఆగిపోయింది..
అంతే అధికారులందరిలో కంగారు.. అభ్యర్థుల గుండెల్లో గుబులు..
క్షేమంగా చేరేవరకు అందరిలో టెన్షను..
అదృష్టవశాత్తూ నెడితే కదులుతుందని తెలిసింది. బస్సులో ఉన్న చిన్నా, పెద్దా అధికారులందరూ దిగి, బెల్టులు బిగించి, నడుం వంచి నెట్టడం మొదలుపెట్టారు..కదల్లేదు. తర్వాత స్టూడెంటు కుర్రాళ్లు కలిశారు. కాసేపు మారాం చేసినా చివరికి అందరి కష్టం ఫలించి ఆర్టీసీ బస్సు ఎట్టకేలకు ముందుకు కదిలింది. దీంతో అందరూ హమ్మయ్యా! అనుకుంటూ తడిసిపోయిన షర్టులను చూసుకుంటూ బతుకుజీవుడా! అనుకున్నారు.
అయితే మొదటి టెన్షను పెట్టినా.. ఆలస్యంగానైనా.. క్షేమంగా గమ్యస్థానం చేర్చడంలో ఆర్టీసీకి సాటి మరొకటి లేదు కదా!
విషయమేమిటంటే.. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులు సీలు వేసి ఈవీఎంలను 39,40,41,43 డివిజన్ల రూట్ బస్సులోకి ఎక్కించి ఎన్నికల అధికారులంతా హమ్మయ్యా అనుకున్నారు. ఇంతలో బస్సు మొరాయించింది. ఇదండీ సంగతి..

ఓటర్లతో కలెక్టర్..



ఓటు వేసినట్లు కలెక్టర్‌కు తన వేలి మీన్న ఇంకు చూపుతున్న మహిళా ఓటర్లు

జడ్పీ సెంటర్ (నాగమల్లితోట జంక్షన్): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో 36, 37 డివిజన్లలో ఓటింగ్ సరళిని పరిశీలించడానికి విచ్చేసిన కలెక్టర్ కార్తికేయ మిశ్రాతో ఓటర్లు సెల్ఫీలు తీసుకున్నారు. అప్పటికే పోలింగ్ సమయం ముగియడంతో కలెక్టర్ బయటకు వచ్చి ఓటర్లతో మాట్లాడారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న కొంతమంది కలెక్టర్‌తో సెల్ఫీ తీసుకోవడానికి ఉత్సాహం చూపించారు. అనంతరం కలెక్టర్ వార్ఫు రోడ్డు వరకు ఓటర్లతో మాట్లాడుతూ నడుచుకుంటూ వచ్చి వినాయకునికి నమస్కరించి అక్కడి నుంచి వెళ్లారు.

అంతా ఏకపక్షం: సిటీ ఎమ్మెల్యే వనమాడి



పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ శాతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

జగన్నాథపురం (కాజులూరు): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఏకపక్ష ఫలితాలు ఖాయమని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ధీమా వ్యక్తం చేశారు. 14వ డివిజన్ ఎన్నికల సరళిని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, నగరంలో చేపట్టిన అభివృద్ధి వెరసి విజయం నల్లేరుపై నడకేనని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల మద్దతుతో ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని వనమాడి తేల్చి చెప్పారు.

ఓట్ల గల్లంతుపై ఇప్పుడేమీ చేయలేం: జేసీ



ఓట్లు గల్లంతైన ఓటర్లతో మాట్లాడుతున్న జేసీ

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): కార్పొరేషన్ ఎన్నికల్లో గల్లంతైన ఓట్లపై ఇప్పుడు ఏమి చేయలేమని జేసీ ఎ.మల్లికార్జున స్పష్టం చేశారు. 39వ డివిజన్‌లో ఓట్లు గల్లంతైన సుమారు 15 మంది ఓటర్లు ఎన్నికల సరళిని పరిశీలించడానికి వచ్చిన జేసీకి ఫిర్యాదు చేశారు. దీనికి ఆయన స్పందిస్తూ సమయం ఉంటే ఓటర్ల జాబితాలో గల్లంతైన వారికోసం ఏమైనా చేయడానికి అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు సమయం లేదు కాబట్టి ఏమీ చేయలేకపోతున్నామన్నారు.

తెలుగు భాషను పరిరక్షించుకోవాలి



గిడుగు రామమూర్తి, తెలుగుతల్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రతాప్‌నగర్ (కాకినాడ): మన తెలుగు భాషను మనమే పరిరక్షించుకోవాలని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సమన్వయకర్త బీఈవీఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలలతెలుగు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆధునిక రచయిత రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి, తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయుడు మాట్లాడుతూ నేడు భాషాభిమానం కుంటుపడిందని, ప్రపంచీకరణ మత్తులో మాతృభాషకు దూరమవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సేవకులు సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కరుణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు వైద్య శిబిరం

రామచంద్రపురం: భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ శిబిరంలో 16 మంది విద్యార్థులకు మాట, వినికిడి సమస్యలపై వైద్యులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో ఎం.శ్రీనివాస్, హెచ్ఎం సీహెచ్ శ్రీరామచంద్రమూర్తి, ఎంవీ బాబు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఈడీ వీధిలైట్ల నిర్వహణ
అధ్వానం

- గగ్గోలుపెట్టిన పాలక, ప్రతిపక్షాలు
- కాంట్రాక్టర్‌ను తొలగించాలని తీర్మానం





సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాజగోపాల్ నరసరాజు. సమస్యలను లేవనెత్తుతున్న పాలక ప్రతిపక్ష సభ్యులు

రామచంద్రపురం: పురపాలక సంఘ పరిధిలో ఎల్ఈడీ వీధి లైట్ల నిర్వహణ ఆధ్వానంగా పాలక, ప్రతిపక్ష సభ్యులు గగ్గోలు పెట్టారు. మంగళవారం చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాలనరసరాజు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. సమావేశంలో వీధి దీపాలను పూర్తిగా వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఎంఏను కోరుతూ వచ్చిన అంశంపై కౌన్సిల్ ప్యానల్ చైర్మన్ గంపల మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఎల్ఈడీ బల్బులు పేరుగొప్ప ఊరుదిబ్బ అన్నట్లుగా ఉన్నాయన్నారు. బల్బులలో నాణ్యత లోపించిందని, తక్షణమే కాంట్రాక్టర్‌ను మార్చాలని కోరుతూ డీఎంకేకు లేఖ రాయాలని ఆయన కోరారు. ప్రతిపక్ష నాయకుడు వాడ్రేవు సాయిప్రసాద్ మాట్లాడుతూ బల్బుపోతే తిరిగి వేయడానికి నెలరోజులు పడుతోందన్నారు. బల్బులలో కూడా నాణ్యత లేదని కాంతి ఎక్కువగా రావడం లేదన్నారు. పాలకపక్ష సభ్యులు గడి గోవిందు, అల్లం శ్రీనివాస్ కూడా ఎల్ఈడీ బల్బుల నిర్వహణపై మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాలని చైర్మన్ గోపాల్‌బాబు కమిషనర్ రాధాకృష్ణను ఆదేశించగా ఆయన సమాధానమిస్తూ పురపాలక సంఘ పరిధిలో ఉన్న 1955 వీధిలైట్లకుగాను 1923 ఎల్ఈడీ బల్బులను వేయగా అందులో 662 లైట్లు వెలగడం లేదన్నారు. సభ్యుల కోరికపై కాంట్రాక్టర్‌ను మార్చి లైట్ల సమస్యను పరిష్కరించాలని డీఎంఏను కోరుతూ తీర్మానం చేశారు.

పారిశుధ్యంపై స్పాట్ పెట్టేలా ఉన్నారు: ఇంటింటికీ చెత్త సేకరణలో వచ్చిన చెత్తను వీధి మొదట్లో పెడుతుండటంతో ప్రజలు తమ కు స్పాట్ పెట్టేలా ఉన్నారని సీనియర్ కౌన్సిలర్ గంపల మల్లిఖార్జునరావు సమావేశంలో ఆవేదన వెలిబుచ్చారు. పోగులుగా పెడుతున్న ఆ చెత్తను పందులు, కుక్కలు చిందరవందర చేస్తుండటంతో దుర్వాసన వ్యాపిస్తోందంటూ ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. చైర్మన్ గోపాల్‌బాబు స్పందిస్తూ వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబును ఆదేశించారు.

వార్డులలో పలు సమస్యలు:

కోర్టు వీధిలో వేసుకున్న పాకలు రోడ్డు మీదకు రావడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిందని కౌన్సిల్ సభ్యుడు మహ్మద్ ఖాజామొహిద్దీన్ సమావేశం దృష్టికి తీసుకురాగా వెంటనే ఆపాకలకు పట్టాలు ఉన్నయోలేదో పరిశీలించి చర్యలు తీసుకోవాలని చైర్మన్ గోపాల్‌బాబు కమిషనర్‌ను ఆదేశించారు. 14వ వార్డు లలితానగర్‌లోని ఒక వీధిలో సీసీ రోడ్డును సగమే వేసారని మిగిలిన దానిని పూర్తి చేయాలని ఆవార్డు కౌన్సిలర్ అన్నంనీడి ఛాయారత్నం కోరారు. 23వ వార్డులో మేజర్ డ్రైన్ శుభ్రం చేయకపోవడంతో పురుగులు పడుతున్నాయని ఆవార్డు కౌన్సిలర్ ఉర్రెంకుల మంగతాయారు, 10వ వార్డులో కరెంటు స్థంభాన్ని ఏర్పాటు చేసి చెత్తను తొలగించాలని ఆవార్డు కౌన్సిలర్ సూరంపూడి మంగ కోరారు. వాటన్నింటిపైనా చర్యలు తీసుకోవాలని చైర్మన్ అదేశించారు. సమావేశంలో సభ్యులు వయిట్ల సూర్యప్రకాశరావు, మామిడి మంగారాణి, ఏఈ వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాయపాలెంలో క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం జరిగింది. ద్యాన్‌చంద్ చిత్రపటానికి హెచ్ఎం వసంత కుమార్ నివాళులర్పించారు. పీఈటీ ముమ్మిడి ప్రసాద్ ఆద్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శ్రీనివాస్, టీవీఎస్ తిలక్‌బాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ద్రాక్షారామ పీవీఆర్ ఉన్నత పాఠశాలలో ద్యాన్‌చంద్ జన్మదినం క్రీడా దినోత్సవం జరిపారు. ద్యాన్ చంద్ చిత్రపటానికి హెచ్ఎం అజ్జరపు విజయలక్ష్మి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు నాగు ద్యాన్‌చంద్ క్రీడా విజయాలు వివరించారు. పీఈటీ గోవిందరాజ్ నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పీఈటీ ఆని శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విదంగా ద్రాక్షారామ జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. పీఈటీ లక్ష్మి ఆధ్వర్యంలో ద్యాన్‌చంద్ జయంతి జరిపారు.

తెలుగు భాష ఎంతో మధురం

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ద్రాక్షారామలో గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం పీఎస్‌బీఎస్‌కె సుందరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ద్రాక్షారామ పీవీఆర్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవానిన పురస్కరించుకుని తెలుగు ఉపాధ్యాయురాలు ఉద్దగిరి అనురాధను సత్కరించారు. సెయింట్ మేరీస్ చైతన్య పబ్లిక్ స్కూల్‌లో తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు కరస్పాండెంట్ లంక విజయ్, సుజాతకుమారి బహుతులు అందచేశారు.



ద్రాక్షారామ పీవీఆర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలికి సత్కారం

● సినిమా గైడ్

రామచంద్రపురం:

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా

ద్రాక్షారామ:

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై



రామచంద్రపురంలో తేజేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం



కె.గంగవరం మండలం కూళ్ల పాఠశాలలో బాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

రామచంద్రపురం: అన్ని విభాగాలలో తెలుగును వినియోగించడంతో తెలుగువెలుగు సాధ్యపడుతుందని కాకినాడ ఆదిత్య కళాశాల తెలుగు అధ్యాపకుడు టీ.తేజేశ్వరరావు అన్నారు. మంగళశారం వీఎస్ఎమ్ కళాశాలలో భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎన్ఎస్‌వి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తేజేశ్వరరావు మాట్లాడుతూ తెలుగులోనే విద్యాబోధన జరగాలన్నారు. తెలుగుశాఖ అధ్యక్షుడు డాక్టర్ ర్యాలి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో జీవనశ్రీ, కే.సత్యనారాయణ, ఎన్.విజయలక్ష్మి, సీహెచ్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య స్కూల్‌లో: శ్రీచైతన్య స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కొండేపూడి వెంకటజోగన్న ముఖ్య అతిథిగా విచ్చేసి తెలుగుభాష గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుభాష్‌చంద్రబోస్, డీన్ గోవిందస్వామి, ఏవో శ్రీధర్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరం: మండల పరిధిలోని కూళ్ళ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. సభలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. తెలుగు భాష ఉపాధ్యాయుడు కె.అర్జునరావు, ఏ.వి సీతారామయ్య తెలుగు గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల తాత్కాలిక ప్రధానోపాధ్యాయులు డీవీ శర్మ, సీతారామయ్య, మహేష్‌కుమారి, శ్రీనివాసు, సరోజన తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులపై అవగాహన పొందాలి

రామచంద్రపురం: ప్రభుత్వం 2016లో వికలాంగుల హక్కుల చట్టాన్ని రూపొందించిందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బి సిద్దూ అన్నారు. మంగళవారం చెలికాని రామారావు స్మారక భవనంలో వికలాంగుల హక్కుల చట్టంపై పీడీఎస్‌యూ ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు పట్టణ అధ్యక్షుడు దంగేటి సతీష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దూ మాట్లాడుతూ దివ్యాంగులకు కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలలో ఉచిత విద్య, బీమా సదుపాయం, ఉన్నత విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉన్నాయన్నారు సమావేశంలో నాయకులు పంపన నాగేంద్ర, పలివెల జరీనా, కాద శ్రీనివాస్, గుత్తుల వీరభద్రం, ఎండి కరీం, పీ.శ్రీను, బి.రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు
వెంటనే పూర్తి చేయాలి

కె.గంగవరం: గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని కోటిపల్లి, కూళ్ల, యండగండి, మసకపల్లి గ్రామాల సర్పంచ్‌లు కోరారు. మంగళవారం ఆయా గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల గురించి సమావేశాలు నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు వెంటనే నిర్మించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో సర్పంచ్‌లు కర్రి నాగవేణి, చిట్టూరి వెంకట్రామయ్య, పెంకే సీతారత్నంరామకృష్ణ, దామోదర శ్రీనివాసరావు, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పప్పల సాయిబాబు, జుత్తుగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





కోటిపల్లి, మసకపల్లి సభలో మాట్లాడుతున్న వక్తలు

రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలలో విద్యార్థుల ప్రతిభ

కోరుకొండ: ఇటీవల రాజమహేంద్రవరం భగీరథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో సీనియర్ విభాగంలో శ్రీరంగపట్నం ఉన్నతపాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి బంగారుపతకాన్ని చేజిక్కించుకున్నారు. పోటీలలో గెలపొందిన 9వ తరగతి విద్యార్థినులు ఎ.లలిత, ఎస్.సాయిశ్రీలను పలువులు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. అదే విధంగా జూనియర్ విభాగంలో బూరుగుపూడి పాఠశాల 3వ తరగతి విద్యార్థిని తొర్లపాటి ప్రణీత బంగారు పతకం సాధించారు. విజేతలను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

తెలుగు భాషను పరిరక్షించుకోవాలి



నామవరంలోని భారతీయ విద్యాభవన్‌లో గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న చిత్రం



చైతన్య టెక్నోస్కూల్‌లో వివిధ కవుల వేషధారణల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

దివాన్‌చెరువు: తెలుగుభాషను పరిరక్షించుకుని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి విద్యార్థులపై ఉందని నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచా ర్యుడు డాక్టర్ తలారి వాసు అన్నారు. దివాన్‌చెరువులోని శ్రీచైతన్యటెక్నోస్కూల్‌లో తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బీకేవీ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాసు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగు అభివృద్ధికి గిడుగు రామూర్తి చేసిన సేవను విద్యార్థులకు వివరించారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ఐ.ఎం శ్రీనివాస్, ఏజీఎం. వైఎన్.శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయుడు పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కవుల వేషధారణలతో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

శతక పద్యాలను కంఠస్థం చేయాలి

ప్రతి విద్యార్థి శతక పద్యాలను కంఠస్థం చేయాలని భారతీయ విద్యా భవన్ డీన్ పార్థసారథి అన్నారు. నామవరం గ్రామంలోని భారతీయ విద్యా భవన్స్ పాఠశాలలో ఛైర్మన్ చెరుకువాడ రంగనాథరాజు, డైరెక్టర్ బీవీ శేషగిరిరావు ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుభాషా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ ప్రతి దేశానికి జెండా, మాతృభాష ముఖ్యమన్నారు. అదేవిధంగా ఇతర భాషలను కూడా గౌరవించాలన్నారు. పాఠశాల సంగీత విభాగం అధ్యాపకుడు భాగవతుల శైలజ మాట్లాడుతూ మల్లెపూలు కంటె మంచి గంధం కంటె మధురమైనది తెలుగు భాష అన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషకు సేవలు అందించిన గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



లెనోరా వైద్య కళాశాలలో జరిగిన సభకు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు



మాట్లాడుతున్న కళాశాల కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

దంత విద్యకు ఉజ్వల భవిష్యత్తు

కేఎల్ఆర్ లెనోరా దంత వైద్య కళాశాల కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

రాజానగరం: ప్రస్తుత కాలంలో వైద్య రంగంలో దంత విద్యకు ఉజ్వల భవిష్యత్తు సంతరించుకుంటోందని కేఎల్ఆర్ లెనోరా దంత వైద్య కళాశాల కార్యదర్శి డాక్టర్ వై.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. లెనోరా దంత వైద్య కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మంగళవారం ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకుండా జూనియర్ విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. విద్యాపరంగా ఏమైనా ఇబ్బందులుంటే ఏసమయంలోనైనా తమకు సమాచారం అందించాలని విద్యార్థులను కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వప్రకాష్‌శెట్టి మాట్లాడుతూ విద్యార్థులు విధిగా కళాశాలకు హాజరుకావాలన్నారు. అలాగే విద్యార్థుల కోసం కళాశాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధల్‌సింగ్, పీజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత

● డీఎస్పీ రమేష్‌బాబు



క్రీడాకారుల నుద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ రమేష్‌బాబు

రాజానగరం: క్రీడలు దేహధారుఢ్యానికి, మానసిక ప్రశాంతకు దోహదపడతాయని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా డీఎస్పీ కె.రమేష్‌బాబు అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలో ఫరిజెల్లిపేట గ్రామంలో తలపెట్టిన శ్రీసిద్ధి వినాయక జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉండమట్ల రాజబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారిని గేలిచేయకుండా స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. అనంతరం కబడ్డీ పోటీల నిర్వాహకులను అభినందించారు. సర్పంచ్ రాజబాబు మాట్లాడుతూ క్రీడలు దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెడతాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ ఈ పోటీలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో స్థానిక సీఐ కె.వరప్రసాదరావు, ఎస్ఐ జగన్మోహన్, రాజేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

24వ వార్షిక గణేష్ ఉత్సవాలు

ఘనంగా భక్తుల పూజల్లో ● ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలు

కోరుకొండ: స్థానిక తాహసీల్దార్ కార్యాలయం రోడ్డులో గల బాలగణపతి ఆలయం వద్ద 24వ వార్షిక గణపతి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, రాత్రిపూట సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గణేష్ నవరాత్రులతో భాగంగా 5వ రోజు బాలగణపతి ఆలయ సన్నిధిలో రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు మాతా సీతారాముడు, తెలుగు దేశం పార్టీ కోరుకొండ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతా ప్రభు కుటుంబ సభ్యులతో మంగళవారం స్వామివారికి ప్రత్యేక



పూజలు చేశారు. మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి మహోత్సవాలు 5వరోజు మంగళవారం ఘనంగా సాగాయి. విద్యుత్ దీపాలంకరణలు, మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పులు, భజనలు, కోలాట నృత్యాలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

910 మంది పిల్లలకు ఎంఆర్ టీకాలు



దివాన్‌చెరువులోని కాన్వెంట్ పిల్లలకు ఎంఆర్ టీకాలు వేస్తున్న చిత్రం

దివాన్‌చెరువు: దివాన్‌చెరువు గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలకు చెందిన 910మంది పిల్లలకు పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.రవికుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. దివాన్‌చెరువు గ్రామంలోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌కు చెందిన 740 మంది చిన్నారులకు, ఎవెన్యూస్ పాఠశాలలోని 170మందికి మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ మంగళవారం వేశారు. ఈ టీకా వేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాలచర్ల పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఎం.సత్యానందం, మాజీ ఎంపీటీసీ గంగి బ్రహ్మరాజు, శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ ఏఎస్ఎన్ మూర్తి, వైద్య ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సీతానగరం:

గీతా బాలాజీ : నక్షత్రం

రామదుర్గ : పటేల్ సార్

కోరుకొండ:

రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ముందస్తు శిక్షణ

కాట్రేనికోన: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ అక్టోబరు 6 నుంచి 17 వరకు విజయనగరం రాజీవ్‌గాంధీ పోర్టు స్టేడియంలో నిర్వహిస్తారని యువజన సర్వీసుల శాఖ ప్రకటించింది. రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే యువకులకు యువజన సర్వీసులశాఖ ద్వారా 30 రోజుల ముందస్తు శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తిగలవారు ఆయా తేదీల్లో జరిగే ఎంపిక కార్యక్రమానికి విద్యార్హతల ధ్రువీకరణపత్రాలు, మార్కుల జాబితాలతో హాజరుకావాలన్నారు. ఈ నెల 31న అమలాపురం టీటీడీసీలోను, సెప్టెంబరు 1న రాజమహేంద్రవరం టీటీడీసీ క్వాయర్ బోర్డు వద్ద, 4న రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లోను, 5న కాకినాడ జిల్లా క్రీడాస్టేడియంలోను ఎంపికలు జరుగుతాయన్నారు.

యోగానంద సత్సంగ్ పరీక్షలలో విద్యార్థుల్లో ప్రతిభ

గోదావరి సిటీ: యోగానంద సత్సంగ్ సొసైటీ రాజమహేంద్రవరంలో నిర్వహించిన పోటీల్లో రాజమహేంద్రి కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ విద్యార్థినులు విజయలక్ష్మి, వేళంగిని, ఎన్.విజయ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించగా రాజమహేంద్రి డిగ్రీ విద్యార్థినులు వివిధ విభాగాల్లో ఆర్.భాగ్యశ్రీ ప్రథమ బహుమతిని, పి.సుష్మ లావణ్య, టి.కృష్ణవేణి, కృత్తిక, తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ టీకే విశ్వేశ్వర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నాళం రజనీ విజేతలకు అభినందనలు తెలిపారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కోరుకొండ: బాద్రపద మాసం సప్తమి మంగళవారం కావడంతో స్థానిక దేవుని కోనేటివద్ద గల అభయ ఆంజనేయస్వామవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు ఇరగవరపు రఘురామాచార్యులు ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం స్వామివారికి తమలపాకులతో అర్చన చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి గంధ సింధూరంతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా గాదరాడ ఓం శివశక్తి పీఠంలోని ఆంజనేయస్వామి ఆలయంలోనూ, స్థానిక గాంధీచౌక్ సెంటర్‌లోగల ఆంజనేయస్వామివారికి, హరే రామ సమజంలోగల హనుమంతుడి ఆలయం వద్ద, మునగాల, నరసాపురం, మదురపూడి గ్రామాలలోగల స్వామి ఆలయం వద్ద తమలపాకుల పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదగోష్టి జరిగింది.



ఆంజనేయస్వామివారికి పూజలు చేస్తున్న దృశ్యం

'తెలుగుదేశంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం'

కడియం: తెలుగుదేశం పాలనలోనే అభివృద్ధి సాధ్యమని సీనియర్ టీడీపీ నాయకులు వెలుగుబంటి ప్రసాదు తెలిపారు. మండల టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు నేలపూడి కింగ్‌మోజెస్ ఆధ్వర్యంలో కడియం దళితవాడకు చెందిన కుడేల్లి సురేష్, బి.చిరంజీవి, రమేష్, పండులతో పాటు పలువురు ఎస్సీసెల్ నాయకులు మంగళవారం వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టీడీపీ నాయకులు వెలుగుబంటి ప్రసాదు పార్టీ కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాదు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో నడిపించగల ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబే అన్నారు. అందుకే నంధ్యాలలో టీడీపీ విజయం సాధించిందని, కాకినాడలో కూడా ప్రజలు తెలుగుదేశానికే పట్టం కడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, ఎంపీటీసీలు సూరపురెడ్డి మంగతాయారు, నేలపూడి జ్ఞానశ్రీ, పాకా జానకి, టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు నేలపూడి కింగ్‌మోజెస్, మైనారిటీ సెల్ షేక్ సలీం, టీడీపీ నాయకులు ఉప్పులూరి రాముడు, అనుసూరి గోవిందు, చిలుకూరి సుబ్బరాజు, కడియం పోశి తదితరులు ఉన్నారు.



టీడీపీలో చేరుతున్న ఎస్సీసెల్ నాయకులు



కడియంలో గిడుగు రామ్మూర్తి విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం ..

ప్రతినోటా తెలుగు ప్రతిధ్వనించాలి

కడియం: తెలుగు ప్రతినోటా ప్రతిధ్వనించాలని చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి తెలిపింది. చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి ఆధ్వర్యంలో మినర్వా పబ్లిక్ స్కూల్‌లో తెలుగుభాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు పండిట్ దేవవరపు నీలకంఠరావు, మినర్వాస్కూల్ సీహెచ్‌టీ వెంకటేశ్వరరావు, తోరాటి వసంతరావు, జి.సత్యనారాయణ, కర్రిరాజు, కవి చిలుకూరి శ్రీనివాసరావు, ఆదిత్యస్కూల్ డైరెక్టర్ బైరిశెట్టి రామకృష్ణ తదితరులు తెలుగుభాష గురించి మాట్లాడారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వీరభద్రరావు, అడపా సుబ్రహ్మణ్యం, కొత్తూరి కృష్ణ, తమ్మిశెట్టి ప్రసాదు, ఉప్పులూరి చిట్టియ్య, జేప రాము, ఆకుల సూర్యనారాయణ, కొప్పిశెట్టి చంటి, శీలం సుబ్బారావు, బొర్రా రామకృష్ణ, పరసా వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

తెలుగుభాషా దినోత్సవం మంగళవారం కడియం ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.విష్ణుమూర్తి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా నిర్వహించుకోవడంపట్ల తెలుగుభాషకు గిడుగుచేసిన కృషి ఉందన్నారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు తెలుగుభాష, గొప్పతనం, ప్రాధాన్యంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.విష్ణుమూర్తి, తెలుగు ఉపాధ్యాయుడు జి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు సాయిబాబు, రామారావు, సీతా మహాలక్ష్మి, సుజాత, రమణమ్మ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వేమగిరి బుద్ధవిహార్‌లో ..

'సర్వే సద్వినియోగం చేసుకోవాలి'

కిర్లంపూడి: ప్రభుత్వ ప్రజాసాధికార సర్వేలో నమోదు చేసుకునేందుకు ఒక నెల గడువు పొడిగించినట్లు తహసీల్దార్ టి.రాజ్‌గోపాల్ తెలిపారు. ఈనెలరోజుల సర్వేలో ప్రతీ కుటుంబీకుడు నమోదు కావాలన్నారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ స్టేడియం లో అక్టోబర్ 6 నుంచి 17వరకు జరుగుతుందని, వివిధ కేటగిరీల్లో శిక్షణ ఇస్తామని, ఆసక్తిగల అభ్యర్థులు ఉచిత శిక్షణకు హాజరు కావాలన్నారు. పదో తరగతి మార్కులిస్టు, ఇంటర్, డిగ్రీ, నేటివిటీ, కమ్యూనిటీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జెరాక్స్‌లు తహసీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు.

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి

ధవళేశ్వరం: ఉద్యోగుల సమస్యలపై సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలీనియం మార్చ్ మహాసభలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ధవళేశ్వరం యూనిట్ ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం ధవళేశ్వరం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మీలీనియం మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కంట్రీభ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సంఘ రాష్ట్రాధ్యక్షుడు అశోక్‌బాబు పిలుపుమేరకు ఈ మీలీనియం మార్చ్ మహాసభ జరుగుతుందని ఉద్యోగులు పెద్దఎత్తున విజయవాడ తరలివచ్చి తమ నిరసనను తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బి.లక్ష్మణుడు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాజబాబు, కె.ఎన్.గౌరీశంకర్, సిరిగినీడి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి ఘాట్‌లో తెలుగు తల్లికి పూజలు

గోదావరి సిటీ: సరస్వతికి ప్రతిరూపం తెలుగుతల్లి అని హిమాలయస్వామి సూర్యభాస్కరేంద్ర సరస్వతి అన్నారు. సరస్వతి ఘాట్‌లో తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా స్వామి తెలుగు తల్లికి పూజలు చేశారు. ఆర్టివ్, కన్సాశ్రయ్ ఫౌండేషన్ సంయుక్తంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ భాషలపట్ల సవతి తల్లి ప్రేమ తగదన్నారు.



భార్య కాపురానికి రావడంలేదని
భర్త ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: భార్య కాపురానికి రావడంలేదని ఓ భర్త నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కోరుకొండ మండలం బూరుగుపూడికి చెందిన చెరుకూరిరాజు అతడి భార్య సుధ కొంతకాలంగా గొడవలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో భర్తతో గొడవపడి భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో రాజు భార్యను రమ్మని పిలిచినా ఆమె రాకపోవడంతో మనస్తాపం చెంది రాజు నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. దీంతో అతడిని స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

త్రీటౌన్ పోలీసుల అదుపులో దొంగ?

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం త్రీటౌన్ పోలీసులు ఇళ్ల దోపిడీలు చేసే ఒక దొంగను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. ఆనంద్‌నగర్‌కు చెందిన సతీష్‌కుమార్ అనే పాత నేరస్తుడు ఇటీవల నగరంలో జరుగుతున్న దొంగతనాలకు కారకుడై ఉంటాడని అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా కొంత కీలక సమాచారం లభించినట్లు తెలిసింది. దీంతో అతడిని, అతడితో సంబంధం ఉన్న వారి వివరాలు సేకరిస్తున్నట్లుగా సమాచారం.

వర్షపాతం వివరాలు

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లో వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. ఆలమూరు మండలంలో 23.8 మిల్లీమీటర్లు, కడియం మండలంలో 49.2 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 35.6 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం అర్బన్‌లో 31.4 మిల్లీమీటర్లు, సీతానగరం మండలంలో 27.0 మిల్లీమీటర్లు, కోరుకొండ మండలంలో 12.4 మిల్లీమీటర్లు, గోకవరం మండలంలో 14.8 మిల్లీమీటర్లు, రాజానగరం మండలంలో 53.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	వీఐపీ2
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	అర్జున్‌రెడ్డి

'తెలుగును మర్చిపోకండి'



సమావేశంలో మాట్లాడుతున్న దేవరకొండ నీలకంఠరావు

గోదావరి సిటీ: ఎన్ని భాషలైనా నేర్చుకోండి.. తెలుగును మర్చిపోకండి అని కవి, సాహితీవేత్త దేవరకొండ నీలకంఠరావు అన్నారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటి కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా విచ్చేసిన నీలకంఠరావు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని పెళ్లైన తర్వాత తల్లిని మర్చిపోవడం ఎంత తప్పో తెలుగును మర్చిపోవడం కూడా అంతే తప్పని అన్నారు. తెలుగుజాతి ఉనికి కోసం తెలుగు నేర్చుకోవాలని, తెలుగు జాతి గౌరవం, బతకాలన్న సంప్రదాయం నిలబడాలన్న తెలుగును మర్చిపోకూడదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి స్వచ్ఛంధ సంస్థలు చేస్తున్న కృషి ప్రభుత్వం నుంచి జరగడం లేదని, దాని మీద దృష్టి పెడితే భాష అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. వచనం, గేయం, పద్యం, తెలుగుభాష సోయగాన్ని వర్ణిస్తూ అలనాటి అష్టదిగ్గజాలను పోషించిన శ్రీకృష్ణ దేవరాయలు, పోతన, పెద్దన, ఆంగ్లేయుడు సీపీ బ్రౌన్ తెలుగు జాతికి భాషకి గౌరవాన్ని తెచ్చిపెట్టిన నందమూరి తారక రామారావు వంటి వారిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అచ్చిరెడ్డి పేరయ్య నాయుడు మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమ రథసారధి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతినే తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. దశాబ్ధాలపాటు ఉద్యమాన్ని నడిపించిన సూత్రధారి రామూర్తి పంతులని కొనియాడారు. తెలుగు మాధ్యమంలో పుస్తకాలు నేడు వ్యవహారిక భాషలో మారాయంటే ఆ మహనీయుడి కృషి అని అన్నారు. భాష దగ్గర జాతి ఆగిపోకూడదని, భాష అభివృద్ధికి అడ్డంకి గోడ కాకూడదని వ్యవహారిక భాషలో ఉంటేనే అందరికి అర్థం అవుతుందని, భాష అర్థం కాకపోతే విజ్ఞానానికి దూరమై అందాల్సిన ప్రయోజనాలకు దూరమవుతారని, అటువంటి వ్యవహారిక భాషని సాధించిన మహోన్నత వ్యక్తి రామ్మూర్తి నాయుడు అన్నారు. ఉత్తమమైన సంస్కారంతో తమ మనసులోని వాక్కును బహిర్గతం చేయగలిగినప్పుడే వ్యక్తి అందం, గౌరవం పెరుగుతాయన్నారు. నోరు మంచిదై ఊరు మంచిదవుతుందని తెలుగు భాష లయాత్మకమైన సంగీత బద్ధమైన భాష అని త్రికరణశుద్ధిగా భాషను భాషా సాహిత్యాన్ని ప్రేమించాలన్నారు. సాహిత్యం రోగులకు మందుగా పని చేస్తుందని, వైద్యుడిలా నయం చేస్తుందని తెలిపారు. తొలుతగా కందుకూరి వీరేశలింగం దంపతులు చిత్రపటానికి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్కృతాచార్యులు ఎస్‌టీజీపీఎల్ ఆచార్యులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీఏ రాజబాబు, హెచ్‌ఓడీ బి.కమలషయరా పాల్గొన్నారు.

తెలుగు వెలుగులు మానవ జీవనానికి కాంతులు

గోదావరి సిటీ: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో తెలుగు శాఖ నిర్వహణలో తెలుగుభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈమని కామేశ్వరరావు ప్రసంగిస్తూ వేలఏళ్ల చరిత్ర కలిగిన భాష తెలుగని, ప్రపంచం అంతటా వైవిద్య భరిత సాహిత్యప్రక్రియలనే పరిమళాలను విరబూసిన భాష తెలుగు అని కొనియాడారు. నేడు మన తెలుగుజాతి తెలుగు బాషలో మాట్లాడటానికే చిన్నతనంగా భావిస్తున్నారని ఇతర భాష ప్రభావం ముఖ్యంగా ఆంగ్లభాష ప్రభావం యువత పై ఉందన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తెలుగు పాటలు, పద్యాలు, ప్రసంగాలు చేసి కనువిందు చేశారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎం.సుధామయి

గుడ్డు నాణ్యతా ప్రమాణాల ప్రకారం ఉండాల్సిందే

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న గుడ్లు కచ్చితంగా నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఉండి తీరాల్సిందేనని అర్బన్ ఎంఈఓ బి.దిలీప్‌కుమార్ అన్నారు. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ కె.సంధ్యారాణి ప్రొసీడింగ్స్ నెం.100/ఎండీఎం/2017, 28న జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహాం ప్రొసీడింగ్స్ నెం.15/బీ4/2017ల ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారని తెలిపారు. ఈనెల 1 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా గుడ్లు సరఫరా చేస్తున్నారు. అవి బరువు తక్కువగా చిన్నవిగా నాణ్యత లేకుండా ఉండడంపై వచ్చిన ఫిర్యాదులు పరిగణనలోకి తీసుకున్న ఉన్నతాధికారులు ఈ ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఇప్పటికే ఈ విషయంపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశామని చెప్పారు. డీఈఓ ఆదేశాల ప్రకారం.. ప్రతి వారం సరఫరా చేస్తున్న వాటిని ఆ వారానికి సంబంధించినవే తీసుకోవాలని, అలా కాకుండా నెలకు సరిపడా తీసుకోరాదన్నారు. గుడ్డు బరువు కచ్చితంగా 45 గ్రాములు లేకుంటే తిరస్కరించాలని తెలిపారు. పాడైనవి వచ్చినా, పొరబాటున ఉడకబెట్టినా వాటిని విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో వడ్డించరాదని, వాటిని పాఠశాలకు దూరంగా పారవేయాలన్నారు. సరఫరాదారులు నాణ్యతా ప్రమాణాలు లేని గుడ్లను మార్పు చేయడానికి తిరస్కరిస్తే వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులు అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. గుడ్లను బకెట్ నీటిలో వేసి నాణ్యతా పరీక్ష చేసి తేలిన వాటిని ఉడకబెట్టరాదని చెప్పారు. నిల్వ చేసే విషయంలో తగు జాగ్రత్త పాటించాలన్నారు. తాజా నిబంధనల ప్రకారం ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలకు ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.4.13 పైసలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.6.18 పైసల చొప్పున చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

● హెచ్‌ఎంలు పరిశీలించుకోవాలి:
బి.దిలీప్‌కుమార్, అర్బన్ ఎంఈవో

మా పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉన్నతాధికారుల

బాగోకుంటే తిరస్కరించాలి
ప్రధానోపాధ్యాయులకు ఇప్పటికే చెప్పాం
అర్బన్ ఎంఈఓ బి.దిలీప్ కుమార్



ఆదేశాలు తెలియపరిచాం. గుడ్లు తీసుకునేటప్పుడు ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తగా పరిశీలించాలి. నిర్ధేశిత బరువు, నాణ్యతా లేకుంటే వెంటనే తిరస్కరించాలి. దీనిలో ఎలాంటి సందేహానికి తావులేదు. వాటిని మార్పు చేయడంలో అలసత్వం వహించరాదు. గుడ్లు తలుపులు మూసే బీరువాలు, పెట్టెలు వంటి వాటిలో ఉంచరాదు. ఉడకబెట్టిన తర్వాత కూడా గమనించాలి. ఒకే గుడ్డుపై రెండు రంగుల స్టాంప్ ఉన్నా తీసుకోకూడదు. ఆ వారానికి సంబంధించిన రంగు మాత్రమే ఉండాలి. గుడ్డు విషయంలో వెరీగుడ్ అనిపించుకునే బాధ్యత సిబ్బందిపై ఉంది. తరచుగా తనిఖీలు నిర్వహిస్తాం. ఈ విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

29-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	30-00
వంకాయలు (నలుపు, గులాబి)	24-00
తెల్ల వంకాయలు	22-00
దొమ్మేరు వంకాయలు	32-00
పచ్చిమిర్చి	18-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	20-00
బీరకాయలు	20-00
క్యాబేజీ	20-00
క్యారెట్	46-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	8-00
ఆనబకాయ	11-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	60-00
చేమదుంపలు	32-00
చిలకడదుంపలు	32-00
పెండలం	20 -00
కంద	20-00
ములక్కాడ	4-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	18-00
అల్లం	54-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	15-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

అక్కినేని అభిమానుల సేవలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో అన్నపూర్ణమ్మ పేట నేషనల్ బేసిక్ ఎయిడెడ్ స్కూల్‌లో సినీ హీరో అక్కినేని నాగార్జున అభిమానులు విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. నాగార్జున పుట్టినరోజును పురస్కరించుకుని అభిమాన సంఘం అధ్యక్షులు కాటం రజనీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైసీపీ గ్రేటర్ అధ్యక్షుడు కందుల దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, 31వ డివిజన్ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచారు. నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మజ్జి అప్పారావు, కుక్కా తాతబ్బాయి, వంగల దొరబాబు, ఆముదాల పెదబాబు, నాగార్జున ఫ్యాన్స్ రూరల్ అధ్యక్షుడు ఆర్‌వీ రామరాజు, టి.రాజు, కె.భాను, రాజ్‌కుమార్, అశోక్, కుమార్ రాజా, విజయరాజ్, నాని, రాకేష్, పవన్, చిన్ని, వీర్రాజు, లోకేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న దుర్గేష్, రౌతు

సరస్వతి ఘాట్‌లో తెలుగు తల్లికి పూజలు

గోదావరి సిటీ: సరస్వతికి ప్రతిరూపం తెలుగుతల్లి అని హిమాలయస్వామి సూర్యభాస్కరేంద్ర సరస్వతి అన్నారు. సరస్వతి ఘాట్‌లో తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా స్వామి తెలుగు తల్లికి పూజలు చేశారు. ఆర్టివ్, కన్నాశ్రయ్ ఫౌండేషన్ సంయుక్తంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ భాషలపట్ల సవతి తల్లి ప్రేమ తగదన్నారు.



భార్య కాపురానికి రావడంలేదని
భర్త ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: భార్య కాపురానికి రావడంలేదని ఓ భర్త నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కోరుకొండ మండలం బూరుగుపూడికి చెందిన చెరుకూరిరాజు అతడి భార్య సుధ కొంతకాలంగా గొడవలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో భర్తతో గొడవపడి భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో రాజు భార్యను రమ్మని పిలిచినా ఆమె రాకపోవడంతో మనస్తాపం చెంది రాజు నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. దీంతో అతడిని స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

త్రీటౌన్ పోలీసుల అదుపులో దొంగ?

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం త్రీటౌన్ పోలీసులు ఇళ్ల దోపిడీలు చేసే ఒక దొంగను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. ఆనంద్‌నగర్‌కు చెందిన సతీష్‌కుమార్ అనే పాత నేరస్తుడు ఇటీవల నగరంలో జరుగుతున్న దొంగతనాలకు కారకుడై ఉంటాడని అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా కొంత కీలక సమాచారం లభించినట్లు తెలిసింది. దీంతో అతడిని, అతడితో సంబంధం ఉన్న వారి వివరాలు సేకరిస్తున్నట్లుగా సమాచారం.

వర్షపాతం వివరాలు

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లో వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. ఆలమూరు మండలంలో 23.8 మిల్లీమీటర్లు, కడియం మండలంలో 49.2 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 35.6 మిల్లీమీటర్లు, రాజమహేంద్రవరం అర్బన్‌లో 31.4 మిల్లీమీటర్లు, సీతానగరం మండలంలో 27.0 మిల్లీమీటర్లు, కోరుకొండ మండలంలో 12.4 మిల్లీమీటర్లు, గోకవరం మండలంలో 14.8 మిల్లీమీటర్లు, రాజానగరం మండలంలో 53.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	వీఐపీ2
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	అర్జున్‌రెడ్డి

‘తెలుగును మర్చిపోకండి’



సమావేశంలో మాట్లాడుతున్న దేవరకొండ నీలకంఠరావు

గోదావరి సిటీ: ఎన్ని భాషలైనా నేర్చుకోండి.. తెలుగును మర్చిపోకండి అని కవి, సాహితీవేత్త దేవరకొండ నీలకంఠరావు అన్నారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటి కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా విచ్చేసిన నీలకంఠరావు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని పెళ్లైన తర్వాత తల్లిని మర్చిపోవడం ఎంత తప్పో తెలుగును మర్చిపోవడం కూడా అంతే తప్పని అన్నారు. తెలుగుజాతి ఉనికి కోసం తెలుగు నేర్చుకోవాలని, తెలుగు జాతి గౌరవం, బతకాలన్న సంప్రదాయం నిలబడాలన్న తెలుగును మర్చిపోకూడదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి స్వచ్ఛంధ సంస్థలు చేస్తున్న కృషి ప్రభుత్వం నుంచి జరగడం లేదని, దాని మీద దృష్టి పెడితే భాష అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. వచనం, గేయం, పద్యం, తెలుగుభాష సోయగాన్ని వర్ణిస్తూ అలనాటి అష్టదిగ్గజ్జాలను పోషించిన శ్రీకృష్ణ దేవరాయలు, పోతన, పెద్దన, ఆంగ్లేయుడు సీపీ బ్రౌన్ తెలుగు జాతికి భాషకి గౌరవాన్ని తెచ్చిపెట్టిన నందమూరి తారక రామారావు వంటి వారిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అచ్చిరెడ్డి పేరయ్య నాయుడు మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమ రథసారధి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతినే తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. దశాబ్దాలపాటు ఉద్యమాన్ని నడిపించిన సూత్రధారి రామూర్తి పంతులని కొనియాడారు. తెలుగు మాధ్యమంలో పుస్తకాలు నేడు వ్యవహారిక భాషలో మారాయంటే ఆ మహనీయుడి కృషి అని అన్నారు. భాష దగ్గర జాతి ఆగిపోకూడదని, భాష అభివృద్ధికి అడ్డంకి గోడ కాకూడదని వ్యవహారిక భాషలో ఉంటేనే అందరికి అర్థం అవుతుందని, భాష అర్థం కాకపోతే విజ్ఞానానికి దూరమై అందాల్సిన ప్రయోజనాలకు దూరమవుతారని, అటువంటి వ్యవహారిక భాషని సాధించిన మహోన్నత వ్యక్తి రామ్మూర్తి నాయుడు అన్నారు. ఉత్తమమైన సంస్కారంతో తమ మనసులోని వాక్కును బహిర్గతం చేయగలిగినప్పుడే వ్యక్తి అందం, గౌరవం పెరుగుతాయన్నారు. నోరు మంచిదై ఊరు మంచిదవుతుందని తెలుగు భాష లయాత్మకమైన సంగీత బద్ధమైన భాష అని త్రికరణశుద్ధిగా భాషను భాషా సాహిత్యాన్ని ప్రేమించాలన్నారు. సాహిత్యం రోగులకు మందుగా పని చేస్తుందని, వైద్యుడిలా నయం చేస్తుందని తెలిపారు. తొలుతగా కందుకూరి వీరేశలింగం దంపతులు చిత్రపటానికి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్కృతాచార్యులు ఎస్‌టీజీపీఎల్ ఆచార్యులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీఏ రాజబాబు, హెచ్‌ఓడీ బి.కమలషయరా పాల్గొన్నారు.

తెలుగు వెలుగులు మానవ జీవనానికి కాంతులు

గోదావరి సిటీ: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో తెలుగు శాఖ నిర్వహణలో తెలుగుభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈమని కామేశ్వరరావు ప్రసంగిస్తూ వేలఏళ్ల చరిత్ర కలిగిన భాష తెలుగని, ప్రపంచం అంతటా వైవిద్య భరిత సాహిత్యప్రక్రియలనే పరిమళాలను విరబూసిన భాష తెలుగు అని కొనియాడారు. నేడు మన తెలుగుజాతి తెలుగు బాషలో మాట్లాడటానికే చిన్నతనంగా భావిస్తున్నారని ఇతర భాష ప్రభావం ముఖ్యంగా ఆంగ్లభాష ప్రభావం యువత పై ఉందన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తెలుగు పాటలు, పద్యాలు, ప్రసంగాలు చేసి కనువిందు చేశారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎం.సుధామయి

గుడ్డు నాణ్యతా ప్రమాణాల ప్రకారం ఉండాల్సిందే

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న గుడ్లు కచ్చితంగా నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఉండి తీరాల్సిందేనని అర్బన్ ఎంఈఓ బి.దిలీప్‌కుమార్ అన్నారు. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ కె.సంధ్యారాణి ప్రొసీడింగ్స్ నెం.100/ఎండీఎం/2017, 28న జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహాం ప్రొసీడింగ్స్ నెం.15/బీ4/2017ల ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారని తెలిపారు. ఈనెల 1 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా గుడ్లు సరఫరా చేస్తున్నారు. అవి బరువు తక్కువగా చిన్నవిగా నాణ్యత లేకుండా ఉండడంపై వచ్చిన ఫిర్యాదులు పరిగణనలోకి తీసుకున్న ఉన్నతాధికారులు ఈ ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఇప్పటికే ఈ విషయంపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశామని చెప్పారు. డీఈఓ ఆదేశాల ప్రకారం.. ప్రతి వారం సరఫరా చేస్తున్న వాటిని ఆ వారానికి సంబంధించినవే తీసుకోవాలని, అలా కాకుండా నెలకు సరిపడా తీసుకోరాదన్నారు. గుడ్డు బరువు కచ్చితంగా 45 గ్రాములు లేకుంటే తిరస్కరించాలని తెలిపారు. పాడైనవి వచ్చినా, పొరబాటున ఉడకబెట్టినా వాటిని విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో వడ్డించరాదని, వాటిని పాఠశాలకు దూరంగా పారవేయాలన్నారు. సరఫరాదారులు నాణ్యతా ప్రమాణాలు లేని గుడ్లను మార్పు చేయడానికి తిరస్కరిస్తే వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులు అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. గుడ్లను బకెట్ నీటిలో వేసి నాణ్యతా పరీక్ష చేసి తేలిన వాటిని ఉడకబెట్టరాదని చెప్పారు. నిల్వ చేసే విషయంలో తగు జాగ్రత్త పాటించాలన్నారు. తాజా నిబంధనల ప్రకారం ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలకు ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.4.13 పైసలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.6.18 పైసల చొప్పున చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

● హెచ్‌ఎంలు పరిశీలించుకోవాలి: బి.దిలీప్‌కుమార్, అర్బన్ ఎంఈవో

మా పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉన్నతాధికారుల

బాగోకుంటే తిరస్కరించాలి
ప్రధానోపాధ్యాయులకు ఇప్పటికే చెప్పాం
అర్బన్ ఎంఈఓ బి.దిలీప్ కుమార్



ఆదేశాలు తెలియపరిచాం. గుడ్లు తీసుకునేటప్పుడు ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తగా పరిశీలించాలి. నిర్ధేశిత బరువు, నాణ్యతా లేకుంటే వెంటనే తిరస్కరించాలి. దీనిలో ఎలాంటి సందేహానికి తావులేదు. వాటిని మార్పు చేయడంలో అలసత్వం వహించరాదు. గుడ్లు తలుపులు మూసే బీరువాలు, పెట్టెలు వంటి వాటిలో ఉంచరాదు. ఉడకబెట్టిన తర్వాత కూడా గమనించాలి. ఒకే గుడ్డుపై రెండు రంగుల స్టాంప్ ఉన్నా తీసుకోకూడదు. ఆ వారానికి సంబంధించిన రంగు మాత్రమే ఉండాలి. గుడ్డు విషయంలో వెరీగుడ్ అనిపించుకునే బాధ్యత సిబ్బందిపై ఉంది. తరచుగా తనిఖీలు నిర్వహిస్తాం. ఈ విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

29-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	30-00
వంకాయలు (నలుపు, గులాబి)	24-00
తెల్ల వంకాయలు	22-00
దొమ్మేరు వంకాయలు	32-00
పచ్చిమిర్చి	18-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	20-00
బీరకాయలు	20-00
క్యాబేజీ	20-00
క్యారెట్	46-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	8-00
ఆనబకాయ	11-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	60-00
చేమదుంపలు	32-00
చిలకడదుంపలు	32-00
పెండలం	20 -00
కంద	20-00
ములక్కాడ	4-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	18-00
అల్లం	54-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	15-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

అక్కినేని అభిమానుల సేవలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో అన్నపూర్ణమ్మ పేట నేషనల్ బేసిక్ ఎయిడెడ్ స్కూల్‌లో సినీ హీరో అక్కినేని నాగార్జున అభిమానులు విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. నాగార్జున పుట్టినరోజును పురస్కరించుకుని అభిమాన సంఘం అధ్యక్షులు కాటం రజనీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైసీపీ గ్రేటర్ అధ్యక్షుడు కందుల దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, 31వ డివిజన్ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచారు. నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మజ్జి అప్పారావు, కుక్కా తాతబ్బాయి, వంగల దొరబాబు, ఆముదాల పెదబాబు, నాగార్జున ఫ్యాన్స్ రూరల్ అధ్యక్షుడు ఆర్‌వీ రామరాజు, టి.రాజు, కె.భాను, రాజ్‌కుమార్, అశోక్, కుమార్ రాజా, విజయరాజ్, నాని, రాకేష్, పవన్, చిన్ని, వీర్రాజు, లోకేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న దుర్గేష్, రౌతు

ఆంధ్రజ్యోతి
5
రాజోలు
బుధవారం 30/ 8/ 2017
రాజోలు । మలికిపురం । సఖినేటిపల్లి । అంతర్వేది

వినియోగదారులను మోసం చేస్తున్నా పట్టించుకోరా?

మలికిపురం: కొంతమంది వ్యాపారస్తులు ఎలక్ట్రానిక్ కాటాలు లేకుండా వినియోగదారులను మోసం చేస్తున్నారని రాష్ట్ర వినియోగదారుల సమాఖ్య కార్యవర్గ సభ్యుడు మాలే శ్రీనివాసనగేష్ ఆరోపించారు. వారపు సంతల్లో పలువురు దుకాణదారులు స్ప్రింగ్ కాటాలతో దోచుకుంటున్నారన్నారు. మండలంలో కొన్ని ప్రభుత్వ దుకాణాల్లో ఎలక్ట్రానిక్ కాటా ఉన్నప్పటికీ వాటిని ట్యాంపరింగ్ చేసి ప్రజలను దోచుకుంటున్నా ఆ శాఖాధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకోకుంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

లాభాలబాటలో స్వామివారి లడ్డూ ప్రసాదం


శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి లడ్డూలు

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విక్రయించే లడ్డూలకు అధిక డిమాండ్ ఉండటంతో లాభాలబాటలో నడుస్తోంది. ప్రత్యేకమైన రోజులలో పదివేల నుంచి 20వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో ఎప్పటికప్పుడు వసతులను కల్పించడంలో అధికారులు మార్పులు చేస్తున్నారు. ఆలయంలో భద్రతరీత్యా సీసీ కెమెరాలు, స్వామివారి సేవలను ఆన్‌లైన్ చేయడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిసారించామని ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ అన్నారు. స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని భక్తులందరికీ అందించాలన్న లక్ష్యంతో ప్రత్యేక తయారీశాలలో అన్ని చర్యలు తీసుకుంటున్నారు. స్వామివారి కల్యాణోత్సవాలకు ముందు లడ్డూ అమ్మకాలు నష్టాల్లో కొనసాగేవి. ప్రస్తుతం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు స్వామివారి లడ్డూ ప్రసాదంపై ప్రత్యేక దృష్టిసారించి లాభాలబాట పట్టించారు. గతంతో పోలిస్తే అదే పెట్టుబడితో ప్రస్తుతం నెలకు రూ.18వేల లాభంతో లడ్డూ ఆదాయం వస్తున్నదని ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. భక్తులకు చేరువయ్యేలా లడ్డూలను అందించాలని, ఆలయం ఎదురుగా కౌంటర్ ఏర్పాటు చేసి రూ.15లకు లడ్డూను విక్రయిస్తున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో భక్తులంతా స్వామివారిని దర్శించుకుని ఆన్‌లైన్ సేవలు పొందేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.


తాటిపాకలో సంబరాలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

తాటిపాకలో టీడీపీ నాయకుల సంబరాలు

రాజోలు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘనవిజయం సాధించడంతో తాటిపాక సెంటర్‌లో రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ డైరెక్టర్ డాక్టర్ బిక్కిన వీరాస్వామి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ బోనం నాగేశ్వరరావు మాట్లాడుతూ విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు చంద్రబాబు పడుతున్న కష్టాన్ని నంద్యాల ప్రజలు గుర్తించి విజయం చేకూర్చారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కాంగ్రెగుల సత్యనారాయణమూర్తి, కట్టా సూరిబాబు, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీరామ్మూర్తి, తుమ్మలపల్లి నారాయణ, కేతా శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ ర్యాలి పట్టాభిరామయ్య, చేగొండి శ్రీనివాస్, కోటిపల్లి రత్నమాల, ఉల్లంపర్తి భాస్కరరావు, చెల్లుబోయిన రామచంద్రరావు, పితాని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రధానోపాధ్యాయుడు నందం తదితరులు

రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

మలికిపురం: బట్టేలంక జిల్లా పరిషత్ హైస్కూలులో గిడుగు రామ్మూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆయన చేసిన సేవలను వివరించారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్‌వీవీ నందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

రాజోలు: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్‌జే సుందరరావు, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమంలో అధ్యాపకులు టీఎస్‌వీ పద్మనాభం, డాక్టర్ కె.పెద్దిరాజు, వీవీఎస్ సుబ్రహ్మణ్యం, జి.నాగమణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

రాజోలు: శివకోడులో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రాజోలు ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపట్ల ఆసక్తి కనబరచాలన్నారు. అనంతరం ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీడీ ఆర్.జయలక్ష్మి, పీఈటీ యు.ప్రమీలారాణిలను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


శివకోడులో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈవో గోపాలకృష్ణ

కృషి విజ్ఞాన కేంద్రాల్లో సంకల్పసిద్ధి దినోత్సవాలు

రాజోలు: రాష్ట్రంలోని కృషి విజ్ఞాన కేంద్రాల్లో 31వ తేదీ వరకు సంకల్పసిద్ధి దినోత్సవాలు నిర్వహించనున్నామని రాష్ట్ర హార్టికల్చరల్ విశ్వవిద్యాలయ డైరెక్టర్ బోనం నాగేశ్వరరావు తెలిపారు. తాటిపాకలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో పందిరిమామిడిలో, పశ్చిమగోదావరి జిల్లా వెంకటరామన్నగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, ఏలూరు ఎంపీ మాగంటి బాబు, ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ చిరంజీవి చౌదరి నేడు రానున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి రైతు ప్రతినిధులు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని కోరారు.



నాయకులు, అభిమానుల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ అడబాల నగేష్

2న ఉచిత మెగా వైద్య శిబిరం

అంతర్వేది: జనసేన అధినేత, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సఖినేటిపల్లిలంక రేవులో సెప్టెంబరు 2వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు జనసేన పార్టీ కార్యకర్తలు తెలిపారు. కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రికి చెందిన వైద్య బృందంచే కంటి వైద్య పరీక్షలు, షుగర్ వ్యాధికి సంబంధించి నరసాపురం పట్టణానికి చెందిన వైద్యులు కొల్లాపర విజయ్ వైద్య బృందంచే ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకుని సెప్టెంబరు 2వ తేదీ ఉదయం నుంచి ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పోతుల మున్నేశ్వరరావు, ముచ్చెర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

మలికిపురం: ఉయ్యూరివారిమెరక హైస్కూలు అభివృద్ధికి నిరంతరం పాటుపడి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో కంతేటి వెంకటరామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు జి.ప్రసాద్, ఎన్.జామవా, జి.శ్రీరామ్మూర్తి, పి.వసుందర, వరలక్ష్మి, సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు పత్తి నాగేశ్వరరావు, కొండా సూర్యం మాస్టారు, చింతా లక్ష్మీసూర్యవరప్రసాద్, చింతా సుధాకర్, మంగళంపల్లి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు చురుకుగా ఏర్పాట్లు

మలికిపురం: మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని పలువురు వక్తలు కోరారు. మలికిపురం కేవీ రామకృష్ణంరాజు(చంటిరాజు) ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ అడబాల నగేష్ పాల్గొన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై అవగాహన, ప్రజల కోసం నిరంతరం పాటుపడే నాయకుడు రాపాక అని మాజీ ఎంపీపీ ముత్యాల కాశీ అన్నారు. రాజోలు నియోజకవర్గ ఎస్సీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కలగత కుమార్ మాట్లాడుతూ సెప్టెంబరు 4న చింతలమోరి వెళ్లి ఘనంగా నిర్వహించాలన్నారు. ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేసిన అనంతరం భవిష్యత్‌లో తీసుకునే నిర్ణయంపై రాపాక ప్రకటించనున్నట్టు సభలో పాల్గొన్న వక్తలన్నారు. సమావేశంలో అడబాల నగేష్, ముత్యాల కాశీ, పారిశ్రామికవేత్త కేవీ రామకృష్ణంరాజు(చంటిరాజు) తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు జోరు: సెప్టెంబరు 4న రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు అన్ని ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. అదే రోజున ఆయన తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటించనున్నారని ప్రశాంత్‌కిషోర్‌కు సంబంధించిన సభ్యులు జన్మదిన కార్యక్రమం రోజున రానున్నారని తెలిసింది.



గణపతికి ప్రత్యేక పూజలు

అంతర్వేది: గణపతి నవరాత్రుల్లో భాగంగా సఖినేటిపల్లి సెంటర్‌లో మంగళవారం పలువురు విద్యార్థులు వినాయకుడికి, సరస్వతీదేవికీ పూజలు నిర్వహించారు. విద్యార్థులు గణపతికి పూజ చేసినట్టయితే విఘ్నాలు ఉండవన్నారు. ప్రతి ఒక్కరూ గణపతిని పూజించినట్టయితే ఆయురారోగ్యాలతో సమృద్ధిగా ఉంటారన్నారు. వచ్చే ఆదివారం భక్తిగీతాలు పోటీలు నిర్వహిస్తున్నందున పిల్లలకు భక్తి, హిందూ పూజా విధానాలపై అవగాహన కల్పించినట్టు గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

• సినిమా గైడ్

మలికిపురం:	
వెంకటనారాయణ	ఏపీ వీవీపీ 2
శంకర్	అర్జున్‌రెడ్డి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	ఫిదా
లక్కవరం:	
వేణుగోపాల	వివేకం

అన్న సమారాధన

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో గణపతి నవరాత్రుల్లో భాగంగా శృంగవరప్పాడు, మోరి లింగమ్మచెరువు శ్రీరామాలయం వద్ద మంగళవారం అన్నసమారాధన నిర్వహించారు. సుమారు 1500 మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించారన్నారు. ఐదు రోజులుగా పూజలందుకున్న గణపతి విగ్రహాన్ని అంతర్వేది వశిష్టనదిలో నిమజ్జనం చేయనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మోరి గ్రామానికి చెందిన చెల్లుబోయిన రామ్మోహనరావు గణపతి లడ్డూను రూ.29,150లకు కైవసం చేసుకున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

'సర్వేని సద్వినియోగం చేసుకోవాలి'

కిర్లంపూడి: ప్రభుత్వ ప్రజాసాధికార సర్వేలో నమోదు చేసుకునేందుకు ఒక నెల గడువు పొడిగించినట్టు తహసీ ల్దార్ టి.రాజ్‌గోపాల్ తెలిపారు. ఈ నెలరోజుల సర్వేలో ప్ర తీ కుటుంబీకుడు నమోదు కావాలన్నారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్ స్టేడియం లో అక్టోబర్ 6 నుంచి 17వరకు జరుగు తుందని, వివిధ కేటగిరీల్లో శిక్షణ ఇస్తామని, ఆసక్తిగల అభ్యర్థులు ఉచిత శిక్షణకు హాజ రుకావాలన్నారు. పదోతరగతి మార్కులిస్టు, ఇంటర్, డిగ్రీ, నేటివిటీ, కమ్యూనిటీ ధ్రువీ కరణ పత్రం, ఆధార్ కార్డు జెరాక్స్‌లు తహ సీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు.



ఎండు గడ్డిని భద్రపరుచుకోవడానికి ఎన్ని తిప్పలో..!

తొండంగి అర్బన్: పశువు లేని వ్యవసాయం పరిపూర్ణం కాదం టారు. అటువంటి పశువులకు ఏడాది పొడవునా ఆహారం అందిం చడం రైతులకు నేడు శక్తికి మించిన భారంగా మారింది. ఎందుకంటే ఒకపుడు విశాల భూభాగం పచ్చికమైదానాలుగా విస్తరించి ఉండేవి. దీంతో పశువులకు కావలసినంత పచ్చిగడ్డి ఉండేది. రాను, రాను పరిస్థితి మారుతోంది. ఉన్న భూభాగం అంతా నివాసప్రాంతాలుగా, పరిశ్రమలకు నిలయాలుగా మారిపోతోంది. దీంతో భూభాగం గణనీ యంగా తగ్గి పోతోంది. దీంతో ఎండుగడ్డికి ప్రాధాన్యం పెరుగుతోంది. అది గిరిజన ప్రాంతమైనా, మైదానప్రాంతమైనా ఒకటే. కాకపోతే ఒక్కోప్రాంతంలోను ఒక్కోపద్దతిలో భద్రపరుచుకోవలసి వస్తోంది. మైదాన ప్రాంతాల్లో నేలపై గడ్డివాము వేసి భద్రపరుచుకుంటే గిరి జన ప్రాంతాల్లో కర్రలతో ఎత్తుగా బడ్డీవేసి ఆపై దానిమీద గడ్డివాము వేస్తారు. దీనివల్ల ప్రయోజనాలున్నాయి. గడ్డివాము కింద ఆవులు, గేదెలను కట్టుకునే వెసులు బాటు ఉంటుంది.



గిరిజన ప్రాంతాల్లో కర్రల బడ్డీపై ఎండు గడ్డిని వాముగా వేసి భద్రపరుచుకున్న దృశ్యం

నాయిబ్రాహ్మణ సంక్షేమ కమిటీ

సభ్యుడిగా మురళీకృష్ణ

పలువురి అభినందనలు



తుని: జిల్లా నాయిబ్రాహ్మణ సంక్షేమ కమిటీ సభ్యుడుగా కొత్తూరు మురళీకృష్ణ ఎంపికయ్యారు. జిల్లా కమిటీలో తుని పట్టణానికి చెందిన మురళీకృష్ణుడు అవకాశం లభించడంపై పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన వారికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

● మినీ ఇంటర్వ్యూ



చంద్రన్న బీమా క్లెయిమ్స్

పరిష్కారానికి కృషి

బి.సూర్యకుమారి ఏపీఎం

● మండలంలో చంద్రన్న బీమాలో ఎంతమందికి క్లెయిమ్స్ ఇచ్చారు?

ఇప్పటివరకు 90మంది చనిపోగా 76మందికి రూ.2.40కోట్లు బీమా సొమ్ము అందజేశాం.

● డ్వాక్రా సంఘాలకు ఈ ఏడాది ఎన్ని రుణాలిస్తున్నారు?

766సంఘాలకు రూ.17.81 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 107సంఘాలకు రూ. 4.50కోట్ల రుణాలిచ్చాం.

● రుణాల వసూలు ఏవిధంగా ఉంది?

మండలంలో రుణాల లక్ష్యం 98శాతం ఉందన్నారు. పెండింగ్‌లో తక్కువగా ఉన్నాయన్నారు.

● స్త్రీ నిధి రుణాలు ఎంత ఇచ్చారు?

ఈ ఏడాది 1.20 కోట్లు లక్ష్యం. ప్రస్తుతం రూ.63.37లక్షల స్త్రీనిధి రుణాలు ఇచ్చాం.

● కోటనందూరు

సీఎం చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలు తగవు

తొండంగి కాపు జేఏసీ నేతలు

తొండంగి అర్బన్: 6కిలోమీటర్లు నడిచి విజయం సాధించినట్లు ప్రకటించడం ముద్ర గడ నైజాన్ని బయట పెడుతోందని తొండంగి కాపు జేఏసీ నాయకులు అన్నారు. మంగళవారం వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను బీసీల్లో చేరుస్తామని బీసీ కమిషను ఏర్పాటు చేస్తే చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలకు దిగడం వల్ల కాపులకు ఏమేరకు న్యాయం జరుగుతుందో ముద్రగడ చెప్పాలని అన్నారు. అసలైన కాపునాయకు లంతా ముద్రగడకు దూరంగా ఉంటున్నారని వారు అన్నారు. కార్యక్రమంలో మురాలశెట్టి సత్యనారాయణ, ఆదం బాబ్జి, చీకట్ల చక్ర రావు, కామిరెడ్డి సింహాద్రి, పోసిన నంది బాబు, కోట్ని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తుని:

వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

పోలవరం నిర్వాసితులు హామీ పత్రాల అందజేత



హామీ పత్రాలు అందజేస్తున్న కుమ్మరిలోవ కాలనీ వాసులు

తునిరూరల్: తుని పట్టణాన్ని ఆనుకుని ఉన్న కుమ్మరిలోవ కాలనీ మీదుగా పోలవ రం ఎడమ కాలువ పనులకు దాదాపుగా అడ్డంకులు తొలిగాయి. కాలనీలో నిర్వాసితుల కు నష్టపరిహారంతోపాటు ఆర్‌ఆర్‌ప్యాకేజీ అ మలు చేయడంతో నిర్వాసితులు ఇళ్లు, విలు వైన స్థలాలను అప్పగించేందుకు ముందస్తు హామీ పత్రాలను అధికారులకు అందజేశారు. మంగళవారం గ్రామంలో వీఆర్వో సాయిబా బు హామీ పత్రాలను స్వీకరించి ఉన్నతాధి కారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

తుని: స్థానిక బాలికోన్నత పాఠశాలలో గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి పురష్కరించుకుని తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు వీఎస్ఆర్ ఆంజనేయ ప్రసాద్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, యనమల ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు యనమల శివరామకృష్ణన్ హాజరయ్యారు. కార్యక్రమంలో తెలుగుభాషలో పలు సాహిత్యాలు, భాషా స్వరూపాల ను చిన్నారులు ప్రదర్శించారు. కథలు, బుర్రకథ, నాటిక, పద్యం, వచనాలు విద్యార్థులు ప్రదర్శించిన తీరు ఆహూతులను అలరించింది. ఈ సందర్భంగా యినుగంటి సత్యనారాయణ, యనమల శివరామకృష్ణ న్ మాట్లాడుతూ తెలుగుభాష అమ్మవంటిదన్నారు. ఈ భాషను తెలుగువారు ఎప్పటికి మరువకూడదన్నారు. విద్యార్థులంత తెలుగును ప్రోత్సాహించి తెలుగురాష్ట్ర గౌరవాన్ని కాపాడాలన్నారు. అనంతరం పలు పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం.నూకరత్నం, కోరుకొండ సత్యనారాయణ, జోగారావు, కుమారి, రమాదేవి, వీరమణి, వెంకటే శ్వర్లు, కిశోర్ పాల్గొన్నారు. స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలో గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జన్మదినం పురష్కరించుకుని తెలుగు భాషాదినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పలు తరగతులు విద్యార్థులకు గేయాల పోటీలు, పద్యాలు, కథలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజా



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, తెలుగు లెక్చరర్ రెడ్డి లక్ష్మణ విచ్చేసి మాట్లాడారు. మాతృభాష అయిన తెలుగు భాషను శ్రద్ధగా వినడం, చదవడం, రాయడం, చెప్పడం ద్వారా అభిమానం పెంచుకోవ చ్చునన్నారు. గ్రంథాలు చదవడం వల్ల భవిష్యత్‌లో మంచి వక్తలు, రచ యితలు కాగలరన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్ మూర్తి, హెచ్‌ఎం బి.సీతారాణి, రత్నం, సత్యవర్థిని, ఎం.శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



జగన్నాథపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

కోటనందూరు: రైతులు ఆధునిక పద్ధతి లో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏఏవో జగ్గప్పరావు అన్నారు. మంగళవారం జగన్నాథపురంలో పొ లం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లు వరి పొలంలో నాట్లు వేసేటప్పుడు జాగ్ర త్తలు తీసుకుంటే అధిక దిగుబడులను సా ధించవచ్చునన్నారు. రసాయన ఎరువులు త గ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూ చించారు. కార్యక్రమంలో గొర్లి రమణ, జి.గో విందు, సురేష్, కృష్ణ పాల్గొన్నారు.

11నుంచి సమ్మేటివ్ పరీక్షలు

తొండంగి రూరల్: సమ్మేటివ్ పరీక్షలు సెప్టెంబరు 11నుంచి నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేశారు. ప్రాథమిక తరగతులకు ఉదయం 10గంటల నుంచి 12.30వరకూ జరగనున్నాయి. 11,12 తేదీల్లో 5వ తరగతి వరకూ పరీక్షలు నిర్వహిస్తారు. 13నుంచి 18వరకు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయి. ఆగష్టు నెల సిలబస్‌కు సంబంధించి పరీక్షలు జరుగుతాయి.

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం



శ్రీప్రకాష్‌లో విద్యార్థులను అభినందిస్తన్న ఉపాధ్యాయులు

తుని: స్థానిక శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ప్రముఖ భారత్ హాకీ క్రీడాకారుడు ధ్యాక్‌చంద్ జన్మదినం పుర ష్కరించుకుని జాతీయ క్రీ డా దినోత్సవాన్ని మంగళవా రం ఘనంగా నిర్వహించా రు. కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా బాక్సింగ్ ఆఫ్ కం ప్యూటర్ శిక్షకుడు ఎం.రామ కృష్ణ విచ్చేసి మాట్లాడారు. క్రీ డల వల్ల శారీరక వ్యాయామంతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుం దన్నారు. ఆడపిల్లల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్, బాక్సింగ్ దోహద పడతాయన్నారు. అనంతరం చిన్నారులు క్రీడలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ ఎంవీవీఎస్ మూర్తి, హెచ్.ఎం.బి.సీతా రాణి, మేనేజరు ఎం.శ్రీని వాస్, ప్రోక్టర్లు రత్నం, జి.సత్యవర్థిని, ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు. లయోల విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల కర స్పాండెంట్ దండెం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల మక్కు వ పెంచుకు ని ఉన్నత శిఖరాలను అధిరో హించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దండెం వెంకట రామ చంద్రరావు, ఏవో మధు సూదన్, హెచ్ ఎం దండెం కృష్ణ పాల్గొన్నారు. శ్రీవిద్యా విద్యాసంస్థల్లో నిర్వహించిన కార్య క్రమానికి మండల విద్యాశాఖ అధికారిణి గీతాదేవి హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నా రు. పాఠశాల కరస్పాండెంట్ దాడిశె ట్టి విష్ణు చక్రం మాట్లాడుతూ క్రీడలుమానసిక ఉల్లా సానికి, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించు కునేందుకు దోహద పడతాయన్నారు. అనం తరం మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభకనబర్చిన పి.దీపక్, ఎం.పూ జిత, కె.లిఖితలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమం లో స్కూ ల్ ఎండీ ఆచంటి నరసయ్య, ప్రిన్సిపాల్ దేవి పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం కోసమే ఎన్నికల్లో పోటీ

- రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ పాత్రపై టీడీపీ, వైసీపీ తప్పుడు ప్రచారాలు
- కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాండురంగారావు



తొండంగి అర్బన్: ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాండురంగారావు అన్నారు. మంగళవారం ఆయన నంద్యాల ఎన్నికలపై మీడియాతో మాట్లాడారు. నంద్యాల్లో తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయన్నది ముఖ్యం కాదన్నారు. తెలుగురాష్ట్రాల విభజనకు అన్ని పార్టీలు ఆమోద ముద్ర వేశాకే తమ పార్టీ ముందుకెళ్ళిందన్నారు. దీనిపై తెలుగుదేశం, వైసీపీలు ప్రజల్లో తప్పుడు ప్రచారానికి దిగడం మంచి పద్ధతి కాదన్నారు. తమ పార్టీ ఏదో తప్పు చేసినట్లు ప్రజలకు నూరిపోసి ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ లబ్ధి పొందడం దారుణమన్నారు. దీన్ని తమపార్టీ సమర్థవంతంగా తిప్పికొడుతుందన్నారు. కాకినాడలోనూ, 2019 ఎన్నికల్లోనూ మంచి ఫలితాలు సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఓటుబ్యాంకు ఎప్పటికీ చెక్కుచెదరదనే విశ్వాసం తమకు ఉందని పాండురంగారావు అన్నారు.

సమకూరని డంపింగు యార్డులు..!

- చెరువులు, గ్రామాల మధ్యే చెత్తకుప్పలు
- కలుషితమవుతున్న నీటి వనరులు
- పట్టించుకోని పంచాయతీలు



డంపింగ్ యార్డు సమస్యతో చెత్త, చెదారాన్ని చెరువు గట్టున వేస్తున్న దృశ్యం

తొండంగి అర్బన్: కొన్ని సమస్యలపై ప్రభుత్వం ప్రజల్లో ఎంతగా చైతన్యం తీసుకురావాలని చూస్తున్నా ఫలితాలు అంతగా రావడం లేదు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర పథకాలు. ఈ పథకాలకు ప్రభుత్వాలు ఇటీవల ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించినా అవేవీ అక్కరకు రావడం లేదు. ముఖ్యంగా పంచాయితీల్లో చెత్త, చెదారాన్ని డంప్ చేసేందుకు తప్పని సరిగా యార్డులు ఏర్పాటు చేసుకోవాలని పంచాయితీరాజ్ శాఖ మూడేళ్ల నుంచీ స్థానిక సంస్థలకు చెవిదగ్గర గూడు కట్టుకుని మరీ చెబుతోంది. పెరిగిపోతున్న కాలుష్య సమస్యకు ఇదే పరిష్కారమని చెబుతున్నప్పటికీ ఎక్కడా సరిగా అమలు కావడం లేదు. ఏ ఒక్క పంచాయితీ కూడా క్రియాశీలంగా వ్యవహరించడం లేదు. రోజువారీ సేకరించిన చెత్తను డంప్ చేసేందుకు శాశ్వత ప్రాతిపదికన యార్డులు ఏర్పాటు చేసుకోలేదు. ఈ విషయంపై ప్రభుత్వం గతంలోనే స్పష్టమైన విధివిధానాలను రూపొందించింది. అందుబాటులో ఉండే ప్రభుత్వ భూములను సేకరించుకోవాలని, లేదంటే రెండు, మూడు పంచాయితీలు కలిపి ఓ డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు అవసరమైతే ఉపాధి హామీ పథకం నిధులను ఖర్చు చేసుకునే సౌలభ్యాన్ని కూడా కల్పించింది. ఇష్టానుసారం చెత్తను వేస్తే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను నిలిపివేస్తామని కూడా స్పష్టం చేసింది. ముఖ్యంగా చెరువులు, ఇతర నీటి వనరుల్లో చెత్తను వేయడాన్ని నిలిపి వేయాలని సూచించింది. దీనిపై మొదట్లో హడావుడి చేసిన పంచాయితీలు తదుపరి పట్టించుకోవడం మానేశాయి. ఇష్టానుసారం చెరువులు, గ్రామాల మధ్య చెత్తను డంప్ చేస్తున్నారు. దీంతో పారిశుధ్య సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. పరిసరాలన్నీ కలుషిత మవుతున్నాయి. ప్రభుత్వం నుంచి మాత్రం ఎటువంటి చర్యలు లేకపోవడం విశేషం.

అభివృద్ధి పనుల వేగవంతానికి చర్యలు



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

తుని: పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులు వేగవంతంగా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ తెలిపారు. స్థానిక కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం అంటువ్యాధులు ప్రభలే ప్రమాదమున్నందున పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. బీపీఎస్ స్కీం ద్వారా వచ్చిన నిధులతో చేపట్టబోయే పనులకు టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అధికారులు వార్డులో పర్యటించి అభివృద్ధి పనులు సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గణపతి నిమజ్జనాలకు ఏర్పాటు చేస్తున్న ఘాట్‌వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎ.వెంకట్రావు, డీఈ శ్రీనివాస్, కుక్కడపు బాలాజీ పాల్గొన్నారు.

మాలమహానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరీ శివదత్



తుని: మాలమహానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరీగా తుని పట్టణానికి చెందిన బోడపాటి శివదత్‌ను నియమించినట్లు మాలమహానాడు జాతీయ గౌరవాధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ఒకప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా శివదత్ మాట్లాడుతూ మాలల హక్కుల సాధన కోసం, రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల్లో 'విందాం - నేర్చుకుందాం'

- 53 రోజులపాటు కార్యక్రమాలు
- రేడియో పాఠాలతో బహుళ ప్రయోజనాలు



రేడియో పాఠాలు వింటున్న విద్యార్థులు

తొండంగి రూరల్: విద్యార్థులకు దైనందిన విద్యాబోధనతో పాటు వారిలో బోధన పట్ల ఆసక్తి కలిగించేందుకు సర్వశిక్షా అభియాన్ విద్దాం - నేర్చుకుందాం పేరిట రేడియో పాఠాల కార్యక్రమాన్ని ప్రారంభించింది. చదివిన దానికన్నా విన్నది, చూసింది ఎక్కువగా గుర్తించుకుంటారని, కథలు, గేయాలు, పాటల ద్వారా బోధిస్తే విషయం విద్యార్థులు మెదడులోకి వేగంగా వెళ్తుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 21 నుంచి ప్రారంభించారు. నవంబరు 21వరకు 53 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆల్ ఇండియా రేడియో నుంచి ముందుగా నిర్దేశించిన అంశాలతో పాఠాలు బోధిస్తారు. ఈ కార్యక్రమం సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజు ఉదయం 11గంటల నుంచి 11.30గంటల వరకు ఉంటుంది. కార్యక్రమంలో 1,2 తరగతులకు ఒక రోజు 3,4,5 తరగతులకు మరొక రోజు పాఠాలు ప్రచారం అయ్యేలా ప్రణాళిక తయారు చేశారు. పాఠశాలల్లో రేడియోలు లేకపోతే పాఠశాల గ్రాంటు నుంచి కొనుగోలు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. పాఠాలు సక్రమంగా వినిపిస్తున్నది లేనిది పర్యవేక్షణ బాధ్యతను సీఆర్‌పీలకు, ఎంఈవోలకు అప్పగించారు. రేడియో పాఠాలతో ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో ఏకాగ్రత, శ్రవణ నైపుణ్యాలు పెంపొందుతాయి. ఉపాధ్యాయులు బోధించడం కన్నా వినడం ద్వారా పాఠాలు నేర్చుకోవడానికి విద్యార్థులు ఎక్కువ శ్రద్ధ కనబరుస్తారు. కథలు, ఆంగ్ల పద్యాలు, విని వాటిని తిరిగి విద్యార్థులకు చెప్పడం వల్ల సరైన పద్ధతిలో పాఠ్యాంశాలు నేర్చుకునే వీలుంది. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక చైతన్యం, ఆరోగ్య రక్షణ, బాలల హక్కులపై అవగాహన పెరగడంతో పాటు పాఠశాలల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పేందుకు ఈకార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. అన్ని పాఠశాలలకు ప్రభుత్వమే నాణ్యమైన రేడియోలను సరఫరా చేసి ఉంటే కార్యక్రమం నిరాటకంగా సాగిపోయే వీలుంటుందని ఉపాధ్యాయులు అంటున్నారు. సర్వశిక్షాభియాన్ అకాడమిక్ మోనటరింగ్ అధికారి చామంతి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు క్రమం తప్పకుండా రేడియో పాఠాలు వినిపించాలన్నారు. వీటి ద్వారా సర్వశిక్షాభియాన్ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానంలో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ఏడాదికి సంబంధించిన రేడియో పాఠాల షెడ్యూల్‌ను మండల విద్యాశాఖాధికారులకు, ఉపాధ్యాయులకు పంపామన్నారు. ఉపాధ్యాయులంతా బాధ్యతయుతంగా విద్యార్థులకు రేడియో పాఠాలు వినిపించి దాని ప్రయోజనాన్ని పొందేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈకార్యక్రమ విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు తమవంతు బాధ్యత వహించాలన్నారు.

ఆశాజనకంగా మెట్ట పంటలు

- నీటి ఇబ్బందుల్లేకుండా అనుకూల వాతావరణం
- వరినాట్లతో రైతులు బిజీబిజీ



తుని మండలం హంసవరంలో వరినాట్లు వేస్తున్న దృశ్యం



తొండంగిలో పెరుగుతున్న బెండపంట

తునిరూరల్/తొండంగి అర్బన్: వారం రోజులుగా కురుస్తున్న ఓమోస్తరు వర్షాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బోరుబావుల్లో భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగునీటికి చెరువులు నిండుకుండలుగా మారాయి. వరినాట్లు పూర్తిచేసే పనిలో రైతులు బిజీబిజీగా గడుపుతున్నారు. మండలంలో హంసవరం, గవరపేట, తిమ్మాపురం, దొండవాక, రాపాక, పోలవరం గ్రామాల్లో రైతులు కొన్ని చోట్ల వరినాట్లు పూర్తిచేయగా, మరికొంతమంది నాట్లు వేస్తున్నారు. మండలంలో ఇప్పటివరకు సగానికి పైగా నాట్లు పూర్తికాగా ఈ వర్షంతో దాదాపుగా నాట్లు దశ పూర్తవుతాయని వ్యవసాయ అధికారులు అంటున్నారు. తొండంగి మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎన్నడూ లేని విధంగా ముందస్తుగా వర్షాలు కురవడంతో రైతులు కూడా రెట్టించిన ఉత్సాహంతో ముందుగానే సాగుకు దిగారు. అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెట్టారు. ఉల్లి, వంగ, బెండ, బీర, కూర బొబ్బర ఇతర కూరగాయల పంటలతో పాటు పత్తి, నువ్వులు, కంది వంటి పంటల సాగు మెదలెట్టారు. మధ్యలో రెండు వారాలు వర్షాల లేమితో ఇబ్బంది పడ్డా తదుపరి వారంరోజులుగా వరుసగా వానలు పడుతుండడంతో రైతులు వేసిన పంటలు మళ్లీ పుంజుకుని ఏపుగా పెరుగుతున్నాయి. పెద్దగా తెగుళ్ళ బెడద కూడా లేక పోవడంతో పరిస్థితి అనుకూలంగా మారింది. దిగుబడుల పైనా రైతులు ఆశావహ దృక్పథంతో ఉన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు

ధవళేశ్వరం: వినాయక విగ్రహాల నిమజ్జనానికి ధవళేశ్వరం రామపాదాల రేవు వద్ద ఏర్పాట్లు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఏవివి రమణ తెలిపారు. గ్రామంలో 57 విగ్రహాలు నెలకొల్పగా వాటిలో 4మట్టి విగ్రహాలు, 53 ప్లాస్టర్ఆఫ్ పారిస్ విగ్రహాలు ఉన్నాయన్నారు. గ్రామంలో నెలకొల్పిన విగ్రహాలతోపాటు పరిసర గ్రామాలనుంచి నిమజ్జనానికి తరలివచ్చే విగ్రహాలు 10 అడుగులకన్నా ఎక్కువ ఎత్తు ఉన్న వాటికి రూ.500, అంతకంటే తక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలకు రూ.250 చొప్పున నిమజ్జన రుసుము నిర్ణయించామని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం రాత్రి 9గంటల వరకూ మాత్రమే అనుమతిస్తారని భక్తులు, ఉత్సవ కమిటీలు గమనించాలని కోరారు.

● మినీ ఇంటర్వ్యూ



ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో 812 ఇళ్లు మంజూరు

ఎన్ఆర్‌వీ శ్రీకాంత్, ఏఈ, హౌసింగ్, రూరల్ మండలం

● పీఎంఆర్‌వై ఎన్టీఆర్ గ్రామీణ పథకంలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి?
2016-17కు సంబంధించి 42 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 35నిర్మాణ దశలో ఉన్నాయి. మిగిలిన 7 మొదలు పెట్టాల్సి ఉంది.

●2016-17కి ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి?
ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో 2016-17కు 812 ఇళ్లు మంజూరయ్యాయి. 260ఇళ్లు పూర్తయ్యాయి. మిగిలినవి నిర్మాణదశలో ఉన్నాయి.

●2017-18కిఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి ?
650ఇళ్లు ఇచ్చారు. వీటిలో 524 ఇళ్లు మంజూరయ్యాయి. 126 ఇళ్లకు ప్రపోజల్స్ తయారు చేస్తున్నాం.

●2018-19కి ఎన్నిఇళ్లు మంజూరయ్యాయి?
మండలంలోని 10 గ్రామాలకు సంబంధించి మరో 650ఇళ్లు టార్గెట్‌గా నిర్ణయించారు. వీటిలో 331 మంజూరయ్యాయి. మిగిలిన 319 లబ్ధిదారుల ఎంపిక చేయాల్సి ఉంది.

●రాజమహేంద్రవరం రూరల్

మహిళల పరిరక్షణకు షీ టీమ్

గోకవరం: మహిళల పరిరక్షణ కోసమే ప్రభుత్వం షీ టీమ్‌ను ఏర్పాటు చేసినట్టు ఆశాఖ అధికారి నాగరత్నం తెలిపారు. షీ టీమ్ విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు మంగళవారం రాజా పబ్లిక్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీఎస్ఆర్, దాసరి తమ్మన్నదొర కాలేజీలలోని విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థులు, మహిళలకు ప్రత్యేక భద్రత కల్పించేందుకు తమ శాఖ పని చేస్తుందన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో షీటీమ్ ఇన్‌చార్జి రషీదా, రాజా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.రమానాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గోకవరం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ వై.సత్యనారాయణమూర్తి అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మంగళవారం డిపోలో అధికారులు, కార్మికులు పారిశుధ్య చర్యలు చేపట్టారు. డిపో ఆవరణలో ఉన్న ముళ్లపొదలు, తుప్పలు, చెత్తా, చెదారాలను డిపో మేనేజర్ వై.సత్యనారాయణమూర్తి తదితరులు తొలిగించారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	జయ జానకి నాయక
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	వివేకం
మురళీకృష్ణ	అర్జున్‌రెడ్డి

కార్డులుపోతే.. తెచ్చుకోండి ఇలా..

రాజమహేంద్రవరంరూరల్: ఒకప్పుడు డిబె ట్ కార్డులు, పాన్ కార్డులు, పాస్‌పోర్టులు, డ్రైవింగ్ లైసెన్సులు కొందరికే పరిమితం అయ్యేవి. ఇప్పుడు ప్రతి సామాన్యుడి జేబులో నిత్యావసమయ్యాయి. రైతులు వ్యవసాయ కుటుంబ అవసరాలకు బ్యాంకులవద్ద నుంచి, అదేవిధంగా ప్రైవేట్ వ్యక్తులవద్ద నుంచి తనపొలాల తాలూకు పట్టాదారు పాస్‌పుస్తకాలు కుదువ బెట్టి అప్పులు తెచ్చుకుంటున్న రోజులు. ప్రస్తుత తరుణంలో బ్యాంకులు పరిమితికి మించి నగదు రూపేణా ఇవ్వడంలేదు. ప్రతీదీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. అంటే రైతుకు తమ అవసరాల నిమిత్తం బ్యాంకు ద్వారా పంట రుణం తీసుకుంటే రూ.20వేలు వరకు నగదు ఇస్తారు. మిగిలినదంతా తన ఖాతాలో జమ చేస్తున్నారు. జమచేసిన సొమ్ము ఎప్పుడైనా ఏటీఎం కార్డుల ద్వారా రైతులు తీసుకుంటారు. అదేవిధంగా రూ.49,900కు మించి బ్యాంకు ఖాతాలో నగదు జమచేస్తే పాన్‌కార్డు నెంబరు బ్యాంకులకు సమర్పించాల్సి వస్తోంది. రేషన్‌కార్డుద్వారా పేదలకు ప్రభుత్వం సరఫరాచేసే నిత్యావసర వస్తువులు కూడా డిజిటల్ ద్వారానే అంటే డిబెట్ కార్డుల ద్వారానే పొందాల్సి వస్తోంది. పేదలకు అందించే పింఛ న్లు కూడా పింఛనుదారుడు ఖాతాలోకే నేరుగా జమచేస్తున్నారు. దీంతో ఉన్నతస్థాయి అధికారులు, పారిశ్రామికవేత్తలు, రైతులు మొదలుకొని ఉపాధిహామీ కూలీలు వరకు తమ జేబుల్లో పచ్చనోట్లకు బదులు కార్డులు పెట్టుకొని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి కార్డులు, రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలు పోగొట్టుకుంటే వాటి స్థానాల్లో కొత్త వాటిని తెచ్చుకోవాలంటే....

పాన్ కార్డు



ప్రస్తుతం పాన్‌కార్డు విద్యార్థుల దగ్గర నుంచి రూ.50వేలు పైబడి బ్యాంకుల్లో జమచేసే ప్రతిఒక్కరికి పాన్‌కార్డు తప్పనిసరి అయ్యింది. ఒకప్పుడు ఇన్‌కామ్‌టాక్స్ రిటర్న్స్ ఫైల్ చేసేవారికే ఈ కార్డు పరిమితమయ్యేది. ఇలాంటి పాన్ కార్డు మిస్ అయితే సంబంధిత డిపార్టుమెంట్‌కు ఫిర్యాదుచేయాలి. ఫిర్యాదులో పాన్‌కార్డు నెంబరు, రెసిడెన్సీ సర్టిఫికెట్, ఫోటోతోపాటు వయస్సు ధృవపరచు పత్రం జిరాక్సు కాపీలు అందజేయాలి. దీంతోపాటు కార్డు మంజూరుకు రూ.65 కూడా చెల్లించాలి. దరఖాస్తు చేసిన 15 రోజుల్లో కార్డు మంజూరవుతుంది.

ఏటీఎం కార్డు




ఏటీఎం కార్డు పోతే తక్షణమే బ్యాంకు సమాచారం ఇచ్చి కా ర్డును బ్లాక్ చేసుకోవాలి. లేకపోతే కార్డులో ఉన్న సొమ్మంతా గల్లంతయ్యే ప్రమాదం ఉంది. ఆ తరువాత సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఫిర్యాదుచేస్తే మరొక కార్డు మంజూరు చేస్తారు. దీనికి సంబంధించి కొంత రుసుము తమ ఖాతా నుంచి బ్యాంకుకు జమ చేసుకుంటుంది. కొత్త ఏటీఎం కార్డు వారి అడ్రసుకు పంపిస్తారు. ఆ తరువాత పిన్ నెంబరు బ్యాంకుకు వెళ్లి తీసుకోవాలి. కొన్ని బ్యాంకులు అయితే దీనిని కూడా ఇంటికి పోస్టల్‌లో పంపిస్తున్నారు.

పాస్‌పోర్టు



విదేశాలకు వెళ్లాలంటే ప్రతిఒక్కరికీ ఆ దేశపు పాస్‌పోర్టు అవసరం. అలాంటి పాస్‌పోర్టు పోతే తక్షణమే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ఎఫ్ఐఆర్, నోడ్యూ సర్టిఫికెట్ జత చేసి విశాఖపట్నం, విజయవాడగాని ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి కార్యాలయంలో సమర్పించాలి. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి రూ. 2,500 రుసుము చెల్లించి పాస్‌పోర్టు జారీ చేస్తారు.



పట్టాదారు పాస్ పుస్తకాలు

రైతులు తమ పొలాల తాలుకు పట్టాదారు పాస్ పుస్తకాలు పోతే.. పట్టాదారు పాస్‌పుస్తకం నెంబరు, పొలం సర్వే నెంబరు, తదితర అంశాలతో పూర్తి సమాచారంతో ఆ పరిధిలో ఉన్న పో లీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఎఫ్ఐఆర్ కాపీ, లేక రశీదు ఆధారంగా ప్రముఖ దినపత్రికల్లో ప్రకటన ఇవ్వాల్సి వస్తోంది. (ఇటీవల కాలంలో పోలీసులు పట్టాదారు పాస్‌పుస్తకాలు విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదు.) ఫిర్యాదు స్వీకరించినట్టు రసీదు మాత్రమే ఇస్తున్నారు. దీంతోపాటు పట్టాదారు పాస్ పుస్తకంలో ఉన్న సర్వే నెంబర్ల ప్ర కారం, ఆ ప్రాంతానికి చెందిన బ్యాంకులవద్ద నుంచి అప్పు తా లూక ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి వస్తోంది. వీటన్నింటినీ ఆన్‌లైన్‌లో మీసేవా కేంద్రంలో సమర్పించి, పట్టాదారు పాస్ పుస్తకం కోసం ప్రభుత్వం నిర్ణయించిన రుసుంచెల్లిస్తే తహసీల్దార్ కార్యాలయం నుంచి పట్టాదారు పాస్ పుస్తకం పొందవచ్చు.



రేషన్‌కార్డు

ప్రతినెలా ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే రేషన్ తీసుకోవాలంటే రేషన్ కార్డు తప్పనిసరిగా చూపించాలి. అర్హులైన లబ్ధిదారులు పింఛన్లు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎ లాంటివి పొందాలన్నా, రేషన్‌కార్డు కూడా తప్పనిసరిగా ఉండాలి. అలాంటి రేషన్ కార్డుపోతే.. మీసేవా కేంద్రంకు వెళ్లి ఆన్‌లైన్‌లో కార్డుదారులు ఫోటోలతో నమోదు చేసుకోవాలి. ఆ తరువాత ప్రభుత్వం నిర్దేశించిన రుసుం చెల్లించి మరలా కొత్తది పొందవచ్చు.

జీఎంఆర్ సేవలు అభినందనీయం

● సర్పంచ్ గిరజాల తులసి

కడియం: జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయం అని కడియం సర్పంచ్ గిరజాల రామకృష్ణతులసి అన్నారు. మేకలదిబ్బ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జీఎంఆర్ సంస్థ సమకూర్చిన బూట్లను అందజేశారు. సర్పంచ్ తులసి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీతోపాటు పాఠశాల అభివృద్ధికి పలు మౌలికసదుపాయాలు కల్పిస్తున్న జీఎంఆర్ సంస్థ సేవలు అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వి.లజపతిరాయ్, జీఎంఆర్ ప్రతినిధి మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బూట్లు అందజేస్తున్న దృశ్యం

గణపతికి లక్ష గరికపూజ



బుర్రిలంకలో గరికపూజ చేస్తున్న మహిళా భక్తులు

కడియం: బుర్రిలంక శ్రీలక్ష్మీరత్నగణపతి ఆలయంవద్ద మంగళవారం గణపతికి లక్షగరికపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ పలుఏర్పాట్లు చేసింది.

దుళ్లలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ: ఎమ్మెల్యే గోరంట్ల

కడియం: సీఎం చంద్రబాబుతో పాటు జిల్లా కలెక్టర్, పలు శాఖల ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకున్న దుళ్ల గ్రామంలో రూ.4కోట్ల 80లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు కానుంది. ఈ మేరకు నిధులు మంజూరైనట్లు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గ్రామంలో అన్ని ప్రాంతాలు కలిసేలా ఈ అండర్ గ్రౌండ్ సదుపాయం ఉంటుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 80శాతం, పంచాయతీరాజ్ నిధులు 10శాతంతో పాటు 14వ ఆర్థిక సంఘం నిధులు నుంచి 10శాతం మేచింగ్ గ్రాంటు నిధులతో ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తారన్నారు. ఇప్పటికే గ్రామం సంపూర్ణపారిశుధ్యం సాధించడంలో గ్రామ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ కృషిచేసి అందరి ప్రశంసలు అందుకున్నారన్నారు. ఈ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కూడా పూర్తయితే గ్రామంలో చాలావరకు అభివృద్ధి పనులు పూర్తవుతాయని తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల సహకారంతో తమ గ్రామంలో ఇప్ప



నాయకులతో ఎమ్మెల్యే గోరంట్ల

టికే పలు అభివృద్ధి పనులు జరిగాయని సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ తెలిపారు. గ్రామంలో రూ.4కోట్ల80లక్షల నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే గోరంట్లకు సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్నమని లక్ష్మీపతి తదితరులు ఉన్నారు.

మోస్తరు వర్షం

జగ్గంపేట/కిర్లంపూడి: జగ్గంపేట, కిర్లంపూడి మండల గ్రామాల్లో మం గళవారం మోస్తారు వర్షం కురిసింది. ఉదయం ఆకాశం మేఘావృతం చిరు జల్లులు కురిశాయి. కొద్ది కొద్దిగా విరామమిస్తూ చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారాయి.

యోగానంద సత్సంగ్ పరీక్షలలో విద్యార్థుల్లో ప్రతిభ

గోదావరి సిటీ: యోగానంద సత్సంగ్ సొసైటీ రాజమహేంద్రవరంలో నిర్వహించిన పోటీల్లో రాజమహేంద్రి కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ విద్యార్థినులు విజయలక్ష్మి, వేళంగిని, ఎన్.విజయ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించగా రాజమహేంద్రి డిగ్రీ విద్యార్థినులు వివిధ విభాగాల్లో ఆర్.భాగ్యశ్రీ ప్రథమ బహుమతిని, పి.సుష్మ లావణ్య, టి.కృష్ణవేణి, కృత్తిక, తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ టీకే విశ్వేశ్వర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నాళం రజనీ విజేతలకు అభినందనలు తెలిపారు.

'తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం'

కడియం: తెలుగుదేశం పాలనలోనే అభివృద్ధి సాధ్యమని సీనియర్ టీడీపీ నాయకులు వెలుగుబంటి ప్రసాదు తెలిపారు. మండల టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు నేలపూడి కింగ్‌మోజెస్ ఆధ్వర్యంలో కడియం దళితవాడకు చెందిన కుడేల్లి సురేష్, బి.చిరంజీవి, రమేష్, పండులతో పాటు పలువురు ఎస్సీసెల్ నాయకులు మంగళవారం వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టీడీపీ నాయకులు వెలుగుబంటి ప్రసాదు పార్టీ కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాదు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో నడిపించగల ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబే అన్నారు. అందుకే నంధ్యాలలో టీడీపీ విజయం సాధించిందని, కాకినాడలో కూడా ప్రజలు తెలుగుదేశానికే పట్టం కడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలుగు బంటి నాని, ఎంపీటీసీలు సూరపురెడ్డి మంగతాయారు, నేలపూడి జ్ఞానశ్రీ, పాకా జానకి, టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు నేలపూడి కింగ్‌మోజెస్, మైనారిటీ సెల్ షేక్ సలీం, టీడీపీ నాయకులు ఉప్పులూరి రాముడు, అనుసూరి గోవిందు, చిలుకూరి సుబ్బరాజు, కడి యం పోశి తదితరులు ఉన్నారు.


టీడీపీలో చేరుతున్న ఎస్సీసెల్ నాయకులు


కడియంలో గిడుగు రామ్మూర్తి విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం


చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతినోటా తెలుగు ప్రతిధ్వనించాలి

కడియం: తెలుగు ప్రతినోటా ప్రతిధ్వనించాలని చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి తెలిపింది. చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి ఆధ్వ ర్యంలో మినర్వా పబ్లిక్ స్కూల్‌లో తెలుగుభాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు పండిట్ దేవవరపు నీలకంఠరావు, మినర్వాస్కూల్ సీహెచ్‌టీ వెంకటేశ్వరరావు, తోరాటి వసంతరావు, జి.సత్యనారాయణ, కర్రిరాజు, కవి చిలుకూరి శ్రీనివాసరావు, ఆదిత్యస్కూల్ డైరెక్టర్ బైరిశెట్టి రామకృష్ణ తదితరులు తెలుగుభాష గురించి మాట్లాడారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వీరభద్రరావు, అడపా సుబ్రహ్మణ్యం, కొత్తూరి కృష్ణ, తమ్మిశెట్టి ప్రసాదు, ఉప్పులూరి చిట్టి య్య, జేఏ రాము, ఆకుల సూర్యనారాయణ, కొప్పిశెట్టి చంటి, శీలం సుబ్బారావు, బొర్రా రామకృష్ణ, పరసా వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

తెలుగుభాషా దినోత్సవం మంగళవారం కడియం ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి.విష్ణుమూర్తి మా ట్లాడుతూ గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగుభా షా దినోత్సవంగా నిర్వహించుకోవడంపట్ల తెలుగుభాష కు గిడుగుచేసిన కృషి ఉందన్నారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు తెలుగుభాష గురించి వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.విష్ణుమూర్తి, తెలుగు ఉపాధ్యాయుడు జి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు సాయిబాబు, రామారావు, సీతామహాలక్ష్మి, సుజాత, రమణమ్మ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వేమగిరి బుద్ధవిహార్‌లో తెలుగుభాషా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వేమగిరిలో..

వేమగిరి బుద్ధవిహార్ తెలుగుపందిరిలో ఆ సంస్థ వ్యవస్థాపకులు మహోదయ యాజరా ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహోదయ యాజరా మాట్లాడుతూ తెలుగుభాషలో ఉన్న కమ్మదనం ఏ భాషలోను కనిపించదన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి నల్లరాజు, రామయ్య, అంజిబాబు, హరిబాబు, సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి

● ధవళేశ్వరం యూనిట్ ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు


పోస్టర్‌ను ఆవిస్కరిస్తున్న ఉద్యోగసంఘనాయకులు

ధవళేశ్వరం: ఉద్యోగుల సమస్యలపై సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలీనియం మార్చ్ మహాసభలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ధవళేశ్వరం యూనిట్ ఎపీఎన్‌జీవో అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం ధవళేశ్వరం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మీలీనియం మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సంఘ రాష్ట్రాధ్యక్షుడు అశోక్‌బాబు పిలుపుమేరకు ఈ మీలీనియం మార్చ్ మహాసభ జరుగుతుందని ఉద్యోగులు పెద్దఎత్తున విజయవాడ తరలివచ్చి తమ నిరసనను తెలపాలని కోరారు. కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులకు జరిగే నష్టాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంతో ఫ్యామిలీ పెన్షన్, గ్రేడ్యుటీ మంజూరుచేస్తూ రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. కేంద్రప్రభుత్వం కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బి.లక్ష్మణుడు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాజబాబు, కె.ఎన్.గౌరీశంకర్, సిరిగినీడి సత్తిరాజు, పిఎస్. శేషుకుమార్, ఎన్.వెంకటేశ్వరరావు, ఎం.ధర్మేంద్ర, ఎస్.వాసుదేవి తదితరులు పాల్గొన్నారు.

'సర్వే సద్వినియోగం చేసుకోవాలి'

కిర్లంపూడి: ప్రభుత్వ ప్రజాసాధికార సర్వేలో నమోదు చేసుకునేందుకు ఒక నెల గడువు పొడిగించినట్టు తహసీ ల్దార్ టి.రాజ్‌గోపాల్ తెలిపారు. ఈనెలరోజుల సర్వేలో ప్ర తీ కుటుంబీకుడు నమోదు కావాలన్నారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్ స్టేడియం లో అక్టోబర్ 6 నుంచి 17వరకు జరుగుతుందని, వివిధ కేటగిరీల్లో శిక్షణ ఇస్తామని, ఆసక్తిగల అభ్యర్థులు ఉచిత శిక్షణకు హాజ రుకావాలన్నారు. పదోతరగతి మార్కులిస్టు, ఇంటర్, డిగ్రీ, నేటివిటీ, కమ్యూనిటీ ధ్రువీ కరణ పత్రం, ఆధార్ కార్డు జెరాక్సులు తహ సీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు.

ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్లకు పలువురి అభినందన


పల్ల సుబ్రహ్మణ్యంను అభినందిస్తున్న దామిరెడ్డిపల్లి గ్రామ రైతులు

కడియం: ఢిల్లీలో జాతీయఅవార్డు తీసుకుని మంగళవారం కడియపులంక విచ్చేసిన ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంకు పలువురు నర్సరీ రైతులు, నర్సరీ సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

● సర్ ఆర్థర్‌కాటన్ నర్సరీ సంఘం అధ్యక్షుడు పుల్లా చంటియ్య, సభ్యులు కొత్తపల్లి శివాజీ, ఆకుల చంటిబాబు, సుంకర గోవిందు, చెక్కపల్లి పోలరాజు, పంతం తమ్మాజీ, పాటంశెట్టి శేషుకుమార్, పుల్లా రామకృష్ణ, పాటంశెట్టి బుజ్జి, నర్సరీ రైతులు పల్ల ప్రసాదు, బొర్సు పంతులు తదితరులు సుబ్రహ్మణ్యంను అభినందించిన వారిలో ఉన్నారు.

● దామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నర్సరీ రైతులు రంపం గోపాలకృష్ణ, ముద్రగడ జమీ, ధర్మాసనం శివ, గాజుల రత్తయ్య, గాజుల భద్రరావు, పల్ల ప్రసాదు, గాజుల విష్ణు, బొరుసు సుబ్రహ్మణ్యం తదితరులు సుబ్రహ్మణ్యంను అభినందించిన వారిలో ఉన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులోని భాష్యం పాఠశాలలోని తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.నందకిషోర్ మాట్లాడుతూ తల్లి ప్రేమవంటిదే తెలుగుభాష అని ఎక్కువమంది మాట్లాడే భాషలలో తెలుగుదే ప్రధాన స్థానమన్నారు. తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగువెలుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలోభాగంగా వ్యాస రచన, వకృత్వ, కథానిక, కవిత అంశాలపై పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి జీఎన్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులు

హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి సభ


ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న క్రీడాకారులు, విద్యార్థులు

రాజమహేంద్రవరం అర్బన్: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి సభ స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. రాజమహేంద్రవరం జోన్ పీఈటీ అసోసియేషన్, ఎస్‌కేవీటీ డిగ్రీ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుంకర భాస్కరరావు క్రీడా పరిశోధనాకేంద్రం డైరెక్టర్, క్రీడా పరిశోధకుడు సుంకర నాగేంద్రకిషోర్ మాట్లాడుతూ ఏకాగ్రత, స్థిరచిత్తం, నిర్మలత్వంతో తనలోని అత్యుత్తమ ప్రతిభాపాటవాలను విశ్వవ్యాప్తంగా చాటిన మహోన్నతవ్యక్తి ధ్యాన్‌చంద్ అన్నారు. అటువంటి క్రీడామహనీయుల స్ఫూ ర్తితో నేటి యువత చైతన్యవంతులు కావాలని ఆకాంక్షించారు. ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేరయ్యనాయుడు మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జీవిత విశేషాలు, ఆయన సాధించిన విజయాలు వివరించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్‌కేవీటీ కళాశాల, పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు. సీరా గంగాధరరావు, రాజమహేంద్రవరం జోన్ పీఈటీ అసోసియేషన్ కార్యదర్శి రాజ్‌కుమార్, కళాశాల వ్యాయామ అధ్యాపకులు పీడీ కిషోర్‌బాబు, వై.సునీత, కుమార్, పి.సునీత, కె.రవీంద్రనాథ్, నాగరాజు, మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ టీఎంఓ ఒమ్మి రాజు, మణికంఠ, పీఈటీ రాణి పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో గ్రాండ్ పేరెంట్స్‌డే

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరంరూరల్ మండలం హుకుంపేటలోగల రవీంద్రభారతీ స్కూల్‌లో గ్రాండ్‌పేరెంట్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌసియాభేగం మాట్లాడుతూ మనవళ్ళ ముద్దుముచ్చటి, తాతా అమ్మమ్మ, నానమ్మలకు ఎనలేని సంతోషాన్ని, ఆనందాన్ని కల్పిస్తాయన్నారు. ముందుగా వృద్ధులకు ప్రత్యేక క్రీడలు నిర్వహించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


గ్రాండ్‌పేరెంట్స్ డే జరుపుకుంటున్న దృశ్యం

గణనాథునికి సరస్వతి పూజలు

పిఠాపురం: పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహా సంస్థానం సమీపంలో నిలిపిన బాలగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సరస్వతి పూజలు నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజను ఆచరించారు. గణపతి నవరాత్రి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గొల్లప్రోలులో చోరీ

మరో నాలుగు గృహాల్లో చోరీకి విఫలయత్నం

గొల్లప్రోలు: పట్టణంలోని సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము సమయంలో దొంగలు హల్‌చల్ చేశారు. కాకినాడ నగరపాలకసంస్థ ఎన్నికల బందోబస్తు, ఇతర విధులకు పోలీసులు తరలివెళ్లడంతో ఇదే అదనుగా చోరీలకు ప్రయత్నించారు. పాపయ్యచావిడి వీధిలోని యాళ్ల సుబ్బయ్య ఇంటిలోకి ప్రవేశించి బీరువాలో 16గ్రాముల బంగారు గాజులను చోరీ చేశారు. అదే వీధిలో తాళాలు వేసిఉన్న కుంచం పాపారావు, దర్శిపూడి సోమేశ్వరరావు చెందిన నాలుగు గృహాల తాళాలు బద్దలుకొట్టి చోరీకి ప్రయత్నించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

ముంపునకు గురైన పంటపొలాలు



ముంపునకు గురైన పంటపొలాలు

పిఠాపురం రూరల్: మండలంలోని పి.రాయవరం, పి.తిమ్మాపురం గ్రామాల మధ్య గల పంటపొలాలు మంగళవారం సాయంత్రం పంటపొలాలు ముంపునకు గురయ్యాయి. పి.రాయవరం చెరువు, ఏలేరు కాలువల ద్వారా విడుదలవుతున్న నీరు కాలువల్లో పూర్తిస్థాయిలో ప్రవహిస్తుండటంతో అదే సమయంలో వర్షాలు కురవడంతో ఎక్కడి నీరు అక్కడ నిలిచిపోయింది. పొలాల్లోని నీరు బయటకు పోయే మార్గం లేకపోవడం, కాలువలు నుంచి వచ్చి పడుతున్న నీరు, వర్షాలతో సుమారు 60 ఎకరాల్లోని పంటపొలాలు జలాశయాలను తలపిస్తున్నాయి. వరిపంట కళ్లెదుటే నీట మునిగిపోయిందని అక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రాండ్‌పేరెంట్స్ డే



పిఠాపురం: పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో మంగళవారం గ్రాండ్‌పేరెంట్స్ డే నిర్వహించారు. విద్యార్థులు వారి తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలతో ఆనందంగా గడిపారు. వారి సమక్షంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాలల ఉభయగోదావరి జిల్లాల ఇన్‌చార్జి ఏ.శ్రీనివాస్, కాకినాడ డీన్ ఊర్వశి, ప్రిన్సిపాల్ మున్వర్ సుల్తానా పాల్గొన్నారు.

• సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

పారిశుధ్యం, తాగునీటి సరఫరా మెరుగుకు చర్యలు



గొల్లప్రోలులో తాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలిస్తున్న పబ్లిక్‌హెల్త్ ఈఈ శ్యామ్‌సన్‌రాజు, చైర్మన్, కమిషనరు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గొల్లప్రోలు: పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. గొల్లప్రోలు పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉండటం, రోగాలు ప్రబలుతున్నా మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోకపోవడం, తాగునీటి సరఫరాలో లోపాలపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. తాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించేందుకు పబ్లిక్‌హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్‌సన్‌రాజు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గొల్లప్రోలులో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ విస్తృతంగా పర్యటించారు. పైపులైన్ల లీకేజీలను గుర్తించి తక్షణ మరమ్మతులు నిర్వహించారు. తాగునీటి శ్యాంపిల్స్‌ను సేకరించారు. తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణపై పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేయడంతో అధికారులు కదిలారు. ప్రధాన డ్రైన్లతో పాటు అన్ని మురుగుకాలువల్లో పూడికను తొలగించేందుకు ఎక్స్‌కవేటర్ల సహాయంతో పనులు చేపట్టారు. ఎక్కడా నీరు నిలవ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనరు ఎం.రామ్మోహన్ తెలిపారు. ఆయన పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. నగరపంచాయతీలో నెలకొన్న అపారిశుధ్య పరిస్థితులను రెండు, మూడురోజుల్లో సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు కాచివడబోసిన నీటినే తాగాలని కోరారు. అధికారుల పర్యటనల్లో గొల్లప్రోలు నగరపంచాయతీ చైర్మన్ శీరం మాణిక్యం, వైస్ చైర్మన్ పడాల రాంబాబు, పబ్లిక్‌హెల్త్ డీఈఈ హుస్సేన్ పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం



పిఠాపురం: పట్టణంలోని మంగాయమ్మరావుపేటలో వేంచేసి ఉన్న పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గరగనృత్యాలతో మంగళవారం అమ్మవారిని స్నానం ఆచరింప చేసేందుకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అయిదువారాలు ప్రతీ మంగళవారం ఇలా తీసుకువెళ్లి స్నానాది కార్యక్రమాలు ఆచరించిన అనంతరం జాతర నిర్వహిస్తారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

మండలానికి రెండు మినీ సాయిల్‌టెస్టింగ్ ల్యాబ్‌లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సామర్లకోట ఎస్టీఎల్ ఏడీ

పిఠాపురం: మట్టి నమూనాలను సేకరించి స్థానికంగానే పరీక్షలు చేసి ఫలితాలను రైతులకు తెలియజేసేందుకు వీలుగా మండలానికి రెండు వంతున మినీ సాయిల్‌టెస్టింగ్ ల్యాబ్‌లు మంజూరు చేస్తున్నట్లు సామర్లకోట భూసార పరీక్షా కేంద్రం సహాయసంచాలకుడు జె.ఎలియాజర్ వెల్లడించారు. పిఠాపురం పట్టణంలోని వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఎంపీఈవోలకు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం ఆయన పాల్గొని భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ల్యాబ్‌ల ఏర్పాటుకు అవసరమైన పరికరాలు, సొల్యూషన్లు, మెషీన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా మట్టి పరీక్షలు నిర్వహించాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈల్యాబ్ వలన రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పిఠాపురం ఏడీఏ జీవీ పద్మశ్రీ మాట్లాడుతూ వరిలో సమగ్రస సంరక్షణ పద్ధతులు, పత్తిలో గులాబిపురుగు తదితర అంశాలు గురించి వివరించారు. ఏవోలు గంగాధర్, సుధా మాధురి, సత్యనారాయణ పాల్గొన్నారు.

గొల్లప్రోలులో ప్రత్యేక వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రావణి

గొల్లప్రోలు: వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గొల్లప్రోలు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ శ్రావణి సూచించారు. గొల్లప్రోలు పట్టణంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. 48మంది రోగులను పరీక్షించి వారిలో ఇద్దరు విరోచనాలు, మరో ఇద్దరు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి చికిత్స అందజేశారు. ఇంటింటా సర్వైలెన్స్ నిర్వహించి రోగ లక్షణాలు కనిపించిన వారికి చికిత్స చేస్తున్నట్లు శ్రావణి తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌డీఎస్ చైర్మన్ బస్సా సత్యనారాయణ, హెచ్ఎస్‌లు మధు, మేరీకుమారి, ఏఎన్ఎమ్‌లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఠాపురంలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



గిడుగు రామ్మూర్తికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పిఠాపురం: పట్టణంలో తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పిఠాపురం పట్టణంలో భాష్యం పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుభాష ఔన్నత్యం కోసం కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు వారణాసి కామేశ్వరశర్మ మాట్లాడుతూ మన మాతృభాష తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యావ్యవస్థలోనూ మార్పులు రావాలని అభిప్రాయపడ్డారు. అనంతరం కామేశ్వరశర్మను భాష్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాష్యం ప్రిన్సిపాల్ పి.వేణు తదితరులు పాల్గొన్నారు. సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

సూర్యరాయ గ్రంథాలయంలో...

పట్టణంలోని సూర్యరాయ గ్రంథాలయంలో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి పంతుల జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఉపాధ్యక్షుడు మునగాల భరతుడు, కార్యదర్శి కొండేపూడి శంకరరావు, సభ్యులు ఈగల త్రిమూర్తులు, అడబాల హరి, బొర్రా నాగభూషణం, మల్యాల శ్రీనివాస్, పోటీ పరీక్షల విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు చర్యలు



పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షిస్తున్న ఈవోపీఆర్డీ తదితరులు

గొల్లప్రోలు రూరల్: మండలంలోని చేబ్రోలు గ్రామపరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు గొల్లప్రోలు ఈవోపీఆర్డీ ఎల్‌వీ ప్రసాద్ తెలిపారు. చేబ్రోలులో ఎర్రబొంద చెరువు ప్రాంతంలో రహదారులపై నీరు నిలిచిపోతుండటంతో అక్కడ ఎక్స్‌కవేటర్ సహాయంతో నీరు పోయేందుకు వీలుగా తవ్వారు. ఈపనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఎక్కడ నీరు నిలవకుండా డ్రైన్లలో పూడికను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నామని చెప్పారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజబాబు తదితరులు ఉన్నారు.

'ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటాం'

గొల్లప్రోలు రూరల్: ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామని మాలమహానాడు నాయకులు తెలిపారు. గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన మాలమహానాడు కార్యకర్త చవల నాగభూషణం ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబాన్ని నాయకులు పరామర్శించి ఆర్థికసహాయం, బియ్యం అందజేశారు. కల్తీకల్లు తాగిన ఘటనలో నాగభూషణం ఆరోగ్యం దెబ్బతిన్నదని, అప్పట్లో పరిహారం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించినా నేటికి అందలేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా నాగభూషణం కుటుంబానికి పరిహారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.



ఆర్థికసహాయం అందజేస్తున్న మాలమహానాడు నాయకులు

వినాయకుడికి ప్రత్యేక పూజలు

పిఠాపురం: చవితి పందిర్లలో కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిఠాపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో చవితి పందిర్లవద్ద నవరాత్రి మహోత్సవాల్లో వినాయకుడికి నిత్యపూజలు, వివిధరకాల పుష్పాలతో పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామి గుడివద్ద విద్యాగణపతికి సహస్ర చామంతి పూజచేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.